సోమవారం గత వారంలో జరిగిన వింతలు విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 67 పేజీలు : 10+4 వెల : 6.50



కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు 5లో

50 శాతం పూర్తయిన అయోధ్య రామాలయం




## ప్రధాని మోడీ రాక నేడే

### భారీ భద్రతా ఏర్పాట్లు

### ప్రధాని పర్యటన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించిన పనుల శంకుస్థానతో పాటు కొత్త ఎంఎంటిఎస్ రైళ్ల ప్రారంభం, రాష్ట్రంలో జాతీయ రహదారులకు శంకుస్థాపన కోసం జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మోడీ రానున్నారు. ఉదయం పదిన్నర గంటలకు ఢిల్లీ నుంచి వాయుసేన ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి మోడీ రానున్నారు. అక్కడి నుంచి నేరుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడ జరిగే కార్యక్రమాల్లో ≫2



శుక్రవారం కరీంనగర్‌లో జైలునుంచి విడుదలైన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్

## 3 సింహాలపై సిపి ప్రమాణం చేస్తారా?

### ఏ సంబంధం లేదని నేను చేస్తా..

### టెన్త్ హిందీ పేపర్ ఎవరైనా లీక్ చేస్తారా?

### లీక్‌లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### జైలునుంచి విడుదలైన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవారత్త:** పదోతరగతి పరీక్ష లీకేజీ కేసులో అరెస్టయిన బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ బెయిల్‌పై ఈ ఉదయం కరీంనగర్ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ వరంగల్ సిపి రంగనాథ్‌పై మండిపడ్డారు. ఈ కేసులో రంగనాథ్ చెప్పిన విషయాలు నిజమేనా..? పోలీస్ టోపీపై ఉన్న మూడు సింహాలపై ఆయన ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. లీకేజీ విషయంలో తనకు సంబధం లేదని తాను ప్రమాణం చేస్తానని చెప్పారు. పేపర్ లీక్‌కి మాల్‌ప్రాక్టీస్‌కి తేడా తెలియదా? ≫2





## డిఎఓ పేపర్ 6 లక్షలు!

### ఎఇ, గ్రూప్-1 ప్రిలిమ్స్ దారిలో మరో పేపర్ లీక్

### ఇద్దరికి డిఎఓ పేపర్ అమ్మిన ప్రవీణ్

### గర్ల్‌ఫ్రెండ్ కోసం పరీక్ష పత్రం కొనుగోలు చేసిన సాయిలౌకిక్

### వారిద్దరిని అరెస్టు చేసిన సిట్

### లీకేజి కేసులో 17కు చేరిన అరెస్టులు

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాం పరంపర కొనసాగుతూనే వుంది. ఇప్పటి వరకు ఎఇ పరీక్ష ప్రశ్నా పత్రం, గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం మాత్రమే లీక్ అయినట్లు తేలగా తాజాగా డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డిఎఓ) పరీక్ష ప్రశ్నా పత్రం కూడా లీక్ అయినట్లు, ఇవి ఇద్దరు వ్యక్తులకు చేరినట్లు తేలింది. టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న ప్రవీణ్ డిఎఓ పేపర్‌ను సాయి లౌకిక్ అనే వ్యక్తికి ఆరు లక్షల రూపాయలకు అమ్మినట్లు తేలింది. కాగా ఈ పేపర్‌ను సాయి లౌకిక్ తన ప్రియురాలు సాయి సుస్మిత కోసం కొన్నట్లు తేలింది. కాగా సాయి లౌకిక్‌ను, సాయి సుస్మితలను సిట్ అధికారులు శుక్రవారం నాడు అరెస్టు చేశారు. వీరి అరెస్టుతో ఈ స్కాంలో ఇప్పటి వరకు అరెస్టయిన వారి సంఖ్య 17కు చేరింది.

కాగా ఈ కేసులో అరెస్టులను పరిశీలిస్తే ఇప్పటి వరకు అరెస్టయిన 15 మందిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించడం తెలిసిందే. ఇందులో కొందరిని రెండుసార్లు మిగతా వారిని ఒకసారి కస్టడీలోకి తీసుకున్నారు. నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించిన క్రమంలో అనేక విషయాలు వెలుగు చూశాయి. మొదట కేవలం ఎఇ పరీక్ష ప్రశ్నా పత్రంతో పాటు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నాపత్రం మాత్రమే వెలుగు చూసిందని తేలింది. ఈ క్రమంలో మొదట టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మహబూబ్‌నగర్‌లో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా వున్న రేణుక, ఆమె సోదరుడైన రాజేందర్ నాయక్, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్, వీరి సమీప బంధువులైన మహబూబ్‌నగర్ వాస్తవ్యులు కేతావత్ నీలేష్ నాయక్, కేతావత్ రాజేశ్వర్, పతివత్ గోపాల్‌నాయక్, మేడ్చల్ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా వున్న కేతావత్ శ్రీనివాస్‌లను ≫2





శుక్రవారం న్యూఢిల్లీలో మాజీ సిఎం కిరణ్‌కుమార్‌ను బిజెపిలోకి ఆహ్వానిస్తున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, లక్ష్మణ్ తదితరులు

## మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

### పార్టీలోకి స్వాగతించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**విజయవాడ, ఏప్రిల్ 7,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ నిర్మాణం, పేదరిక నిర్మూలన కోసం భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషి నచ్చడంతోనే ఆ పార్టీలో చేరినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ భారతీయ జనతాపార్టీలో కిరణ్‌కుమార్‌రెడ్డిచేరారు. శుక్రవారం ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, ఆ ≫2

## సిఆర్పీఎఫ్ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో జరపాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు మంత్రి కెటిఆర్ లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు తెలుగు సహా ఇతర ప్రాంతీయ భాషల్లోనూ పరీక్షరాసే అవకాశం కల్పించాలని ఐటీ,పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా సిఆర్పీఎఫ్ ఉద్యోగాలకు కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌లో హిందీ,ఆంగ్ల మాధ్యమాల్లోనే పరీక్ష నిర్వహిస్తామని పేర్కొనడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కోట్లాది మంది హిందీయేతర ప్రాంత నివాసిత నిరుద్యోగ యువకులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం గుర్తించిన అన్ని అధికారిక భాషల్లోనూ పరీక్ష నిర్వహించాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాను కోరిన కెటిఆర్... ఈ మేరకు సిఆర్పీఎఫ్ నోటిఫికేషన్ సవరించాలని లేఖ రాశారు. సిఆర్పీఎఫ్ ఉద్యోగ సిబ్బంది నియామకం కోసం చేపడుతున్న ఈ పరీక్షను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు అన్ని అధికారిక భాషల్లో నిర్వహించాలని కెటిఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేవలం హిందీ,ఆంగ్ల భాషల్లోనే నిర్వహిస్తే తీవ్ర వివక్షత ఏర్పడుతుందని... ఆంగ్ల మాధ్యమంలో చదవని వారు,హిందీ ప్రాంతాలకు చెందని నిరుద్యోగ యువకులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. వివిధ ఉద్యోగాల కోసం అనేక పరీక్షలు నిర్వహించే బదులు,నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా ఉమ్మడి అర్హతా పరీక్ష విధానంలో 12 అధికార భాషాల్లో పరీక్ష నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుందని ఆ సందర్భంగా కెటిఆర్ గుర్తు చేశారు.

## ఇక 24X7 షాపులు ఓపెన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్ 7:** తెలంగాణలో వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వ శుభవార్త తెలిపింది. ఇకపై 24/7 షాపులు తెరిచి వ్యాపారం చేసుకోవచ్చని అవకాశం ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ -1988కు సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే షాప్స్‌లలో పనిచేసే సిబ్బందికి ఐడీ కార్డులను జారీ చేయడంతో పాటు వీక్లీ ఆఫ్‌లు ఉండాలని, వీక్లీ వర్కింగ్ హావర్స్ చొప్పున విధులు నిర్వహించుకోనే విధంగా ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాలను ఆదేశిస్తూ ఉత్తర్వులో పేర్కొంది.

షాప్ లేదా స్టోర్ వర్కర్స్ ఎవరైనా ఓవర్ టైమ్ డ్యూటీ చేస్తే వారికి అదనపు వేతనం ఇవ్వాలని స్పష్టం చేసిది. అదీగాక పండుగలు, ప్రభుత్వ సమయాల్లో వారికి వేతనంతో కూడిన హాలిడేస్ ఇవ్వాలని షాప్స్ యాజమాన్యాలకు సూచించింది. నైట్ షిఫ్ట్‌లో పనిచేసే మహిళా సిబ్బందిని వారి ఇష్ట పూర్వకంగానే నియామకం జరగాలని స్పష్టం చేసింది. 24 గంటలు షాప్స్ తెరిచి వ్యాపారాలు నిర్వహించుకునే వారు ఒక్కో షాప్‌కు లేదా స్టోర్ చొప్పున ఏటా రూ.10,000 ప్రభుత్వానికి చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.








## తెలంగాణకు మరో 5 అవార్డులు

### 17న ఢిల్లీలో రాష్ట్రపతి ప్రదానం

**హైదరాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తెలంగాణకు మరోసారి ఐదు అవార్డులు వచ్చాయి. ఎనిమిది దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలకు తోడుగా, తాజాగా మరో ఐదు నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు లభించాయి. తాజాగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆర్థిక సలహాదారు విజయ్ కుమార్ బెహ్రూ ప్రకటించారు. దీంతో కేంద్రం ప్రకటించిన పురస్కారాలలో మొత్తం 13 పురస్కారాలను తెలంగాణ రాష్ట్రం సాధించింది. ఏప్రిల్ 17న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డుల అందజేస్తామని, సంబందిత ప్రజాప్రతినిధులను ఒక రోజు ముందుగా పంపించాలని ఆ లేఖలో కోరారు. సిఎం కెసిఆర్ మానస పుత్రిక పల్లె, పట్టణ ప్రగతి వల్లే అవార్డులని, మంత్రి ఎర్రబెల్లిని, ఆయన టీంను మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు ట్విట్టర్ వేదికంగా అభినందించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ వల్లే పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్లే ఈ అవార్డులు దక్కాయన్నారు. ఈ సందర్భంగా ఈ అవార్డులు రావడానికి కృషి చేసిన అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, సహకరించిన ప్రజలకు దన్యవాదాలు తెలిపారు.

జాతీయ అవార్డులు - నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీరాజ్ సతత్ వికాస్ పురస్కార్- 2023 ≫2



## ఒక్క రోజులోనే 6వేలుపైగా కేసులు

### మళ్లీ విజృంభిస్తున్న కరోనా

### 10 రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** దేశంలో కరోనాకేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 6050 కొత్త కేసులు నమోదయ్యాయి. 203 రోజులనాటి గరిష్టస్థాయిని మళ్లీ నమోదుచేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. దీనితో క్రియాశీలకేసులు 28,303కి పెరిగాయి. గత ఏడాది సెప్టెంబరు 16వ తేదీ 6298 కేసులు నమోదయినట్లు కార్డు ఉంది. 14 మంది చనిపోయారు. మహారాష్ట్రనుంచి ముగ్గురు, కర్ణాటక, రాజస్థాన్ లనుంచి ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. ఢిల్లీ, గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కాశ్మీర్, పంజాబ్, కేరళలో కూడాఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు. రోజువారి పాజిటివిటీరేటు కూడా 3.39శాతంగా ఉంది. వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 3.02శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు 4.47 కోట్లుగా ఉంది. క్రియాశీలకేసులు మొత్తం బాధితుల్లో 0.06 శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.75శాతంగా ఉంది. రికవరీ అయిన బాధితులు 4,41,85,858గా ఉంది. మరణాల రేటు కూడా 1.19శాతం అని కేంద్ర ఆరోగ్యశాఖ హెల్త్‌బులిటెన్ విడుదలచేసింది. కరోనాకేసులు పెరుగుతుండటంతో రాష్ట్రాలు అప్రమత్తం కావాలని ఆరోగ్యశాఖ హెచ్చరించింది. కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో మాక్‌డ్రిల్స్ ≫2

## వ్యాక్సిన్ సరఫరాపై చేతులెత్తేసిన కేంద్రం

### -మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కొవిడ్ నియంత్రణకు అవసరం అయిన వ్యాక్సిన్ సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. తాము కరోనా వ్యాక్సిన్‌ను సరఫరా చేయలేమని.. అవసరం ఉన్న రాష్ట్రాలు తామే సొంతంగా కొనుగోలు చేసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ ≫2


శుక్రవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన కొరియా రిపబ్లిక్ విదేశాంగ మంత్రి డా. పార్క్ జిన్

# ప్రధాని మోడీ రాక నేడే

≫ పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ రహదారుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలన్నీ రెండు గంటల వ్యవధిలో ముగుస్తాయి. కాగా ప్రధాని మోడీ కార్యక్రమం కోసం బేగంపేట్ విమానాశ్రయంతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ మూడు ప్రాంతాలను ఎస్‌పిజి కమెండోలు ఇప్పటికే తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఎస్‌పిజి కమెండోలకు స్థానిక పోలీసులు తమ వంతుగా సహాయం అందిస్తున్నారు. కాగా మోడీ పర్యటన నేపథ్యంలో బేగంపేట్ విమానాశ్రయంతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షల కారణంగా ఈ మూడు మార్గాలలో కొన్ని రహదారులను మూసివేయడం లేదా తాత్కాలికంగా బారికేడ్లను ఏర్పాటు చేయడం వంటివి చేస్తారు. ఈ సమయంలో ఈ మార్గాలలో ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణాలు సాగించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. ట్రాఫిక్ ఆంక్షలు వున్న సమయంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని వారు కోరారు. కాగా శనివారం నాడు పోలీసు కొలువులకు సంబంధించిన పరీక్షలు వుండడంతో ఈ పరీక్షలు రాసే అభ్యర్థులు ప్రధాని పర్యటన మార్గాల గుండా వెళ్లాల్సి వుంటే రెండు గంటలు ముందుగా బయలు దేరాలని పోలీసు నియామక మండలి కోరింది.

# ప్రమాణం చేస్తారా?

≫ అని సిపిని ప్రశ్నించారు. ఆయన సంగతి తమకు తెలుసని ఆయన ఎక్కడెక్కడ ఏం చేశారో అంతా తెలుసన్నారు. పోలీస్ వ్యవస్థను అవమానించేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ కుటుంబంలోనే లీకు వీరులు, లిక్కర్ వీరులు ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితతో పాటు మంత్రి కెటిఆర్‌కూడా జైలుకెళ్లడం ఖాయమని బండి సంజయ్ అన్నారు. టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంత్రి కెటిఆర్‌ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. పదోతరగతి హిందీ పేపర్ ఎవరైనా లీకేజీచేస్తారా..? మరి హిందీ పేపర్ లీక్ చేసింది ఎవరు? తెలుగు పేపర్ లీక్ చేసింది ఎవరు? అసలు పరీక్షా కేంద్రానికి మొబైల్ తీసుకెళ్లింది ఎవరు..? ఫోటో తీసింది ఎవరు ..? అని సంజయ్ ప్రశ్నించారు. రేపటి మోడీ సభతో బిజెపి బలాన్ని నిరూపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తనను అరెస్టు చేసిన సమయంలో ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని, ఎందుకు అరెస్టు చేస్తున్నారో కూడా కారణం తెలియజేయలేదని తీవ్ర అభ్యంతరం తెలిపారు. కుటుంబ సభ్యులను నెట్టివేశారని, ఇంట్లో వస్తువులను చెల్లా చెదురు చేశారని దీంతో పాటు పోలీసులు తనపై వ్యవహరించిన తీరును ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తాననిఅన్నారు.సమావేశంలో ఆయనతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజి అధ్యక్షులు బాస సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావ్‌లు ఉన్నారు.

# డిఎఒ పేపర్ 6 లక్షలు!

≫అరెస్టు చేశారు. వీరంతా ఎఇ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీలో అరెస్టయ్యారు. దీని తరువాత గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నా పత్రం లీకేజీలో టిఎస్‌పిఎస్‌సిలో సెక్షన్ ఆఫీసర్‌గా పున్న గ్రూప్ 2 అధికారిణి షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్, గతంలో టిఎస్‌పిఎస్‌సిలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేసి మానేసిన సురేష్‌లను అరెస్టు చేశారు. ఈ ముగ్గురు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసి వందకు పైగా మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరి అరెస్టుతో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 12కు చేరింది. దీని తరువాత ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీ కేసులో రేణుక ఆమె భర్త డాక్యా నాయక్‌లను విచారించగా వీరిద్దరు ఎఇ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని తమకు తెలిసిన ముగ్గురు (వీరంతా మహబూబ్‌నగర్ వాస్తవ్యులు) ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలకు విక్రయించినట్లు అంగీకరించారు. ఈ ముగ్గురు ఎఇ పరీక్షలు రాశారు. ఈ ముగ్గురి అరెస్టుతో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 15కు చేరింది. ఇదే సమయంలో ప్రవీణ్, రాజశేఖర్ పెన్ డ్రైవ్ లో మరో 13 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు పున్నట్లు తేలింది. ఈ 13 ప్రశ్నా పత్రాల్లో డిఎఒ ప్రశ్నా పత్రం కూడా వుండడం గమనార్హం. అయితే ఎఇ పరీక్ష జరిగిన తరువాత లీకేజ్ వ్యవహారం బట్టబయలవడంతో సర్కారు ఏఈ పరీక్షతో పాటు మరికొన్ని పరీక్షలను రద్దు చేసింది. మొదట గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌ను రద్దు చేయబోమని తెలిపినా చివరకు ఇది కూడా లీక్ అయినట్లు తేలడంతో దీనిని కూడా రద్దు చేశారు. కాగా రద్దయిన డిఎఒ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని ప్రవీణ్ నుంచి సాయి లౌకిక్ అనే వ్యక్తి తన ప్రియురాలు సాయి సుష్మిత కోసం ఖరీదు చేసినట్లు సిట్ అధికారులు తాజాగా తేల్చారు. ఇందుకోసం సాయి లౌకిక్ ప్రవీణ్‌కు ఆరు లక్షల రూపాయలు ఇచ్చినట్లు తేలింది.

ఈ నేపథ్యంలో సాయి లౌకిక్, సాయి సుష్మితలను సిట్ అధికారులు శుక్రవారం నాడు అరెస్టు చేశారు. వీరి అరెస్టుతో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అరెస్టయిన నిందితుల సంఖ్య 17కు చేరింది. కాగా తాజాగా అరెస్టయిన సాయి లౌకిక్, సాయి సుష్మితలను శుక్రవారం సాయంత్రం కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశం మేరకు రెండు వారాల రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు. మ రోవైపు ఈ స్కాంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో సిరిసిల్ల జిల్లా మల్యాల మండలంలో 40 మందికి పైగా అభ్యర్థులు వంద అంతకు పైగా మార్కులు సాధించి మెయిన్స్ కు అర్హత సాధించడంతో ఈ ప్రాంతంలో సిట్ అధికారుల విచారణ కొనసాగుతోంది. ఇందులో కొందరు రాజశేఖర్ సహాయంతో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నా పత్రాన్ని ముందుగానే ఖరీదు చేసి అందులోని ప్రశ్నలను బట్టిపట్టి ఎక్కువ మార్కులు సాధించారని పోలీసులు భావిస్తున్నారు. వీరెవరన్నదీ ఇంకా తేలలేదు. ఇందులో కొందరు కచ్చితంగా నేరం చేసివుంటారని సిట్ అధికారులు భావిస్తున్నారు. వీరిని కూడా అరెస్టయితే టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అరెస్టయ్యే నిందితుల సంఖ్య మరింత పెరిగే వీలుంది.


శుక్రవారం అసోంలోని కజరంగా నేషనల్ పార్కులో రాష్ట్రపతి ముర్ము

# 6వేలుపైగా కేసులు

≫చేయాలని, కొవిడ్ ప్రమాణా లను తుచా తప్పకుండా పాటించాలని ఆదేశాలు కూడా జారీచేసింది. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లోని పదిజిల్లాల్లో పాజిటివిటీరేటు 10శాతానికిపైగా ఉంది. ఎనిమిది రాష్ట్రాల్లోనేకరోనా ప్రభావం మరింతపెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఆర్టీపీసిఆర్ పరీక్షలు మరింతగాపెంచాలని, అనుమానితులను గుర్తించి వెంటనే వారికి చికిత్సలను ప్రారంభించాని కేంద్ర ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు జారీచేసింది. కొవిడ్‌తోపాటే దేశంలో ఇన్‌ఫ్లుయేంజా తరహా కొత్తరుగ్మతలు పెరుగుతున్నాయని, అలాగే తీవ్రస్థాయి శ్వాసకోస ఇన్ఫెక్షన్ కేసులుకూడా పెరుగుతున్నట్లు గుర్తించినారోగ్యశాఖ ఆసుపత్రుల్లో మౌలిక వనరులు పెంచుకోవాలని, వ్యాక్సినేషన్ మరింతగాపెంచాలని, పరీక్షలసంఖ్యను కూడా పెంచుకోవాలనిసూచించింది.

## ఎక్కడ చూసినా టిడిపి ప్రభుత్వం చేసిన
# అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి
## దేవరకొండ,అలేరు,కల్వకుర్తి నియోజకవర్గాల నేతలతో కాసాని భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్7:** రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే కనబడతాయని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో నల్లగొండ జిల్లా దేవరకొండ,భువనగిరి జిల్లా అలేరు, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులతో కాసాని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి టిడిపి కార్యక్రమం ద్వారా 93 అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తున్నారని అన్నారు. మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. బడుగు, బలహీన,వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం రాష్ట్రంలో చారిత్రక అవసరమని అన్నారు. అన్ని మండలాల్లో, మున్సిపల్ డివిజన్లలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ నాయకులను ఆదేశించారు.

# నేడే ఎస్‌ఐ ఎగ్జామ్
## పరీక్షా కేంద్రాలకు 2 గంటల ముందే వెళ్లండి: డిజిపి అంజనీకుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్7:** ఈనెల 8,9 తేదీల్లో ఎస్‌ఐ పోస్టులకు తుది రాత పరీక్షలను నిర్వహించేందుకు తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అన్నిఏర్పాట్లు చేసింది. అయితే 8వ తేదీనే ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో పరీక్ష రాసే ఎస్‌ఐ అభ్యర్థులు... ట్రాఫిక్ ఆంక్షల దృష్ట్యా 2 గంటల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ సూచించారు. మోడీ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ ప్రభావం నగరం అంతటా పడే అవకాశం ఉన్నందున... అభ్యర్థులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయే అవకాశం ఉంది. దాదాపు అన్ని రహదారులు బిజీగా ఉండే అవకాశం ఉన్నందున తమ పరీక్షా కేంద్రాలకు 2 గంటల ముందే వెళ్లేలా అభ్యర్థులు ప్లాన్ చేసుకోవాలని డిజిపి అంజనీకుమార్ సూచించారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5-30 గంటల మధ్య పరీక్షలు జరుగనున్నాయి.

# 5 అవార్డులు

≫ - ఉత్తమ బ్లాక్ మండల పంచాయతీల అవార్డుల విభాగంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎల్‌ఎండి

- ఉత్తమ జిల్లా పరిషత్ విభాగంలో ములుగు జిల్లా
- స్పెషల్ కేటగిరి అవార్డుల్లో గ్రామ ఉర్జా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కారాల విభాగంలో ఆదిలాబాద్ జిల్లా ముఖరా కె గ్రామం
- కార్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయతీ పురస్కార్ విభాగంలో రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కన్హాగ్రామం
- నాన్ ఫైనాన్షియల్ ఇన్సెంటీవ్ - సర్టిఫికెట్ విభాగం - గ్రామ ఉర్జా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కార్‌కు సిద్దిపేట జిల్లా మర్కుక్ ఎర్రవెల్లికి దక్కింది.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 827573
2nd Prize Rs.7000/- 51534
3rd Prize Rs.3500/-
11476 16203 20172 28439 34381
37630 42080 51811 62510 77239
4th Prize Rs.200/-
1266 1545 1782 2244 3880 4171 6234
9012 9026 9515
5th Prize Rs.100/-
0428 1671 3636 4188 4673 5689 6638
6699 6856 7828
6th Prize Rs.50/-
0388 1604 3141 4495 5842 7083 8597
0452 1740 3201 4527 5883 7137 8611
0507 1884 3257 4662 5902 7261 8632
0532 2056 3514 4744 5994 7363 8828
0544 2063 3626 4809 6205 7448 8859
0776 2083 3638 4831 6435 7638 8922
1012 2230 3767 4908 6559 7678 9020
1215 2330 3863 4915 6644 7747 9225
1223 2430 3891 5147 6750 7762 9234
1313 2440 3992 5316 6854 7849 9326
1406 2496 4060 5332 6897 7870
1425 2554 4094 5339 6961 8014
1450 2827 4110 5520 6983 8089
1461 2875 4231 5718 7010 8309
1518 3079 4293 5776 7017 8345

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 941485
2nd Prize Rs.7000/- 67226
3rd Prize Rs.3500/-
01218 15587 20938 28839 30601
34025 35193 40437 45932 97561
4th Prize Rs.200/-
0032 0696 3053 3266 3979 6457 6578
6872 7853 8974
5th Prize Rs.100/-
1876 2400 2443 3594 3597 3919 7413
7524 8079 8501
6th Prize Rs.50/-
0044 1342 2639 3534 5582 7221 9268
0100 1561 2707 3666 5651 7715 9295
0129 1645 2712 3673 5782 7794 9444
0165 1678 2855 3720 5841 7795 9497
0228 1693 2901 3878 5902 7825 9519
0399 1795 2918 3941 5995 7907 9585
0560 1819 3175 3994 6112 8197 9611
0886 1862 3213 4179 6175 8297 9615
0964 1912 3281 4405 6652 8564 9731
0978 2020 3292 4436 6686 8933 9754
1241 2305 3335 4822 6737 8989
1266 2313 3380 5078 6745 8993
1273 2414 3497 5505 6792 9017
1277 2465 3508 5514 6866 9049
1299 2586 3526 5579 6976 9157

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 655134
2nd Prize Rs.7000/- 15823
3rd Prize Rs.3500/-
09392 13099 23367 24061 25203
55408 62827 65292 74787 77704
4th Prize Rs.200/-
0409 0728 1387 2507 3540 3760 4007
7291 8396 8606
5th Prize Rs.100/-
2208 3562 3843 5357 5765 5829 7032
7644 8448 9821
6th Prize Rs.50/-
0304 1021 2625 4490 6137 7678 8985
0347 1081 2676 4589 6222 7747 9100
0357 1132 2936 4600 6548 7913 9244
0429 1350 3081 4675 6556 7988 9269
0456 1494 3202 4698 6560 7998 9420
0513 1527 3225 4813 6634 8098 9465
0626 1573 3277 4822 6716 8167 9684
0632 1599 3308 4926 6847 8171 9779
0637 1669 3410 4937 7009 8236 9798
0694 1868 3504 4960 7088 8379 9872
0730 1951 3570 5140 7096 8605
0732 2025 3613 5404 7177 8662
0778 2090 3698 5775 7190 8811
0968 2100 3829 5941 7523 8818
1018 2535 3938 5944 7659 8936

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 943628
2nd Prize Rs.7000/- 17018
3rd Prize Rs.3500/-
05859 14352 25171 34901 43106
48520 67513 69414 75506 83492
4th Prize Rs.200/-
1812 2120 2565 2994 4003 4293 5547
5714 5792 7986
5th Prize Rs.100/-
1165 2776 2879 3210 3651 4351 4372
4679 6388 8639
6th Prize Rs.50/-
0036 1394 3118 4707 6646 7877 9108
0152 1482 3156 4904 6881 7928 9217
0185 1743 3211 4997 7080 8101 9429
0326 1837 3504 5055 7142 8116 9464
0429 1893 3529 5148 7183 8222 9504
0512 1912 3539 5153 7223 8409 9537
0550 2061 3796 5189 7243 8461 9671
0670 2190 3839 5205 7289 8513 9711
0692 2374 3876 5329 7365 8551 9835
0956 2791 3950 5351 7374 8567 9913
1083 2871 4335 5705 7414 8684
1192 2915 4400 5766 7463 8733
1306 2953 4451 6507 7641 8820
1313 2960 4466 6553 7770 8854
1368 3085 4705 6617 7815 8881

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 298941
2nd Prize Rs.7000/- 79129
3rd Prize Rs.3500/-
01800 29964 56824 61451 64074
70626 73373 82519 92650 97065
4th Prize Rs.200/-
0043 0788 0902 1216 1620 3173 6760
7361 9374 9873
5th Prize Rs.100/-
0684 0810 1705 4778 5031 6341 7116
9157 9241 9635
6th Prize Rs.50/-
0087 1560 3287 4396 5393 7054 8930
0156 1763 3317 4423 5394 7304 8947
0171 1810 3320 4747 5478 7429 8965
0190 2009 3387 4861 5641 7480 9155
0191 2030 3537 4888 5657 7484 9476
0205 2181 3567 4892 5735 7689 9492
0391 2225 3628 4915 5820 7764 9508
0559 2379 3647 4965 5855 7799 9677
0589 2415 3767 5011 5928 8041 9702
0636 2497 3777 5051 6287 8073 9727
0763 2507 3807 5073 6294 8111
0831 2649 3839 5079 6449 8182
1154 3133 3971 5087 6485 8418
1464 3141 4132 5167 6791 8882
1514 3146 4189 5235 6963 8898

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 413967
2nd Prize Rs.7000/- 54562
3rd Prize Rs.3500/-
02214 08067 08597 21417 25557
26871 55236 71304 78019 91479
4th Prize Rs.200/-
0836 0858 1228 2429 2977 3234 5492
8132 9247 9882
5th Prize Rs.100/-
0480 1847 2507 3981 4136 6799 7366
7784 9032 9276
6th Prize Rs.50/-
0148 1658 3003 5043 6101 7498 8645
0234 1660 3062 5049 6271 7627 8709
0285 1874 3317 5136 6293 7727 8743
0439 1982 3438 5246 6302 7810 8925
0593 1984 3482 5317 6305 7839 9122
0608 2061 3622 5333 6393 8049 9209
0647 2067 3878 5369 6567 8142 9268
0803 2102 3923 5376 6657 8173 9412
0827 2137 3973 5439 6911 8399 9425
0938 2269 4128 5547 7152 8422 9828
1377 2390 4148 5656 7172 8465
1459 2404 4474 5811 7231 8547
1511 2412 4481 5826 7333 8560
1512 2735 4541 5828 7354 8606
1630 2760 4884 5995 7475 8630

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 529176
2nd Prize Rs.7000/- 16975
3rd Prize Rs.3500/-
06722 09822 19214 29155 47568
60399 65992 76061 81668 99279
4th Prize Rs.200/-
0431 0648 2017 4426 4775 4792 6502
7421 8349 9518
5th Prize Rs.100/-
3193 3509 3949 4938 5938 6029 6522
8254 8428 9714
6th Prize Rs.50/-
0026 1181 2317 3704 5295 7196 8970
0047 1326 2321 3795 5379 7486 9023
0072 1335 2332 3819 5429 7736 9024
0106 1353 2342 3852 5779 7805 9169
0119 1378 2399 4041 5859 7862 9211
0137 1381 2401 4211 5989 8014 9305
0306 1402 2410 4253 6033 8033 9470
0395 1461 2434 4504 6050 8091 9594
0705 1774 2682 4516 6438 8116 9655
0754 1778 2905 4957 6511 8434 9773
0892 1816 2982 5060 6747 8521
1107 1916 3028 5132 6929 8673
1132 1934 3180 5225 7017 8729
1152 2084 3406 5258 7105 8847
1163 2192 3617 5266 7151 8882

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 943617
2nd Prize Rs.7000/- 61891
3rd Prize Rs.3500/-
08716 10208 10663 25217 25803
26947 68118 85327 89374 99971
4th Prize Rs.200/-
0237 1624 2868 3268 5203 7264 7691
8435 9526 9734
5th Prize Rs.100/-
0377 0459 1765 2385 3608 3846 6251
7362 7833 8409
6th Prize Rs.50/-
0193 1678 3121 4762 5901 7228 9527
0234 1682 3131 4893 5930 7359 9609
0295 1724 3164 5021 5979 7404 9651
0408 1791 3233 5212 6105 7918 9694
0443 1901 3250 5226 6206 8058 9702
0502 1986 3287 5236 6301 8162 9707
0529 2081 3383 5269 6466 8450 9771
0533 2311 3442 5321 6474 8491 9827
0607 2404 3461 5397 6498 8900 9917
1204 2544 3618 5445 6551 9071 9974
1269 2577 3893 5501 6643 9232
1277 2913 4217 5560 6800 9278
1466 3051 4385 5752 7038 9379
1520 3052 4483 5765 7139 9461
1599 3053 4620 5878 7201 9500

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 256734
2nd Prize Rs.7000/- 78516
3rd Prize Rs.3500/-
02913 22776 41961 50577 56175
61092 75458 76001 77562 81189
4th Prize Rs.200/-
0279 0720 2687 4620 5302 6575 8062
8664 8715 9051
5th Prize Rs.100/-
1971 2852 3213 3490 4191 4850 7944
8130 9869 9993
6th Prize Rs.50/-
0008 1726 3342 4454 5640 6850 8767
0077 1925 3393 4566 5725 6917 8849
0106 2100 3714 4602 5761 7013 8945
0179 2108 3735 4764 5771 7324 9134
0254 2247 3773 4808 5807 7490 9265
0327 2296 3844 4943 5826 7557 9277
0947 2335 3944 5010 5843 7635 9322
0959 2429 4000 5035 5855 7675 9572
1047 2567 4037 5146 5900 7734 9582
1069 2746 4076 5160 5935 7956 9595
1101 2838 4208 5238 5944 7972
1262 2858 4225 5370 5952 8056
1524 2884 4253 5398 6207 8112
1569 2982 4257 5522 6466 8653
1725 3093 4276 5614 6594 8760

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 178278
2nd Prize Rs.7000/- 64445
3rd Prize Rs.3500/-
00133 03998 17279 37700 47374
49210 51768 80054 86720 97859
4th Prize Rs.200/-
0799 0848 2606 2959 3468 4813 6266
7492 8481 8842
5th Prize Rs.100/-
0764 3619 5542 5580 5867 6302 6496
6632 7485 8900
6th Prize Rs.50/-
0130 1449 2908 4775 6615 7455 8986
0193 1715 3176 4882 6639 7578 9102
0396 1762 3370 4993 6664 7798 9145
0588 1778 3484 5257 6705 7804 9236
0753 1850 3505 5280 6707 7812 9377
0786 1856 3520 5371 6788 7817 9411
0803 2079 3534 5501 6794 7950 9511
0906 2253 3572 5600 6822 8059 9638
1092 2424 3765 5669 6867 8077 9712
1168 2588 4045 5677 6887 8319 9887
1194 2632 4081 5727 7058 8484
1205 2646 4408 6038 7091 8661
1220 2671 4486 6124 7119 8697
1288 2692 4585 6251 7184 8854
1305 2712 4749 6553 7205 8909

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 761425
2nd Prize Rs.7000/- 83549
3rd Prize Rs.3500/-
14232 25745 33567 42341 56979
63548 68468 71756 89542 96897
4th Prize Rs.200/-
0544 1693 2406 3104 3545 4752 4877
6947 8714 9703
5th Prize Rs.100/-
0466 1820 2319 3513 5037 7893 8924
9072 9204 9639
6th Prize Rs.50/-
0037 1419 2892 4480 5706 8148 9040
0165 1430 3107 4531 5915 8183 9098
0229 1511 3156 4554 5938 8214 9135
0332 1809 3163 4564 6097 8268 9190
0376 1954 3205 4572 6163 8296 9284
0396 2077 3374 4793 6248 8381 9289
0537 2149 3399 4803 6412 8543 9431
0622 2251 3474 4983 6561 8613 9637
0791 2345 3753 5012 6749 8665 9772
0874 2447 3910 5060 6765 8673 9944
0932 2494 3951 5071 6790 8718
0948 2558 4105 5484 7071 8791
1153 2654 4107 5540 7780 8828
1241 2731 4140 5565 8009 8829
1384 2798 4422 5667 8128 8946

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 371714
2nd Prize Rs.7000/- 14236
3rd Prize Rs.3500/-
16896 25861 36257 45784 56897
63241 71586 79242 83469 92575
4th Prize Rs.200/-
1954 2487 2752 2999 5067 5646 8686
8930 9606 9819
5th Prize Rs.100/-
5110 5243 5919 5926 6323 6648 7118
8232 8458 8514
6th Prize Rs.50/-
0069 1681 3367 5091 6248 7618 8940
0102 1829 3381 5138 6281 7658 9183
0182 2068 3420 5140 6528 7681 9413
0275 2221 3510 5219 6541 7734 9431
0283 2358 3587 5246 6598 7888 9538
0300 2414 3597 5441 6624 7915 9588
0396 2616 4299 5579 6676 7986 9722
0465 2856 4327 5712 6740 8189 9835
0469 2861 4347 5740 6827 8228 9847
0514 2954 4390 5875 6933 8236 9910
0997 2978 4411 5969 7200 8336
1115 3081 4432 5983 7406 8445
1426 3096 4531 6032 7423 8616
1448 3127 4825 6137 7502 8758
1507 3347 5074 6146 7612 8938

# 'అనంత'లో పేలుడు
## ఒకరు మృతి, తునాతునకలైన శరీరం

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలోని ఆర్డిఓ కార్యాలయం సమీపంలో శుక్రవారం జరిగిన పేలుడులో సతీష్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ పేలుడులో సతీష్ శరీరం పూర్తిగా తునాతునకలు కావడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. చాలా ఏళ్లపాటు నిల్వ ఉంచిన పెయింట్ డబ్బాను ఓపెన్ చేస్తుండటంతో ఈ సంఘటన జరిగిందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం ఆర్టిఓ కార్యాలయం సమీపంలో శ్రీ బాలాజీ స్టిక్కర్స్ స్పేర్స్ దుకాణం ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి ఆ దుకాణం అక్కడ ఉంది. ప్రస్తుతం ఆ షాపును ఖాళీ చేసి మరొకరికి అద్దెకు ఇవ్వాలని షాపు ఓనర్ ఇస్మాయిల్ నిర్ణయించారు. ఈ పరిస్థితుల్లో దుకాణంలో ఉన్నటువంటి స్పేర్స్ డబ్బాలను ఇతర వాటిని విక్రయించాలని అక్కడే అపార్ట్‌మెంట్‌లో ఉన్న వాచ్‌మెన్ సతీష్‌కు ఆ షాపు యజమాని ఇస్మాయిల్ చెప్పినట్లు తెలుస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో స్పేయర్ డబ్బాలను ఓపెన్ చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించి సతీష్ శరీరం ముక్కలు ముక్కలు అయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

# చేతులెత్తేసిన కేంద్రం

≫మాండవీయ సూచించారు. శుక్రవారం వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కరోనా పరిస్థితులు సంసిద్ధతపై కేంద్ర మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ దేశాలతోపాటు పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి మాండవీయ రాష్ట్రాలకు సూచించారు. టెస్టింగ్, ట్రేసింగ్, ట్రీటింగ్, వ్యాక్సినేషన్, అప్రాప్రియేట్ బిహేవియర్ వంటి ఐదంచెల వ్యూహాన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు. కేంద్ర మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో కరోనా కట్టడిలో, వ్యాక్సినేషన్‌లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కరోనా పరిస్థితులు రాష్ట్రంలో పూర్తిగా అదుపులో ఉన్నాయని, ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ప్రికాషనరీ డోసులో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉన్నట్టు చెప్పారు. అయితే కేంద్రం రాష్ట్రానికి వ్యాక్సిన్ సరఫరా నిలిచిపోవడంతో రాష్ట్రంలో నిల్వలు లేకుండా పోయినట్టు మంత్రి తెలిపారు. దీంతో ప్రస్తుతం వ్యాక్సినేషన్ నిలిచిపోయిందన్నారు. రాష్ట్రానికి అవసరమైన వ్యాక్సిన్ డోసులను తక్షణం సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసినట్టు మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలు సైతం తమకు వ్యాక్సిన్ సరఫరా నిలిచిపోయిందని.. దీంతో వ్యాక్సినేషన్ కార్యక్రమానికి అంతరాయం కలుగుతుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ కావల్సిన వ్యాక్సిన్‌లు ఆయా రాష్ట్రాలు కొనుగోలు చేసుకోవచ్చని.. బహిరంగ మార్కెట్‌లో పుష్కలంగా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయని కేంద్రం మంత్రి చెప్పారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా హైదరాబాద్ ఫార్మా సంస్థ బయోలాజికల్ ఇ సహకారంతో 15 లక్షల డోసులు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. వ్యాక్సిన్ సరఫరా చేసేందుకు ముందుకు వచ్చిన బయోలాజికలన ఇ ఎండీ మహిమా దాట్లకు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

≫పార్టీ ముఖ్యనేతలు అరుణ్‌సింగ్, లక్ష్మణ్ సమక్షంలో కిరణ్‌కుమార్‌రెడ్డి కాషాయి కండువా వేసారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి భారతీయ జనతాపార్టీలో చేరి రాజకీయాల్లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారన్నారు. దీంతో ఎపిలో తమ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి.2010-14 మధ్య ఆయన ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా పనిచేసారు.బిజెపి పార్టీలో చేరిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా,పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పార్టీ కార్యకర్తల అమోఘమైన కృషి వల్లే భారతీయ జనతా పార్టీ బలీయమైన శక్తిగా తయారైందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్‌లో అలాంటి పరిస్థితి లేదన్నారు.అక్కడ పార్టీ పటిష్టత,కార్యచరణపై నాయకులతో కనీస చర్చ కుడా ఉండదని కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో తమకుటుంబానికి ఆరు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నట్లుచెప్పారు. అధిష్టానం తప్పుడు నిర్ణయాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు.రాష్ట్ర విభజన తరువాత ఎపిలో పార్టీ నాయకత్వం చెల్లా చెదురైంది.ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియని అయోమయం ఏర్పడిందన్నారు.భారతీయ జనత పార్టీ ఎదిగేకొద్ది కాంగ్రెస్ నాయకత్వం దిగజారుతూ వచ్చిందన్నారు. పరిస్థితులు, పరిణామాలను అర్థంచేసుకుని కాయకల్ప చికిత్స చేసుకోవడంలో ఆపార్టీ విఫలమైందన్నారు.వాస్తవాలు గ్రహించకుండా మేం చేసిందే సరైనదనే ధోరణి కాంగ్రెస్‌లో ఉందన్నారు.దేశ నిర్మాణం పట్ల భారతీయ జనతాపార్టీ నాయకత్వంలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.శక్తివంతమైన నాయకులే ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు.పేదలకు సేవ చేయడమే జాతి నిర్మాణ సంకల్పం భారతీయ జనతా పార్టీకి ఉందన్నారు.దేశం కోసం ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా కంకణబద్దులై ఉన్నారన్నారు.

## వారం - వర్జ్యం

**8-4-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి రేవతి
విదియ ఉ.09-49; స్వాతి మ.01-47
వర్జ్యం రా.07-22 ల 08-57
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి.

**వృషభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కన్య:** ఉద్యోగ సౌఖ్యం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**తుల:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**ధనుస్సు:** మనస్పర్థలకు అవకాశం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** ధార్మిక చింతన అలవడుతుంది. సామాన్య ఫలితాలు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## చిన్నారులపై ప్రభావం చూపుతున్న కొత్త వేరియంట్ ఎక్స్‌బిబి 1.16

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** దేశంలో తాజాగా కరోనా కేసుల పెరుగుదలకు ఎక్స్‌బిబి 1.16 లేదా ఆర్క్‌టురస్ అనే నూతన వేరియంట్ కారణమని గుర్తించారు. ఈ వేరియంట్ బారిన పడినవారిలో కొన్ని కొత్త లక్షణాల్ని కూడా వైద్య నిపుణులు గుర్తించారు. ఈ లక్షణాలు గత వేరియంట్ల వ్యాప్తిలో కనిపించలేదన్నారు. ఈ వేరియంట్ వల్ల అధిక జ్వరం, దగ్గు, జలుబు తోపాటు కళ్లలో ఊసులు కట్టడం, దురదగా ఉండటం కొత్త లక్షణాలని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ మాజీ కన్వీనర్ విపిన్ ఎం వశిష్ఠ పేర్కొన్నారు. ఈ వైరస్ చిన్నారులపై ప్రభావం చూపుతోందన్నారు. ఈ యేడాది జనవరిలో ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కేసులు రెండు నమోదు కాగా..ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటి సంఖ్య వందల్లోకి చేరిందని ఇండియన్ సార్స్‌కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గత వేరియంట్లతో పోలిస్తే ఎక్స్‌బిబి 1.16కి వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వారం రోజుల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి మరియా వాన్ ఖెర్ఖోవ్ మాట్లాడుతూ..కొద్ది నెలలుగా కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతోంది. అది ప్రమాదకరంగా అనిపించనప్పటికీ..రూపాంతరం చెంది బలపడే అవకాశమున్నది, అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి అన్నారు.



## మొదటిఘాట్‌లో చెట్టును ఢీ కొన్నకారు

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాత వార్త ప్రతినిధి:** వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణమైన కర్నాటకరాష్ట్రం కోలారు సమీపంలోని భక్తులు ప్రయాణిస్తూ కారు మొదటి ఘాట్‌లో అలిపిరికి చివరన శుక్రవారం సాయంత్రం అదుపుతప్పింది. రోడ్డు పక్కనే చెట్టును ఢీ కొంది. ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న టిటిడి విజిలెన్స్,వాహనాల క్లియరెన్స్ అంబులెన్స్ కారును పక్కకు తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. డ్రైవర్ అజాగ్రత్తతోనే ఈ ప్రమాదం జరిగింది.





## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.20లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 20లక్షలు రూపాయలు చెక్కులను అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జంషెడ్‌పూర్‌కు చెందిన సర్‌లాల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర 20లక్షలు రూపాయలు విరా ళాల చెక్కులను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందించారు.

## నంది అవార్డులపై అపోహాలున్నాయి: పోసాని



**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రా లకు ఇచ్చే నంది అవార్డులపై అనేక అపోహాలున్నా యని, గతంలో వీటిని గ్రూపులు,కులాల వారీగా పం చుకునే వారని ఏపీ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభి వృద్ధి మండలి చైర్మన్ పోసాని కృష్ణమురళీ విమర్శిం చారు.చంద్రబాబు హయాంలో అవార్డులు పంపకాలు ఆ విధంగానే జరిగాయన్నారు. శుక్రవారం ఏపీ పైబ ర్‌నెట్ 'ఫస్ట్ డే ఫస్ట్ షో' ప్రారంభ ప్రచార పోస్టర్ ఆవి ష్కరణ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో అవార్డులు పంపకాలు అత్యంత దారుణం గా కుల ప్రాతినిధ్యంతో జరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ఫైబర్‌నెట్‌లో సినిమాలు చూసే అవకాశం ఏపీ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తాను రచయిత అనేక సినిమాలకు మాటలు రాసా న్నన్నారు.నటుడిగాను పలు చిత్రాల్లో నటించాను, దర్శ కత్వం వహించానన్నారు.ఏ చిత్రానికి అవార్డు ఇవ్వలే దన్నారు. ఒక వర్గానికి చెందిన వారు గ్రూపులుగా ఏర్పడి అవార్డులు పంచుకున్నారన్నారు. చంద్రబాబు హయాంలో నంది అవార్డుల పంపకం ఎంత వివా దమైందో ఎవ్వరు మరువలేదన్నారు. మహా దిగ్గజాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డులు ఆప్‌కమింగ్స్‌కు కులం ప్రాధాన్యంగా ఇచ్చారన్నారు.అవార్డుల విషయంలో పలు అక్రమాలు జరిగాయన్నారు. టెం పర్‌లో నటనకుగాను కర్మకాలి తనకు అవార్డు ఇచ్చార న్నారు.అది కూడా తప్పక ఇవ్వని పరిస్థితుల్లో వేరు ఆప్షన్ లేక నాకు ఇచ్చారన్నారు. తాను కూడా అవార్డు తీసుకుందామనుకుని వెళ్ళానన్నారు.అసలు ఎవరెవరికి ఏయే అవార్డులు ఇచ్చారో చూసానన్నారు. అప్పుడు అవార్డులు కమిటీలో 11మంది ఒక వర్గం వారే ఉన్నార న్నారు.దీంతో అవార్డులు ఇచ్చిన తీరు చూసి నచ్చక నాకు వచ్చిన దాన్ని కూడా వద్దని చెప్పానన్నారు. ఆ అవార్డు కులం కంపుకొట్టిందన్నారు. అవార్డులు అనేవి కులాలు,మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు. తెలుగు ఇండస్ట్రీని కులాలు, మతాలు కాదు శాసించేది డబ్బు ఒక్కటేనన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సల హాదారు,నటుడు ఆలీ మాట్లాడుతూ చలనచిత్ర రం గానికి అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్ అండ దండగా ఉంటున్నారు.

## దేశప్రజలు సంతోషంగా ఉండాలి

### కేంద్రమంత్రి స్మృతి ఇరానీ



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సుల తో దేశప్రజలు సంతోషంగా ఉండాలని, ప్రజలకు మంచి జరగాలని కేంద్ర మహిళశిశుఅభివృద్ధి వ్యవహారాలశాఖల మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ స్వామివారిని ప్రార్థించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో మంత్రి ఇరానీ ఆలయం లోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకు న్నారు. వేదాశీర్వచనం అనంతరం రంగనా యకుల మండపం లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,అర్చకులు స్వామివారి తీర్థప్ర సాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. కేంద్రమంత్రి వెంట బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# తెలంగాణలో అనాగరిక, ఆటవిక పాలన

## అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా మారిన కెసిఆర్ ప్రభుత్వం

## బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్



శుక్రవారం కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తరుణ్‌చుగ్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అనాగరిక, ఆటవిక పాలన కొనసాగుతోందనీ బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను ఏప్రిల్ 5వ తేదిన అరెస్ట్ చేసిన విధానం అప్రజాస్వామికమని తరుణ్ చుగ్ వాఖ్యానించారు. శుక్రవారం కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తరుణ్‌చుగ్ పాల్గొని మాట్లాడారు. న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందనీ, న్యాయమే గెలిచిందన్నారు. పోలీసులు తెలంగాణాలో కేసీఆర్ ఎలా చెబితే అలా చేస్తున్నారని ఆరోపించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు కూడా కేసీఆర్ ఎలా చెప్తే అలా చేస్తుడటం విడ్డూరంగా ఉందన్నారు. ఒక పార్లమెంట్ సభ్యుడిని ఎలాంటి నోటీస్, వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారనీ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిందన్నారు. బండి సంజయ్ నిరుద్యోగ యువత కోసం పోరాటం చేస్తున్నారనీ తెలిపారు.

ఒక లోక్ సభ సభ్యుడికే రక్షణ లేదంటే రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగు తోందన్నారు. ప్రజల్లో కేసీఆర్ పాలనపై తీవ్ర అసహనం. అగ్రహం వ్యక్తమవు తోందన్నారు. తెలంగాణాలో పేపర్ లీక్ మాఫియా రాజ్యమేలు తుందని విమర్శించారు. ఆలీబాబా నలభై దొంగల్లాంటి మంత్రి మండలిని పెట్టుకుని నియంతృత్వ పాలన కేసీఆర్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణా యువత కోసం పోరాటం చేసినందుకు సంజయ్‌ను అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు.

తెలంగాణ యువత కోసం బీజేపీ పోరాటం ఆగదన్నారు. రాత్రికి రాత్రే ఓ ఆటంకవాది తరహాలో ఓ పార్లమెంటేరియన్ అరెస్ట్ చేసిన విధానం దురదృష్టకరమని తెలిపారు. పేపర్ లీకేజీ మాఫియా వెనుక ఎవరున్నారో కేసీఆర్ చెప్పాలనీ డిమాండ్ చేశారు. బండి సంజయ్ మొబైల్ తీసుకెళ్లి ఏం చేశారో తెలపాలన్నారు. చట్టం, న్యాయం అన్నింటినీ పక్కనబెట్టి ఓ ఎంపీ మొబైల్‌ను లాక్కెటడానికి పోలీసులు మొబైల్ దొంగలా అని అన్నారు. తెలంగాణ ప్రజలు సుప్రీం, బండి సంజయ్ బెయిల్ కేసీఆర్ సర్కారుకు చెంపపెట్టు లాంటిదన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు క్రిష్టారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు జె. సంగప్ప, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, కార్యదర్శులు జయశ్రీ ఉమారాణి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 కోట్లు డిపాజిట్ చేయాల్సిందే

## హీరో విశాల్‌కు మద్రాస్ హైకోర్టు ఆదేశం

## సినిమాల విడుదలపై నిషేధం



**చెన్నై, ఏప్రిల్ 7:** కోలీవుడ్ హీరో విశాల్‌కు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. రూ.15 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఆదేశించింది. అలా చేయని పక్షంలో విశాల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ నిర్మించే చిత్రాలను థియేటర్ లేదా ఓటిటిల్లో విడుదల చేయకుండా నిషేధం విధించింది. 2022, మార్చి 8న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ద్విసభ్య ధర్మాసనం(డివిజన్ బెంచ్) తాజా తీర్పును వెల్లడించింది.

ప్రముఖ నిర్మాత, ఫైనాన్షియర్ అన్బుచెజియన్ నుంచి విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ విశాల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ కోసం రూ.15 కోట్లు రుణం తీసుకున్నారు. దానిని తిరిగి చెల్లించలేదు. 2019 వరకల్లా ఆ రుణం వడ్డీతో కలిపి రూ.21.29 కోట్లు అయింది. ఆ రుణాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ చెల్లించింది. తమకు రుణం చెల్లించే వరకూ విశాల్ తను నటించే చిత్రాల పంపిణీ హక్కులన్నీ తమకే ఇవ్వాలని లైకా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాన్ని విశాల్ ఉల్లంఘించారు. ఇటీవల వీరమే వాగై సూడుమ్ చిత్రాన్ని సొంతంగా రిలీజ్ చేశారు. దాంతో, లైకా సంస్థ హైకోర్టును ఆశ్రయించింది.

విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి రూ.15 కోట్లు హైకోర్టు రిజిస్ట్రార్ పేరుతో మూడు వారాల్లో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. విచారణ సందర్భంగా కోర్టుకు హాజరైన విశాల్..తనకు ఒకేరోజు రూ.18 కోట్లమేర నష్టం వాటిల్లిందని కోర్టుకు తెలిపారు. దాంతో, విశాల్ ఆస్తుల వివరాలను ప్రమాణపత్రంలో సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ విశాల్ హైకోర్టు డివిజన్ బెంచ్‌ని ఆశ్రయించారు. చీఫ్ జస్టిస్ టి.రాజ, జస్టిస్ డి.భరత చక్రవర్తితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపి..సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# డివిస్ ల్యాబ్‌చే రూ.కోటితో 8 ఆర్‌ఒ ప్లాంట్లు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలో దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల నుంచి విరాళాల వెల్లువ వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాదుకు చెందిన డివైస్ లాబొరేటరీస్ అది నేత మురళి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాద లతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శన ఏర్పాట్లు చేసారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. అలాగే ఆలయ పరిపాలన, తరువాత భక్తులకు సంబందించిన సౌకర్యాల కల్పనకు సంబంధించి, ఆలయంలో అమలు చేస్తున్న కాటే జీల పథకాలకు సంబంధించి వివరించారు. ఈ పథకాలతో పాటు నిత్యాన్నదాన పథకానికి సంబంధించి మురళికి తెలిపారు. దాంతో మురళి మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వస్తున్న సందర్భంగా తాము ప్రతినిధులతో చర్చించుకొని నిర్ణయం తీసుకుం టామని అయితే రూ.కోటి విలువ చేసే ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటుకు భరోసా ఇచ్చారు. దేవస్థానం 8 ప్రదేశాల్లో ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు పరిశీలించి నట్లు చైర్మెన్ తారకశ్రీనివాసులు తెలిపారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో డివైస్ లాబొరేటరీస్ అధినేత మురళికి వినతి పత్రం అందిస్తున్నచైర్మెన్ శ్రీనివాసులు

# ఆరోగ్య భారత్ దిశగా బీబీనగర్ ఎయిమ్స్‌తో మరో అడుగు

## నేడు బీబీనగర్ ఎయిమ్స్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**బీబీనగర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(ఎయిమ్స్) భవన సముదాయ నిర్మాణ పనులకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా భూమిపూజ నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ నేడు హైద్రాబాద్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ॥వికాస్ బాటియా 'ప్రభాతవార్త' ప్రతినిధితో మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణకు తలమానికంగా మారనున్న ఎయిమ్స్ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 26 బహుళ అంతస్తులు నిర్మాణాలు, ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ప్రాంతీయ అసమానతలు లేని సరసమన విశ్వాసనీయమైన నాణ్యమైన వైద్య విద్య కోసం సౌకర్యాలను పెంపొందించడమే ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకం ముఖ్య లక్ష్యమన్నారు. పిఎంఎస్ఎస్ పథకం ద్వారా ఇప్పటి వరకు 22 కొత్త ఎయిమ్స్‌ల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. వీటిలో 15 ఎయిమ్స్‌లు 2014లో నుంచి ఆమోదించబడినట్లు తెలిపారు. ఈ 15 ఎయిమ్స్‌లు కార్యకలాపాలు ప్రారంభించేందుకు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ 201 ఎకరాల స్థలంలో రూ.1362.95 కోట్లు కేటాయించనున్నారు. 750 పడకలతో హాస్పత్రి కాంప్లెక్స్ 100 సీట్లతో మెడికల్ కాలేజి, 60 సీట్లతో నర్సింగ్ కాలేజి, 30 పడకలతో ఆయూష్ బ్లాక్ రెసిడెన్షియల్ ఉన్నట్లు ఆయన తెలిపారు. సిబ్బంది వసతి యూజి, పిజి విద్యార్థులకు హాస్టల్ వసతి, నైట్ షెల్టర్, గెస్ట్ హౌజ్, ఆడిటోరియం, కమ్యూనిటీ సెంటర్ తదితరాల నిర్మాణాలు జరపనున్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, ఎండ్రో క్రీనాలజీ, నెఫ్రాలజీ, రేడియాలజీ, 17 సూపర్ స్పెషాలిటీలల్లో అదిక నాణ్యత గల సేవలను అందిస్తుందన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్‌కు ముందస్తు చికిత్సను కూడా అందిస్తుందని తెలిపారు. ఇంటెన్సీ కేర్ యూనిట్ ఎమర్జెన్సీ యూనిట్ 16 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు డయాగ్నస్టిక్ లాబరేటరీ బ్లాడ్ బ్యాంకు, ఫార్మసీ తదిరాలు కలిగి ఉంటాయన్నారు. ఎయిమ్స్ సంస్థ కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాల ద్వారా సుదూర ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల్లోని వెనుకబడిన జనాభాకు తెరువవుతుందని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ తెలంగాణ ప్రజలకు వారి ఇంటి వద్దకే సమగ్ర నాణ్యమైన సంపూర్ణమూన తృతీయ సంరక్షణ ఆరోగ్య సేవలను అందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయని తెలిపారు. ఎయిమ్స్ భవన నిర్మాణ శైలిని సూపర్ ప్రజెంటేషన్ ద్వారా విలేకర్లకు వివరించారు. ఎయిమ్స్‌తో పాటు అయూష్ భావనాన్ని కూడా నిర్మిస్తున్నామన్నారు. హోల్లోపతితో పాటు ఆయుష్మాన్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.




### బీబీనగర్ ఎయిమ్స్‌తో తెలంగాణకు ప్రయోజనం : ట్విట్టర్‌లో ప్రధాని మోడీ

బీబీనగర్ ఎయిమ్స్‌లో మౌళిక సదుపాయాల కల్పన తెలంగాణకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ఆరోగ్య భారతదేశాన్ని సృష్టించేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలు మరింత ముమ్మరం కావడానికి దోహదపడుతుందన్నారు.

### అత్యాధునిక వైద్యం వసతుల కల్పన..

బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆధునిక వైద్యంతో పాటు మౌళిక సవతుల కల్పన కోసం 750పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్య కళాశాల అనుబంధ సంస్థలను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవడుతున్నాయి. తెలంగాణలోని పక్క జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలకు సైతం అత్యాధునిక వైద్యం అందుబాటులోకి రానున్నది. విద్యార్థుల కోసం బహుళ అంతస్తులు ఏర్పాటు చేస్తున్నారు. భవనాల ఏర్పాటుతో పాటు పరిసర ప్రాంతాలు పచ్చదనంగా ఉడటం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకు సేవలు పోస్ట్ ఆఫీస్ సేవలు ఇలా ప్రతిదీ అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ఎయిమ్స్ అధికారులు సమాయత్తమౌతున్నారు. ఏది ఏమైనా బీబీనగర్ ఎయిమ్స్ పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుపుకుని అత్యున్నతంగా ఎయిమ్స్ రూపొందడం జరుగుతుందనడంలో ఆశ్చర్యం లేదు.

## సౌదీ, ఇరాన్‌ల మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణ

**దుబాయ్, ఏప్రిల్ 7 :** పశ్చిమాసియాలో శాంతిస్థాపన దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. దశాబ్దాలుగా ఉప్పు..నిప్పులా ఉన్న సౌదీ అరేబియా, ఇరాన్ మధ్య దౌత్య సంబంధాలను లాంఛనంగా పునరుద్ధరించారు. చైనా మధ్యవర్తిత్వంతో ఇటీవల ఈ రెండు దేశాలు విభేదాలు పరిష్కరించు కునేదిశగా చర్చలు జరిపిన విషయం తెలిసిందే. దౌత్య సంబంధాల పునరుద్ధరణపై సౌదీ అరేబియా, ఇరాన్ విదేశాంగ మంత్రులు తాజాగా బీజింగ్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిని దౌత్యపరంగా చైనాకు దక్కిన విజయంగా భావిస్తున్నారు.

## సుదీప్ సినిమాల ప్రదర్శనను నిలిపివేయాలి

### ఎన్నికల కమిషన్‌కు జెడి(ఎస్) లేఖ



**బెంగళూర్, ఏప్రిల్ 7:** కర్ణాటకలో అసెంబ్లీ ఎన్ని కలు పూర్తయ్యే వరకూ ప్రముఖ కన్నడ నటుడు కిచ్చా సుదీప్ నటించిన చిత్రాలు, అడ్వర్‌టైజ్ మెంట్లపై నిషేధం విధిం చాలని కోరుతూ కేంద్ర ఎన్నికల కమిషన్‌కు జెడి(ఎస్) లేఖ రాసింది. తాను రాష్ట్ర ముఖ్య మంత్రి బసవరాజ్ బొమ్మైకి మద్దతు ఇస్తున్నానని సుదీప్ ఇటీవల ప్రకటించారని జెడి(ఎస్) తన లేఖలో పేర్కొంది. సుదీప్ బిజెపికి మద్దతు ప్రకటించినందున ఆయన సినిమాలు, అడ్వర్టయిజ్‌మెంట్లు ఓటర్లపై ప్రభావం చూపుతాయని జెడి(ఎస్) తెలిపింది. సుదీప్ సినిమాలను ఓటిటి ప్లాట్‌ఫామ్‌లపై కూడా విడుదల కాకుండా అడ్డుకోవాలని జెడి(ఎస్) డిమాండ్ చేసింది.

## స్కేటింగ్ రింగ్ ప్రైవేటీకరణ జరపాలి

### క్రీడాకారుల తల్లిదండ్రులు



శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్

**తిరుపతి (విద్య), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ విసి ఎండి హర్షవర్ధన్ వెంటనే తిరుపతి స్కేటింగ్ రంక్ ప్రైవేటీకరణ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉన్న స్కేటింగ్ గ్రౌండ్ పిల్లల తల్లిదండ్రులైన తాము మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియం అయిన ఫటిల్ కోర్టు టెన్నిస్ కోర్టులు ప్రైవేటీకరణ చేయడంవల్ల అక్కడ విద్యార్థులకు సౌకర్యంగా ఉందని అదే విధంగా స్కేటింగ్ గ్రౌండ్‌ను కూడా నిష్టాత్తులైనటువంటి కోచ్ ద్వారా శిక్షణ అందించాలని ఉద్దేశంతో ప్రైవేటీకరణను కోరుకుంటున్నట్లు స్కేటింగ్ క్రీడాకారుల తల్లిదండ్రులు తెలిపారు.

## ఒబిసిల ఉద్యమానికి స్టాలిన్ నాయకత్వం అభినందనీయం: కేసన

**గుంటూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఓబిసిల కులాల గణాం కాలను కోరుతూ చేపడుతున్న ఉద్యమానికి బహుజనుల నేత తమిళనాడు సిఎం స్టాలిన్ కీలకపాత్ర పోషించటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకర రావు అన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కాంగ్రెస్ సహా భాజపా యేతర పార్టీ నాయకులతో సమా వేశం నిర్వహించిన స్టాలిన్ ఓబిసి గణాంకాలను సేకరిం చాల్సిందే అని లేదంటే అసలు జనాభా గణనే బహిష్కరించాలనే తరహాలో కేంద్రప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయ టం సమంజసమే అన్నారు. కేంద్రంలో ఉన్న ఓబిసి కమిషన్ మొక్కుబడిగా పనిచేస్తోందని విమర్శించారు. అధికార పార్టీ బిసిల సంక్షేమ పథకాల గురించి మోసపూరిత ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. నిజంగా భాజపాకు బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణం బిసి కులాల గణాంకాల సేకరణకు ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్ చేశారు.. బీహార్, హర్యానా వంటి ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి గణాంకాలు సేకరించటానికి ముందుకు వచ్చాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాకుండా కేంద్రప్రభుత్వమే ఎస్సీ,ఎస్టీ తరహాలో బిసి కులాల వివరాలను సేకరించాల్సిందేననీ కేసన' డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బిసి సాంస్కృతిక కళామం డలి రాష్ట్ర కార్యదర్శి ముప్పానా వెంకటేశ్వర్లు, యువ జన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసినేతలు తాడికొండ నరసింహారావు, పూర్ణచంద్ర, గోపీ, ఎస్సీ నాయకులు సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న అధ్యక్షుడు కేసన తదితరులు

వార్త

నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది. -బెంజ

-క్యూమాన్

## వాయిదాలపర్వం!


ఎన్నో ప్రజాసమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశదశా నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగాన్ని పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు అధికార విపక్షాల పరస్పర డిమాండ్లు, నిరసనలు, గొడవల మధ్య ఏ అంశంపై సజావుగా, సమగ్రంగా చర్చ జరగకుండానే గురువారం ముగిశాయి. జనవరి 31వ తేదీన ప్రారంభమైన ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరిగాయి. అయితే ఇందులో ప్రజాసమస్యల కంటే పారిశ్రామికవేత్త అదానీ అవకతవకలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి విచారణ చేయించాలని విపక్షాలు, బ్రిటన్‌లో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అధికార పక్షం పట్టువిడుపు లేకుండా పోరాడడంతో మొత్తం సమావేశాలు వాయిదాలపర్వంలోనే నడిచాయని చెప్పొచ్చు. ముఖ్యమైన అంశాలపై తమకు మాట్లాడేఅవకాశం లభించలేదని విపక్షాలు, ఈ వాయిదాలపర్వానికి విపక్షాలే కారణమని అధికారపక్షం పరస్పర విమర్శనాస్త్రాలు సంధించుకున్నాయి. సమావేశం జరిగిన చివరి రోజు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ డిఎంకె ఎంపిలు నినాదాలతో వెల్‌లోకి దూసుకువచ్చారు. దీంతో సభను నిరవధికంగా వాయిదావేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. ఆరునిమిషాల్లోనే సభ ముగిసిపోయింది. రాజ్యసభలోనూ సమావేశాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. పార్లమెంట్ ఉభయసభలు వాయిదాపడిన తర్వాత అక్కడి నుంచి విజయ్‌చౌక్ వరకు 'తిరంగా మార్చ్' పేరుతో విపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. సంప్రదాయం ప్రకారం స్పీకర్ ఇచ్చిన తేనేటి విందుకు పలువురు విపక్షనేతలు గైర్హాజరయ్యారు. దాదాపు యాభై లక్షల కోట్ల బడ్జెట్‌తోపాటు ఎన్నో బిల్లులను ఎలాంటి చర్చకు అవకాశం లేకుండా ఆమోదముద్ర వేశారు. పార్లమెంటు జరుగుతున్న తీరుపట్ల ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. అర్థవంతమైన చర్చలకు అవకాశం లేకుండాపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అటు లోక్‌సభలో కానీ, రాజ్యసభలోకానీ ఎంతో అర్థవంతమైన, లోతైనచర్చలు జరిగేవి. గౌరవసభ్యులు కూడా ఎంతో హుందాగా ప్రవర్తించడమేకాక తాము మాట్లాడబోయే సబ్జెక్టుపై సమగ్ర అధ్యయనం చేసుకొని వచ్చి పార్లమెంటులో ప్రసంగించేవారు. 1954లో అత్యున్నతమైన ఈ సభలు 137రోజుల నుంచి 151 రోజులవరకు నిర్వహించేవారు. ఇది క్రమేపీ తగ్గుకుంటూవచ్చి 2018 నాటికి 63 రోజులకు కుదించబడింది. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభల సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత ప్రజావేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశం లేకపోవడం సమస్యలు సృష్టించుకొని దానిపై పట్టుబట్టడంతో వాయిదాలపర్వం కొనసాగడం దురదృష్టకరం. రాజ్యాంగం ప్రకారం స్పష్టమైన నిబంధనలతో ఏర్పడ్డ దేశఅత్యున్నత పార్లమెంటులో పరిస్థితి ఈవిధంగా ఉంటే శాసనసభల్లో జిల్లాపంచాయతీ, మున్సిపాలిటీలు, తదితర స్థానికసంస్థల సమావేశాల్లో ఏవిధంగా జరుగుతాయి? ఈసభల నిర్వాకంద్వారా ఎలాంటి సంకేతాలిస్తున్నారో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రోజుల తరబడి సభను వాయిదాలు వేస్తున్నారంటే అధికారంలోఉన్న నేతలు అనుకుంటే సభలు నిర్వహించలేకపోయే వారా? అనే సంశయం కలగకతప్పదు. అందుకే 'పలుకేడిది భాగవతమంటా పలికించేడివాడు రామభద్రుడట' అన్నట్లు చర్చకు రాకూడదనే వ్యూహంలో భాగంగానే అలా వ్యవహరించారనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. ఇక ప్రజాస్వామ్యంలో అత్యున్నత వేదిక లోక్‌సభకు సంబంధించి సర్వాధికారి స్పీకరే. ఏకోణంలో చూసినా అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన కుర్చీ అది. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఏదో ఒకరిద్దరు ఒకటి, రెండు సందర్భాల్లోతప్ప అందరూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించారు. సామాన్య ప్రజల్లో కూడా స్పీకర్ అంటే ఇప్పటికీ గౌరవ భావాలున్నాయి. పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టకుండా ప్రతిపక్షాన్ని అసంతృప్తికి గురిచేయకుండా స్పీకర్ నిష్పక్షపాతంగా చాకచక్యంగా హుందాగా వ్యవహరించాలి. ఇది కత్తిమీద సాములాంటిది. అందులో సందేహం లేదు. ప్రధానంగా సొంతపార్టీ ఆగ్రహానికి గురికాకుండా ప్రజాసమస్యలను సమగ్రంగా చర్చించేందుకు అవకాశంఇస్తూ ప్రజాప్రయోజనాలను కాపాడుతూ మరొకపక్క స్పీకర్ పదవికి పక్షపాతదృష్టి సోకకుండా వ్యవహరించాల్సిన అత్యంత క్లిష్టమైన బాధ్యతఅది. చెప్పినంత సులభంకాదు. దీనికి ఎంతో ఓర్పు, నేర్పు, విషయ అవగాహన అన్నింటి కంటే మించిసమయస్ఫూర్తి ఎంతోఅవసరం. ఇప్పటివరకు లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన వారందరూ ఆస్థాయిలో వ్యవహరించారని చెప్పలేం కానీ అధికశాతం ఈ పదవికి వన్నెతెచ్చారు. ప్రస్తుత స్పీకర్ ఓంబిర్లా బాధ్యతాయుతంగా సభ హుందాతనాన్ని కాపాడుతూ, నిర్వహించడంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమావేశాల నిర్వహణకు కోట్లాదిరూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నారు. ఏదిఏమైనా ఇంతపెద్దఎత్తున ప్రజాధనాన్ని ఖర్చయ్యే పార్లమెంటు సమావేశాలు సమగ్రమైన చర్చలేకుండా ముగియడం దురదృష్టకరం. పాలకులు, ప్రతిపక్షాలు ప్రజాప్రతినిధులు అనుకునేవారు ప్రజాధనానికి కాపలాదారులనే విషయం విస్మరించకూడదు. పార్లమెంటు ఉభయసభలు జరిగిన తీరు ప్రజాస్వామ్యవాదులెవరికైనా బాధ కలుగుతుంది. రాజకీయ వ్యవస్థపై విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థ పట్ల అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకే ప్రమాదకరం.

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.




శామ్యూల్ జాన్సన్

జీవన పోరాటంలో పొదుపు సగభాగం ఆక్రమిస్తుంది. సంపాదించడం కన్నా దానిని సక్రమంగా ఖర్చు చేయడమే కష్టమైన పని.



స్పర్గాన్

## ప్రజావాక్కు



### సరళమైన భాషలోనే బిల్లులు రావాలి

బిల్లుల ముసాయిదాలనుసామాన్యులు అర్థంచేసుకునేలా సరళమైన భాషలో రూపొందించాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. ప్రస్తుతం కేంద్ర న్యాయమంత్రిత్వశాఖలోని ముసాయిదా బిల్లులన్నీ దేశంలోని మేధావులు, చట్టపరమైన చతురత, పరిజ్ఞానం ఉన్నవారే అర్థం చేసుకోగలరని పేర్కొంది. ఎంపిలకు కూడా పార్లమెంటుకు సమర్పించే బిల్లులను అర్థం చేసుకొని తద్వారా అర్థవంతమైన చర్చలో పాలు పంచుకోలేకపోతున్నప్పుడు ఒక సామాన్యులు అర్థంచేసుకోవడం చాలా కష్టం. అందువల్ల ప్రతిపాదిత లక్ష్యంగురించి సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా సరళమైన భాషలో బిల్లులను రూపొందించాలి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022, ఇండియన్ టెలికమ్యూనికేషన్ బిల్లు-2022వంటి బిల్లులను ప్రభుత్వంఇటీవల తీసుకొచ్చింది. వాటిని అర్థం చేసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. శాసన విభాగం కీలకమైన ఆదేశం ఏమిటంటే కీలకమైన ప్రభుత్వ పత్రాలనుపరిశీలించడం, వివిధ మంత్రిత్వశాఖల ముసాయిదా ఆర్డినెన్స్‌లు, బిల్లులను రూపొందించడంలో సహాయపడటం, తద్వారా అవి పార్లమెంటరీ, న్యాయపరమైన పరిశీలన సమయంలో మంచిగా ఉండగలవు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీ గురించి అందరికీ తెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఆరోగ్యభారత్

ప్రభుత్వాలు ప్రజలకు కనీస వసతులుఅయిన నీరు, ఆహారం, రక్షణ కల్పించాల్సిన ప్రాథమిక హక్కు. భారత్‌లో పెరు గుతున్న జనాభాకి తగిన వైద్యసిబ్బంది, ఆరోగ్యంపై ఆరుశాతం వ్యయంకేటాయింపుతో అవయవదానంపై అవగాహనంతో అందరికీ ఆరోగ్యంసాధ్యం. యుఎన్ఒ 2030 సంవత్సరం నాటికిఅందరికీ ఆరోగ్యం అందించాలని కృషి చేస్తున్నది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభించింది.

-షేక్ మీరా, రాజమండ్రి

### పౌర స్పందనకు తిలోదకాలు!

నేటిస్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి, నిజాయితీ, న్యాయం, మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టని వారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్షసాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు, పాలొళ్ల వంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో, అబద్ధమేమిటో తెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ర్యాగింగ్ వద్దు

ర్యాగింగ్ ఘటనలు పెరుగుతున్నాయి. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలు ఉన్నా వాటి అమలు సక్రమంగా జరగడం లేదు. ర్యాగింగ్ నిరోధక చట్టం సక్రమంగా అమలు చేసి దోషులను కఠినంగా శిక్షించాలి. అభంశుభం తెలియని విద్యార్థులు ఆత్మహత్య చేసుకోకుండా కాపాడి, వారికి బంగారు భవిష్యత్తు అందించాలని ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకుఅన్ని విద్యాసంస్థల్లోనూ, విద్యార్థి సంఘాలతో కలుపుకొనిఅవగాహనసదస్సులు జరపాలి. అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘంఎన్నికలు నిర్వహించాలి. ర్యాగింగ్ వద్దని సీని యర్లు భావించాలి. జూనియర్లకు సలహాలివ్వాలి. సహాయం చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అతిథిగృహాలను ఏర్పాటు చేయాలి

పాత మండల కేంద్రాలలో అతిథిగృహాలను ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను ప్రభుత్వంగుర్తించాలి. ప్రస్తుతం ఈ అతిథిగృహాలు అరకొరగానే ఉన్నాయి. అతిథిగృహాలను నిర్మించడం వల్ల మంత్రులు, జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు వారు ఈ గృహాలలో కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, ప్రజలను కలవడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ గృహాల ఏర్పాటుకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. కేవలం నిధులను విడుదల చేయడమేకాదు గృహాల నిర్మాణ పనులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

# ప్రజా చైతన్యమే పరిష్కారం

**నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా కొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు.**

దామెర్ల సాయిబాబ

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. రాజకీయాలకు అర్థత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. ఇది రానురానుపెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారని, కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణుక్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు వ్యాపారాలు చేసేందుకు ఇష్టపడేవారు కాదు. అంతేకాదు తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు, వారిసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలకమైన మంత్రి పదవి, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకునిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉన్నారు. సర్దార్‌వల్లభాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి మహానుభావులు ఎందరో, మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య వంటివారు ముందు వరుసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతి జిడ్డు అంటకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్యకూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు ఫిర్యాదులు అందాయట. కొందరు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ నేతలు కర్నూల్‌కు వచ్చి స్థానిక నాయకుడు ఒకరిని వెంటబెట్టుకొని సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మావాడికి ఏమైనా జీతం పెరుగుతుందా అని అడిగిందట. జీతం పెరిగితే ఈ కట్టెలపొయ్యిని వదిలించుకొని బొగ్గులపొయ్యిఅయినా కొనుక్కుంటాను' అనడంతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారట. అంతటి స్థాయికాకపోయినా వావిరాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరించుకోవచ్చు. కానీ రానురాను అలాంటి నిస్వార్థపరుల సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీ, దగాలకు గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజాప్రతినిధులు వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలు చట్టంలో

### ఒక్క మాట

పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులోకానీ, ఏ కాంట్రాక్టులో కానీ, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. కానీ ఇప్పుడు జరుగుతున్నదేమిటి? నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాల్లోకి దిగిపోతున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారంలో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా, మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇదీఅదీ అని కాదు. లాభాలు అధికంగా ఉన్నవాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించినా, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వామ్యమైపోయారు. ఒకనాడు మద్యం వ్యాపారులు అంటేనే సంఘంలో ఎంతో చులకనగా ఉండేది. ఇప్పుడు పాలకులే నేరుగా మద్యం దుకాణాలు పెట్టి అమ్మిస్తున్నారు. ఇక కాంట్రాక్టుల విషయం పరిశీలిస్తే ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదో ప్రజలకు తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారం అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేసుకుంటున్నారు, ఎవరికి మద్యం వ్యాపారాలున్నాయి? కార్లు, డీలర్‌షిప్‌లు ఎవరివి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా చెప్తారు. ఈ ధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే ఈ పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న బడావ్యాపారులు సైతం వీరితో పోటీపడలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రాజకీయ నాయకుల అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఒకవేళ అధికారంలో ఉన్న వారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుని వ్యాపారాలు కొనసాగించుకొంటే, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైతే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఆ ఒత్తిడులు, వేధింపులు తట్టుకోలేక కొందరు తమవ్యాపారాలకే మంగళం పాడుకుంటున్నారు. కొందరు కాంట్రాక్టర్లకైతే ఏళ్ల తరబడి బిల్లులు రావు. మరెన్నో ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తున్నది. కొందరు సంపన్నులు భారతదేశ పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ ఏదో వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా దాదాపు ఆరులక్షల డెబ్బైఆరువేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఆ మధ్య పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. అయితే డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన వ్యవహారశైలితో అక్కడ కూడా పరిస్థితులు వికటించడంతో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ రాకతో పుంజుకుంటున్నది. రెండూ దేశాల్లో ఏకకాలంలో పౌరసత్వం కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా రాజకీయాలు పతనావస్థకుచేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగాకొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు. ●

# సమాజాభివృద్ధిలో సామాజిక శాస్త్రాలు కీలకం

రావుశ్రీ

ఈ రోజు మనం చూస్తున్న, నివసిస్తున్న ఈ నవ నాగరికత ప్రపంచం ఇలా ఉండటానికి కారణం అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలు. తద్వారా నాగరికత రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతూ అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఒక దేశం ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి సాధించాలంటే సామాజిక శాస్త్రాలు, చరిత్ర, పౌరశాస్త్రం, రాజనీతి, ఆర్థిక, తత్వ, కళ, న్యాయ శాస్త్రాలు తప్పకుండా అధ్యయనం చేయాలి. చరిత్ర తెలుసుకోవడం ద్వారానే భవిష్యత్తును రూపుదిద్దుకోగలం. గతంలో జరిగిన మంచి, చెడు సంఘటనలు తెలుసుకోవడం ద్వారా వర్తమాన, భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరు. మానవ పరిణామ క్రమం, ప్రపంచ యుద్ధాలు, అనేక అనారోగ్య మహమ్మారులు, పాలకుల విధానాలు, రాజకీయ, ఆర్థిక విధానాలు, వ్యాపారాలు, మార్కెట్లు, మత విశ్వాసాలు నమ్మకాలు, కొత్త ఆవిష్కరణలు, నిర్మాణాలు వంటివి తెలుసుకోవడం ద్వారానే ప్రస్తుత కాలంలో ప్రతీఒక్కరూ తమబాధ్యత, హక్కుల దిశానిర్దేశనం చేసుకుంటూ ప్రస్తుతం ఉన్న అసమానతలు, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ ముందుకు సాగుతూ మరింత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మించుకుని సమానత్వంతో శాంతియుతంగా జీవించడానికి తోడ్పడతాడు. అయితే ఇటీవల కాలంలో చాలా మంది తల్లిదండ్రులు సామాజిక శాస్త్రాలు చదవడానికి తమ పిల్లలకు అవకాశం ఇవ్వడం లేదు. త్వరితగతిన చదువు పూర్తి చేసుకుని, లక్షల డబ్బులు ప్యాకేజీలు చేతికివచ్చే చదువులకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రస్తుతం సమాజంలో అనేక అసమానతలకు కారణం అవుతుంది. చదువు అంటే కేవలం డబ్బు సంపాదించడమే అనేధోరణి అందరిలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. దీంతో సమాజంలో అందరం బాగుండాలి, అందులో నేను ఉండాలి అనే భావన మటుమాయం అవుతుంది. చివరికితనను కన్న తల్లిదండ్రులను సైతం చివరిదశలో చూసే పరిస్థితి కనపడటం లేదు. వృద్ధాశ్రమాలే శరణ్యం అవుతున్నాయి. ముక్కు పచ్చలారని మూడేళ్ల వయసులోనే కుటుంబ సభ్యులకు దూరంగా చదువు పేరుతో హాస్టల్లో చేరిపించుటచే పిల్లలకు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మధ్య ఆత్మీయ అనురాగాలు దూరం అవడంతో పెద్ద అయిన తర్వాత కూడా తమ తల్లిదండ్రుల కోసం పరితపించే పరిస్థితి కనడటం లేదు. అంతా డబ్బు సంపాదించడం, ఆస్తులు కూడబెట్టడమే. దీని అంతటికీ కారణం సామాజికశాస్త్రాల్లో కనీస అవగాహన లేకపోవడం. ఒక దేశాధినేత సరిగా పాలించడం లేదు అంటే మనం సింపుల్‌గా హిట్లర్‌తో పోలుస్తాం. హిట్లర్ చరిత్ర అలా మారడానికి కారణం, ప్రపంచ యుద్ధాలకు కారణం, ఫలితాలు వంటివి పూర్తిగా అవగాహన చేసుకోవాలి అంటే చరిత్రచదవాలి. ఈఫిల్‌టవర్, తాజ్‌మహల్ వంటివి నిర్మాణాలు, ప్రపంచ భౌగోళిక స్వరూపాలు, వివిధ దేశాల స్వాతంత్ర్య సమరాలు, వాతావరణాలు, భాషలు, మతాలు, ఖగోళ విజ్ఞానం, పరిపాలన, మానవ హక్కులు, బాధ్యతలు, వివిధ అంతర్జాతీయ సంస్థలు, విధులు, విదేశాంగా విధానాలు, ఉగ్రవాదం, మతతత్వం, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాలు మానవ సంబంధాలు వంటివి తెలుసుకోవాలంటే సామాజిక శాస్త్రాలు అధ్యయనం చేయాలి. లేకపోతే భవిష్యత్తులో మహాత్మాగాంధీ, నెల్సన్ మండేలా, అబ్రహాం లింకన్, అంబేద్కర్ వంటివారు ఎవరు అని అడిగే పరిస్థితి ఏర్పడుతుంది. కనీస కుటుంబ సామాజిక బాధ్యతలు నేర్పకపోవడంవల్లనే కరోనా సమయంలో సొంత కుటుంబ సభ్యులే అనేకమంది తమ సభ్యులను దూరంగా ఉంచడం జరిగింది. మానవ సంబంధాలను మట్టిలోకలిపారు. ప్రపంచాన్ని కుదిపివేసిన జాతి వివక్షత, నేటికీ మనదేశంలో కొనసాగుతున్న కుల, మత, లింగ, వివక్షత గూర్చి పూర్తి విషయాలు అవగాహన కోసం, శరణార్థులు, వలసలు వంటి అంశాలు అవగాహనకోసం సామాజికశాస్త్రాలు చదవాలి. మనదేశస్వాతంత్ర్య సమర పోరాటం, మనదేశంలో, మన రాష్ట్రాల్లో ప్రస్తుత పరిపాలన, ప్రభుత్వ విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, పౌరహక్కులు, ప్రజాస్వామ్యవిలువలు, ప్రజాపోరాటాలు, నిరసనలు విశ్లేషణ చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవడానికి అవకాశం ఉంటుంది. ●

# ఆల్మట్టి-పెన్నా అనుసంధానమేమైంది?

వి.శంకరయ్య

గోదావరి కావేరి అనుసంధానం ప్రతిపాదన చేసిన సందర్భంలో తొలిదైన మహానది గోదావరి అనుసంధానం ముందుగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసినప్పుడు నిత్యక్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ దాహార్తి తీర్చే తొమ్మిది అనుసంధానాల్లో అయిదవదైన ఆల్మట్టి పెన్నా అనుసంధానం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడగడం లేదు? మహానది, గోదావరి అనుసంధానం పక్కన పెట్టినట్లు ఆల్మట్టి, పెన్నా అనుసంధానాన్ని అందరూ కలిసి అటకెక్కించారు. దక్షిణాదిలో నదుల అనుసంధానం గురించి చర్చలు సాగుతున్న ఈ దశలో ఆల్మట్టి, పెన్నా అనుసంధాన ప్రతిపాదన ఒకటి ఉందని దాన్ని గురించి డిమాండ్ చేయాలనే ఆలోచన సీమవాసుల్లో కూడా లేదు. పైగా రాష్ట్రంలోనే అంతర్గత నదుల అనుసంధానం జరిగితే గోదావరి మిగులు జలాలు దాదాపు 300 టియంసిలు మెట్టప్రాంతాలకు వాడుకొనే అవకాశం వదలిపెట్టి పోలవరంనుండి గోదావరి కావేరి అనుసంధానం చేయమనిరాష్ట్ర ప్రభుత్వం ఎలా కోరుతుంది? దేశంలో వివిధ నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త సంస్థను నెలకొల్పబోతోంది. కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న జాతీయ జల అభివృద్ధి సంస్థస్థానంలో నేషనల్ ఇంటర్ లింకింగ్ ఆఫ్‌రివర్స్ ఆథారిటీ అనే సంస్థను నెలకొల్పనున్నారు. నదుల అనుసంధానాలకు వివిధ రాష్ట్రాలు అంగీకరించితే పథకాల అంచనా వ్యయంలో 90 శాతం నిధులు కేంద్రం భరిస్తుందట సంబంధిత రాష్ట్రాలు 10శాతం మాత్రమే భరించాలి. మోడీ ప్రధాని పదవి చేపట్టినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేసేందుకు గోదావరి కావేరి అనుసంధానం తెరమీదకు తెచ్చారు. వివిధ దశల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుపడ్డారు కాబట్టి సరిపోయింది. లేకుంటే పరిస్థితి వేరుగా ఉండేది. జాతీయ జల అభివృద్ధి సంస్థ 1989లో ప్రతిపాదించిన పలు అనుసంధానాల్లో మహానది, కావేరి అనుసంధానం ఒకటి. 1989లో ప్రతిపాదించబడిన ఇందులో తొమ్మిది అనుసంధానాలున్నాయి. అప్పట్లో ఒడిశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయి. మొత్తం ప్రతిపాదన దస్త్రాలకే పరిమితమైనది. కేంద్రంలో బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఒడిశా ముఖ్యమంత్రి ఏమాత్రం అంగీకరించకపోవడంతో మహానది గోదావరి అనుసంధానంతోపాటు ఆల్మట్టి, పెన్నా అనుసంధానం పక్కన పెట్టిగోదావరి కావేరి అనుసంధానం అమలుకు మాత్రం అహర్నిశలు పట్టువదలని విక్రమార్కుడుగా కేంద్రం వ్యవహరిస్తోంది. వీటిలో అయిదవ అనుధానం కృష్ణ(ఆల్మట్టి)పెన్నా అనుసంధానం అమలుకు పూనుకుంటే కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు నీళ్లు అందుతాయి. తొలి రోజుల్లో మహానది గోదావరి అనుసంధానం జరిగిన తర్వాతనే గోదావరి కావేరి అనుసంధానం గురించి మాట్లాడమని మొండికేసిన తెలంగాణ ఇటీవల స్వరం మార్చింది. గోదావరి



నదిలో తమ వాటా 967టియంసిల నికర జలాలను మినహాయించి మిగిలిన నీరు వుంటే తీసుకోవచ్చని చెబుతూ ఆ మేరకు తాము గోదావరిపై పంపిన డిపిఆర్‌ల ఆమోదం షరతుగా పెట్టింది. ఇందుకు కేంద్ర జలశక్తిశాఖ సలహాదారు నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ తలూపినట్లు వార్తలు వచ్చాయి. గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నికర జలాల్లో ఎవరి వాటా ఎంతో రెండు తెలుగు రాష్ట్రాలు వేర్వేరు గణాంకాలు చెబుతున్నాయి. అసలు గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జలసంఘం చెబుతోంది. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టువదలడం లేదు. తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గోదావరిలో మిగులు జలాలు లేవంటూ పాటపడి అంతిమంగా పోలవరం నుండి కావేరి అనుసంధానం అమలు చేయమని ఇటీవల జరిగిన సమావేశంలో ప్రతిపాదించడమంటే రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాల ప్రజల గొంతుకోసేందుకు సిద్ధమైనట్లే. కర్ణాటకలో తమ ప్రభుత్వం ఉన్నందున ఆల్మట్టి, పెన్నా అనుసంధానం గురించి ప్రస్తావన కేంద్రం తీసుకురాకపోవడం లేదు. గోదావరి మిగులు జలాలను అంతర్గత నదుల అనుసంధానం ద్వారా మెట్ట ప్రాంతమైన రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తీసుకెళ్లేందుకు నిధులులేవు. కాబట్టి ఈ ప్రతిపాదన చేసినట్లుంది. దాదాపు 300 టియంసిలు అంతర్గతంగా వినియోగించుకొనే అవకాశం పక్కన పెట్టి కేవలం 80 టియంసిలు కేంద్రం వదలిపెట్టే భిక్షకు సిద్ధమైనదంటే ఏమని భావించాలి? నికర జలాలు ఉంటేనే కేంద్ర జలసంఘం నుండి ఆమోదం లభిస్తుంది. పోలవరం వద్ద నికర జలాలు లేవు. అందుకే ఛత్తీస్‌గఢ్ వాడుకోని 140 టియంసిలను చూపెట్టి ఆమోదం పొంది ఇచ్ఛంపల్లి నుండి వాటితోపాటు గోదావరి మిగులు జలాలు కూడా తరలించే యత్నాలను కేంద్రం ముమ్మరం చేస్తోంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తమ వాటా నీళ్ల ఇవ్వమని తెగేసి చెప్పింది. దేశంలో ఎచ్చటైనా నదుల అనుసంధానం జరగాలంటే ఆ నదీలోయప్రాంత అవసరాలు పూర్తిగా తీరాలి. పైగా తత్సంబంధిత రాష్ట్రాల అంతర్గత అవసరాలు తీరిన తర్వాతనే ఇతర నదీ లోయ ప్రాంతాలకు తరలించాలి. ఈ సహజ సూత్రం కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశంలో నదీజలాల వినియోగం రాజ్యాంగపరంగా రాష్ట్రాల పరిధిలోని అంశం. అయితే కేంద్రప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో తలదూర్చి అనుకూలంగా మలుచుకొనేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. దేశంలో పలు రాష్ట్రాలు కొత్తగా అవతరించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న అంతర్ రాష్ట్ర జలవివాదం మరెక్కడా లేదు. ఈ కాష్టం రగులుతూ ఉండాలనే కేంద్ర ప్రభుత్వం కోరుకొంటోంది. పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో రెండు తెలుగు రాష్ట్రాలు వ్యవహరించి ఉంటే కేంద్రం చేతికి జుట్టు ఇచ్చేవారు కాదు. వాస్తవంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు పరిష్కారం కాకపోవడానికి కెసిఆర్ సెంటిమెంట్ రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి నిధుల లేమితో అటు దక్షిణ తెలంగాణ ఇటు రాయలసీమ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ●

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

# ముంబయిలో అక్రమ స్టుడియో నిర్మాణాలు కూల్చివేత



**ముంబయి, ఏప్రిల్ 7:** ముంబయి మహానగరంలోని మలద్‌ప్రాంతంలో చట్టవిరుద్ధంగా అక్రమంగా నిర్మించిన చిత్రనిర్మాణ స్టుడియోలను బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు ఉపక్రమించారు. మహావికాస్ అఘాడి ప్రభుత్వంలో వీటన్నింటినీ అక్రమంగా నిబంధనలు ఉల్లంఘించి నిర్మించారని బిజెపి నేత కిరీట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్‌జిటి ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా ఇపుడు బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఎంవిఏ ప్రభుత్వ హయాంలో వీటన్నింటినీ అక్రమపత్రాలను చూపించి బోగస్ డాక్యుమెంట్ల సాయంతోనే నిర్మించారని, మహారాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నిబంధనలు కూడా ఉల్లంఘించారని కిరీట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్‌జిటి పశ్చిమజోన్ బెంచ్ గురువారం ఈ నిర్మాణాలపై ఉన్న స్టే ఉత్తర్వులను రద్దుచేసింది. మధ్ ద్వీపప్రాంతంలో ఉన్న ఐదు స్టుడియోలను కూల్చివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. అయితే స్టుడియో ఆపరేటర్లు దాఖలుచేసిన పిటిషన్‌ను ఎన్‌జిటి బెంచ్ కొట్టివేసింది. బిఎంసి కమిషనర్ ఇక్బాల్ చాహల్‌కు ఈ అక్రమనిర్మాణాలన్నీ తెలుసునని, ఇదో పెద్ద కుంభకోణం అని అయినా కూడా చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానానికి వెళ్లి బిఎంసిని సైతం ప్రశ్నించామని, అక్రమ నిర్మాణాలను ఎలా అనుమతించారని కోరినా సమాధానం లేదని అంతేకాకుండా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రులను ఈ కుంభకోణంపై దర్యాప్తుచేయాలనికూడా కోరినట్లు కిరీట్‌సోమయ్య తెలిపారు. ఈ ఐదు స్టుడియోలకు తాత్కాలిక అనుమతులు ఇచ్చారని, శాశ్వతప్రాతిపదికన నిర్మాణాలకు ఇవ్వలేదన్నారు. ఈప్రాంతంలో భారీ నిర్మాణాలు చేసారని, పెద్ద ఎత్తున సిమెంట్, స్టీల్ వినియోగించికాంక్రీటుతోనే నిర్మాణాలుచేసినట్లు ఆరోపించారు.

# ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదు

## యుపిలో కేంద్ర మంత్రి అమిత్ షా



**కౌశాంబి(యుపి), ఏప్రిల్ 7:** పార్లమెంటును సజావుగా సాగనీయకుండా నిరసనలు, నినాదాలతో స్తంభింపచేస్తున్న ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హతవేటు ఆనాడు యుపిఏ హయాంలో తెచ్చిన చట్టానికి అనుగుణంగానే ప్రభుత్వం చేసిందని కక్షతోను, కుట్రలతోకానీ చేయలేదన్నారు. కౌశాంబి మహోత్సవ్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగసభలో మోడీ మాట్లాడుతూ 2024లో కూడా దేశప్రజలు నరేంద్రమోడీని ఎన్నుకునేందుకు సిద్ధం అయ్యారని, ప్రతిపక్షాల ఆటలు ఇక సాగవని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి అవిరళ కృషిచేస్తున్న ప్రధానిమోడీ ప్రభుత్వానికే ప్రజలు మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ అనర్హతవేటు సాకుగా తీసుకుని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సభా కార్యకలాపాలు సాగనీయకుండా రాద్ధాంతం చేసాయని, దేశప్రజలు ఎన్నటికీ ప్రతిపక్షాలను క్షమించరని అమిత్‌షాపేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో లేదని, కులతత్వం, వంశపారంపర్య రాజకీయాలవల్లనే ప్రమాదం పొంచి ఉందని షా అన్నారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్‌ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాఠక్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్రచౌదరిలు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీని గతనెల 24వ తేదీ లోక్‌సభసభ్యునిగా అనర్హతవేటు వేసిన సంగతి తెలిసిందే. సూరత్‌కోర్టు ఆయనకు ఇక పరువునష్టంకేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించిన 24 గంటలకే ఆయనపై అనర్హత వేటు వేసారు. ఈ చర్యను కాంగ్రెస్‌పార్టీ కక్షపూరిత రాజకీయంగా అభివర్ణిస్తూ న్యాయపరంగాను, రాజకీయంగా కూడా పోరాడతామని హెచ్చరించింది. బిజెపి ఎమ్మెల్యేపూర్ణేష్‌మోడీ దాఖలు చేసినపిటిషన్ ఆధారంగా విచారించిన సూరత్‌కోర్టు రాహుల్‌కు రెండేళ్లజైలుశిక్ష విధించింది. ఈతీర్పుతో రాహుల్ ఎనిమిదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీచేసే దుకు అర్హతనుసైతం కోల్పోతారు. శిక్ష విధించిన న్యాయమూర్తి రాహుల్‌కు 30 రోజులు అప్పీలుకు అనుమతించి బెయిలునుకూడా మంజూరుచేసింది. అయితే సెషన్స్‌కోర్టులో రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. విచారణ పూర్తయ్యేంతవరకూ ఈ ఉత్త ర్వులు అమలులో ఉంటాయని సెషన్స్‌కోర్టు ఆదేశాలు జారీచేసింది.

## బీహార్ రాజకీయాల్లో సంచలనం..

# ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టిన ప్రశాంత్ కిషోర్ పార్టీ



**పాట్నా, ఏప్రిల్ 7:** బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టింది. బీహార్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. గత యేడాది జన్ సూరజ్ పార్టీని స్థాపించిన ప్రశాంత్ కిషోర్, అక్టోబరు 2న ఆయన జన్ సూరాజ్ యాత్రకు శ్రీకారం చుట్టడం విదితమే. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జన్ సూరాజ్ పార్టీ అభ్యర్థి అఫాక్ అహ్మద్ విజయం సాధించారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో సాధించిన తొలి విజయం ఇదే కావడం విశేషం. ఈ విజయంతో బీహార్ శాసనమండలిలో ప్రశాంత్ కిషోర్ పార్టీకి ప్రాతినిధ్యం దక్కినట్లయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని ఐదు జిల్లా ఓటర్లు ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రశాంత్ కిషోర్ పాదయాత్ర చేపట్టినప్పటి నుంచే అఫాక్ అహ్మద్ ఆ పార్టీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఎమ్మెల్సీగా విజయం సాధించడం జన్ సూరాజ్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. తన యాత్ర సమయంలోనే ఉపాధ్యాయులతో రెండుసార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన ప్రశాంత్ కిషోర్, తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జెడియు, ఆర్జెడి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగట్ బంధన్ కూటమి అభ్యర్థి ఆనంద్ పుష్కర్‌పై 1500 ఓట్ల మెజార్టీతో అఫాక్ అహ్మద్ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి ధర్మేంద్ర కుమార్ కేవలం 455 ఓట్లతో ఐదో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో జన్ సూరాజ్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం బీహార్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రశాంత్ కిషోర్ పార్టీ మరింత బలోపేతమై, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన మద్దతుదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ బిజెపికి బీ టీమ్‌గా బీహార్ సిఎం నితీశ్ కుమార్, జెడియు నేతలు పదేపదే ఆరోపణలు చేయగా, ప్రశాంత్ కిషోర్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చారు.

# కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** కాంగ్రెస్‌పార్టీలో ఉన్నతపదవులు పొంది, ముఖ్యమంత్రులుగా పనిచేసి తర్వాత బిజెపిలో చేరిన నాయకులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తాజాగా భారతీయ జనతాపార్టీలోచేరిపోయారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. యుపిఎ హయాంలో కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రాష్ట్రవిభజన అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న కిరణ్‌కుమార్ గతనెల 12వ తేదీన కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. జైసమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటుచేసినా 2014 ఎన్నికల్లో కలిసిరాలేదు. తర్వాత మళ్లీ 2018లో కాంగ్రెస్‌పార్టీలోచేరారు. అలాగే గత ఏడాది సెప్టెంబరులో పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ బిజెపిలో చేరారు. ఆయన స్థాపించిన సొంతపార్టీ పంజాబ్‌లోక్‌కాంగ్రెస్‌ను బిజెపిలో విలీనంచేసారు. 2021 నవంబరులోనే కాంగ్రెస్‌పార్టీనుంచి వేరుపడిన కెప్టెన్ తన సొంతపార్టీని ఏర్పాటుచేసారు. అప్పటి పిసిసి అధ్యక్షుడు నవ్‌జ్యోత్‌సిద్దుతో తలెత్తిన పార్టీ వివాదాలనేపథ్యంలో ఆయన పార్టీకి రాజీనామాచేసారు. అలాగే 2017లో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కర్ణాటక సీనియర్‌నేత ఎస్‌ఎం కృష్ణ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి న్యూఢిల్లీలో భారతీయ జనతాపార్టీలోచేరారు. కర్ణాటక సిఎంగా ఆయన 1999, 2004 మేనెలల్లోపనిచేసారు. మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2009మేనుంచి అక్టోబరు 2012 వరకూ ఆయన విదేశాంగమంత్రిగా యుపిఎ హయాంలోపనిచేసారు. అదేవిధంగా గోవా మాజీ ముఖ్యమంత్రి దిగంబర్‌కామత్ కూడా గత ఏడాది సెప్టెంబరులో రెండోసారి బిజెపిలో చేరారు. అంతకుముందు 1994లో కాంగ్రెస్‌ను వీడి ఒకసారి బిజెపిలోచేరారు. మళ్లీ ఆయన కాంగ్రెస్‌లోకి 2005లో చేరారు. మనోహర్‌పారిక్కర్‌ప్రభుత్వాన్ని కూలదోయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కామత్ గోవాకు 2007నుంచి 2012వరకూ ముఖ్యమంత్రిగాపనిచేసారు. అలాగే ఉత్తరాఖండ్ మాజీ సిఎం విజయ్‌బహుగుణ 2016మేనెలలో బిజెపిలో చేరారు. 2014 జనవరిలోనే విజయ్‌బహుగుణ కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. 2012 మార్చినుంచి జనవరి 2014వరకూ ఆయన ఉత్తరాఖండ్‌ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఇక 2017 జనవరిలో నారాయణ్‌దత్ తివారి కూడా రాజీనామాచేసి ఆయన కుమారుడు రోహిత్‌శేఖర్‌లతోకలిసి బిజెపిలోచేరారు. ఆయన సుదీర్ఘకాలంపాటు యుపి ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఎన్‌డి తివారి ఉత్తరాఖండ్‌కు మూడో ముఖ్యమంత్రిగా కొనసాగారు. 2002నుంచి 2007వరకూ ఒకసారి, ఉత్తరప్రదేశ్‌కు 1976నుంచి 1989 వరకూ మూడుసార్లు ఆయన సిఎంగా పనిచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2007నుంచి 2009వరకూ గవర్నర్‌గాకూడాపనిచేసారు. అలాగే 2016 డిసెంబరులో ఈశాన్యరాష్ట్రగం అరుణాచల్‌ప్రదేశ్ పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం పెమా ఖండు బిజెపిలో తన 32 మంది ఎమ్మెల్యేలతోకలిసి చేరారు. 2016నుంచి పెమాఖండు ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆనాడు కాంగ్రెస్‌పార్టీ అధీనంలో ఉన్న ఖండు మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరితోనూ కలిసి పిపిఎను 2016 సెప్టెంబరులో బిజెపిలో విలీనంచేసారు. ఖండూను ముఖ్యమంత్రిగానే కొనసాగించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6049, మృతులు 13 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,45,104

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6049 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,45,104 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,85,858 మంది కోలుకోగా 28,303 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,47,673కి చేరగా,79,95,232 మంది వరకు కోలుకున్నారు.1,48,454మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,44,402కి చేరింది.అందులో 67,63,336మంది కోలుకున్నారు.71,644మంది మర ణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,984కి చేరింది.అందులో 40,37,138 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,98,017కి చేరింది. అందులో 35,58,601 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 50 శాతం పూర్తయిన రామాలయ నిర్మాణం

## ఈ యేడాది చివరికల్లా అయోధ్య ఆలయం రెడీ!



**అయోధ్య, ఏప్రిల్ 7:** ఉత్తర్యప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామ మందిర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయి. నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. 2023 చివరికల్లా రామమందిర నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. గర్భగుడిలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత 2024 జనవరిలో మకర సంక్రాంతి తర్వాత అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతించనున్నట్లు ఇప్పటికే ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ ఆలయంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించే రామ్‌లల్లా విగ్రహం 51 అంగుళాలు ఉంటుంది. వాస్తును పరిగణనలోకి తీసుకొని రామ మందిరం పరిసరాల విస్తీర్ణాన్ని 67 ఎకరాల నుంచి 110 ఎకరాలకు పెంచినట్లు ఆలయ ట్రస్టు వర్గాలు తెలిపాయి. రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. గోడల నిర్మాణంలో స్టీల్‌కు బదులు రాగిని వినియోగించనున్నారు. తుప్పు పట్టకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతీయ సంస్కృతిని తెలియజేసే చిత్రాలతో కూడిన కుడ్యాలను రామమందిరంలో నిర్మిస్తున్నారు. అందుకోసం ఢిల్లీలోని ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్‌తోపాటు మత పెద్దలు, కళా నిపుణుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయంతోపాటు మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్స్ పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని తెలి

# సుధామూర్తిని విష్ చేసిన యుకె ప్రధాని సునాక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** రచయిత్రి, విద్యావేత్త, వితరణశీలిగా దేశప్రజలకు సుపరిచితులైన సుధామూర్తి రెండు రోజుల క్రితం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నుంచి పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఆమె ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులైన నారాయణ మూర్తి సతీమణి. ఆమె సాధించిన ఈ ఘనతపై బ్రిటన్ ప్రధాని, అల్లుడు రిషి సునాక్ స్పందించారు. సుధామూర్తి కుమార్తె అక్షతామూర్తి తన తల్లి సుధామూర్తికి దక్కిన గౌరవంపై గర్వపడ్డారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రాంలో పోస్టు పెట్టారు. రాష్ట్రపతి నుంచి మా అమ్మ పద్మభూషణ్‌ను అందుకుంటున్న క్షణాలను చూసి ఎంతో గర్వపడ్డాను. సమాజం కోసం ఆమె సేవకు ఈ పురస్కారాన్ని పొందారు. ఆమె జీవితం నాకొక ఉదాహరణ. గుర్తింపు కోసం ఆమె ఎప్పుడూ ఎదురుచూడరు. కానీ ఇప్పుడు ఆమె పొందిన గుర్తింపు గొప్ప అనుభూతినిచ్చింది అంటూ అక్షత చేసినపోస్టుపై రిషి సునాక్ స్పందించారు. గర్వించదగ్గ రోజు అంటూ వ్యాఖ్యను జోడించారు. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన సుధామూర్తి పలు అనాథాశ్రమాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు.

# ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా రహస్య ప్లాన్ లీక్!



**మాస్కో, ఏప్రిల్ 7:** వేసవిలో రష్యాను ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఎటువంటి సాయం చేయాలో క్షుణ్ణంగా సిద్ధం చేసిన ప్రణాళిక లీకైంది. ఇది ఇంటర్నెట్‌లో దర్శనమిస్తోంది. ఈ భద్రతా వైఫల్యాన్ని తాము పరిశీలిస్తున్నామని పెంటగాన్ వెల్లడించింది. మాకు ఆ సోషల్ మీడియా పోస్టుల విషయం తెలుసు. ఈ విషయాన్ని మా శాఖ విశ్లేషిస్తోంది అని పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనా సింగ్ వివరణ ఇచ్చారు. అమెరికా–నాటో వ్యూహ పత్రం ట్విట్టర్, టెలిగ్రామ్‌ల్లో దర్శనమిస్తోంది. దీనిలో ఛార్టులు, ఆయుధ డెలివరీల వివరాలు, బెటాలియన్ బలాలు, ఇతర సున్నితమైన సమాచారం ఉంది. ఈ పత్రం కనీసం 5 వారాల కిందటిదిగా తెలుస్తోంది. దీనిలో ఏప్రిల్ 1 తేదీ వరకు ప్లానింగ్ క్షుణ్ణంగా ఉంది. 12 ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వివరాలు కూడా ఉన్నాయి. వీటిల్లో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా–నాటో శిక్షణ ఇచ్చాయి. ఉక్రెయిన్‌కు 250 ట్యాంకులు, 350 మోటరైజ్డ్ బ్రిగేడ్లు అవసరమని గుర్తించారు. లీకైన పత్రాల్లో ఒక టాప్ సీక్రెట్ డాక్యుమెంట్ కూడా ఉంది. ఇది రష్యా అనుకూల ప్రభుత్వ ఛానల్స్‌లో తిరుగుతోంది. దీంతో పాటు ఉక్రెయిన్ ఆధీనంలోని ప్రాంతాల్లో మందుగుండు ఖర్చును కూడా ఈ పత్రాల్లో వెల్లడించారు. వీటిల్లో హిమార్స్ రాకెట్ వ్యవస్థల ఖర్చు కూడా ఉంది. ఈ పత్రాలను కొందరు పశ్చిమ దేశాల నిపుణులు కొట్టిపారేస్తున్నారు. వీటిల్లో ఉక్రెయిన్ బలగాల నష్టాలను ఎక్కువగా, రష్యా బలగాల నష్టాలను తక్కువగా చూపుతున్నారని పేర్కొన్నారు.

# కోకోదీవుల్లోచైనా సాయంతో మైన్మార్ స్పైపోస్టు'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మైన్మార్ భారత్ సరిహద్దుల్లోని బంగాళా ఖాతంలోని ఒక చిన్న ద్వీపంలో చైనా మద్దతుతో మైన్మార్ నిఘా పోస్టుఏర్పాటుచేయడంపై భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. మైన్మార్ దేశ ప్రతినిధులకు భారత్ ఈ శాటిలైట్ చిత్రాలను కూడా పంపించి తమ అభ్యంతరాలను వ్యక్తంచేసారు. హిందూమహాసముద్రంలో కోకో ద్వీపాల్లో ఈ పోస్టు నిర్మాణానికి చైనా సహకారం అందిస్తోందని ఆదేశప్రతనిధులు చెప్పారు. అంతేకాకుండా అక్కడే ఒక ఎయిర్‌స్ట్రిప్‌నుకూడా నిర్మాణంచేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. మైన్మార్ మిలిటరీ ప్రభుత్వం చైనా ప్రమేయం లేదని, భారత్ ఆందోళన చెందాల్సిన పనిలేదని కొట్టివేసింది. అయితే ఈ శాటిలైట్ నిఘా వ్యవస్థ నిర్మాణంపూర్తయితే చైనా మొత్తం నావికా స్థావరాలను పర్యవేక్షించుకునేందుకు వీలువుతంది. అంతేకాకుండా పరీక్షలప్రాంతాలనుంచి ప్రయోగించే క్షిపణులను కూడా కనిపెట్టే సౌలభ్యం ఏర్పడుతుందని తూర్పుకోస్తా తీరప్రాంతానికి ముప్పు ఎక్కువ ఉంటుందని భారత్ హెచ్చరించింది. మైన్మార్ ప్రభుత్వ పాలనా మండలి ప్రతినిధి మేజర్‌జనరల్ జామన్తిఉన్ మాట్లాడుతూ చైనా ఈ కోకోద్వీపాల్లో నిఘాపోస్టు నిర్మిస్తుందన్నది అబద్ధమని అన్నారు. ఈ అంశం అటుభారత్; మైన్మార్ లేదా చైనా అదికారులముందుకూడా ప్రస్తావనకు రాలేదన్నారు. విదేశీ దళాలకు మైన్మార్ ఎప్పటికీ అవకాశం ఇవ్వబోదని అన్నారు. మైన్మార్, భారత్ దేశాలు అనేక స్థాయిల్లో ఇప్పటికే చర్చలుజరిపాయన్నారు. మైన్మార్ సెక్యూరిటీ దళాలు ఇప్పటికే అక్క మొహరించి ఉన్నాయని, మైన్మార్‌కోసం మాత్రమే వారు రక్షణ చర్యలుచేపట్టారన్నారు. భారత విదేశాంగప్రతినిధి అరిందమ్‌బాగ్చి మాట్లాడుతూ ఈ ద్వీపంలో చైనా శాటిలైట్‌పోస్టు నిర్మాణంపై భారత్ తగిన చర్యలుచేపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరంతరాయంగా పరిస్థితులను సమీక్షిస్తోందని ఆయన అన్నారు. మైన్మార్‌లోని చైనా రాయబారి చెన్‌హాయ్ వీటిపై స్పందించలేదు. చైనా విదేశాంగకూడా ఇందుకు సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. భారత్‌చైనాలమధ్య మిలిటరీ ఉద్రిక్తతలు 2020నుంచి పెరిగిన సంగతి తెలిసిందే. హిమాలయ సరిహద్దుల్లో రెండుదేశాల మిలిటరీ దళాలమధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా పలు చైనా లోన్‌యాప్‌లనుకూడా భారత్ రద్దుచేసింది. విదేశీ ఇన్వెస్టర్లు యాప్‌లరూపంలో భారత్ పెట్టుబడిదారులను దోచుకుంటున్నట్లు తెలిపారు. 1990నుంచే మైన్మార్ చైనా నిఘా వ్యవస్థలను ఆర్చిపెలాగో తీరం వద్ద ఆమోదించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచే భారత్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తోంది. లండన్ కేంద్రంగాపనిచేస్తున్న రీసెర్చి గ్రూప్ ఛాతమ్‌హౌస్ ఇందుకు సంబంధించి మైన్మార్ కోకో ద్వీపాలను మిలిటరీకరణచేస్తోందని, నదీజలాల ఉపరితలాలపై నిఘా వ్యవస్థను కొనసాగించేందుకు ఇక్కడ మిలిటరీని మొహరింప చేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఆ ద్వీపాల్లో చైనా దేశస్థులు ఎవ్వరూ శాశ్వత నివాసంతో లేరన్నారు. 2021నుంచి మైన్మార్ మిలిటరీ జనరల్స్ చైనాపై ఎక్కువ ఆధారపడుతున్నారని, అమెరికా,యూరోప్ దేశాలు ఆంక్షలు విధించిననేపథ్యంలో ఇపుడు మైన్మార్ చైనాకు చేరువ అవుతోందని చెపుతున్నారు. మైన్మార్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలుస్తోంది.ఓడరేవులు, ఇంధనపైపులైన్లలో ఎక్కువ పెట్టుబడులుపెట్టింది. ఆగ్నేయాసియా దేశంనుంచి మలక్కాసంధిని బైపాస్‌చేసుకుని వెళ్లేవిధంగా ప్రాజెక్టులుచేపడుతోంది. కోకో ద్వీపాలకు 60 కిలోమీటర్ల లోపే భారత్‌కు అండమాన్‌న ఇకోబార్ దీవుల్లో మిలిటరీ కేంద్రం ఉంది. ఏది ఏమైనా కోకోదీవుల్లో చైనాసాయంతో స్పైపోస్టు ఏర్పాటు భారత్‌కు ఎప్పటికీ ముప్పుగానే పరిణమిస్తుందని భారత్ విదేశాంగశాఖ ఆదేశ మిలిటరీప్రభుత్వానికి స్పష్టంచేసింది.

# 'మోడీ మాటలకు గుండె తరుక్కుపోతోంది!'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆమ్ ఆద్మీ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇదే విషయంపై శుక్రవారం తీహార్ జైల్లో ఉన్న ఆప్ అగ్రనేత మనీశ్ సిసోడియా రాసిన లేఖను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. ఈ కాలంలో యువత కొత్తగా ఏదైనా సాధించాలనే ఉత్సాహంతో ఉన్నారు. ఈ ప్రపంచవాన్ని జయించాలనే కసితో దూసుకెళ్తున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతాలు చేయాలనుకుంటున్నారు. మెరుగైన విద్యార్హతలు లేని ప్రధానికి వారి ఆకాంక్షలు నెరవేర్చే సామర్థ్యం ఉందా? ప్రపంచం కృత్రిమ మేధ గురించి మాట్లాడుతోంది. సైన్స్ గురించి ఒక్కోసారి మోడీ చెప్పే మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతోంది. ఆయనకు తగిన విద్యార్హత లేదని ప్రపంచానికి తెలుసు. ఇటీవలకాంలో ఆరు వేల పాఠశాలలను మూసివేశారు. దీన్ని బట్టే తెలు స్తుంది. ప్రభుత్వానికి విద్య ముఖ్యం కాదని విద్య అందించకపోతే, దేశం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు.

# 68.46 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.36 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** భారత్‌లోనే కాకుండాప్రపంచదేశాల్లోసైతం కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.36 లక్షలమంది చనిపోయారు. మరో 39,731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.75 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6426 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6998 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా 27.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లకుపైగా కేసులురాగా వారిలో 15.41 లక్షల మరణాలు సంభవించాయి. మరో 15.512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లవరకూ ఉంటే మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,995 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,280 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది.

# సహజవాయువు ధర నియంత్రణకు కేంద్రం నిర్ణయం

## 10 శాతం తగ్గనున్న సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** సహజవాయువు ధరకు పరిమితి విధించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సంపీడన సహజవాయువు(సిఎన్‌జి)తోపాటు గొట్టపు మార్గాల ద్వారా సరఫరా చేసే గ్యాస్(పిఎన్‌జి) ధరను 10 శాతం తగ్గించేందుకు కేబినెట్ నిర్ణయం వీలు కల్పిస్తుంది. విదేశాల్లోని సహజవాయువు ధర ఆధారంగా కాకుండా, దిగుమతి చేసుకునే ముడి చమురు ధరను బట్టి ఇకపై వీటి ధరలు నిర్ణయించనున్నట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. యేడాది కాలంలోనే సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు 80 శాతంమేర పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధరలపై పరిమితి రెండేళ్లపాటు అమలులో ఉంటుంది. ప్రైవేట్‌రంగ భాగస్వామ్యాన్ని పెంచేరీతిలో రూపొందించిన భారత అంతరిక్ష విధానం 2023కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆధునిక అంతరిక్ష సాంకేతికతలపై ఇస్రో దృష్టి సారించేందుకు ఇది వీలు కల్పిస్తుందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అంతరిక్ష ఆర్థిక రంగంలో మనదేశ వాటా ప్రస్తుతం 2 శాతం కంటె తక్కువగా ఉండగా, ఇకపై 10 శాతానికి పెరిగేందుకు నూతన విధానం తోడ్పడుతుందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. మహారాష్ట్రలోని హింగోలీలో రూ.2600 కోట్లతో లేజర్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటర్రీని ఏర్పాటు చేయడానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేలా కనిపించేందుకు శస్త్ర చికిత్స చేయించుకున్న అమృత్‌పాల్‌సింగ్

**నిఘా వర్గాల దర్యాప్తులో వెల్లడి**

**చండీగఢ్, ఏప్రిల్ 7:** వారిస్ పంజాబ్ డ్డె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ తనను ఒకప్పటి ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేగా ఫోకస్ చేసుకునేందుకు యత్నించాడని అతని సన్నిహితులు చెబుతున్నారు. అందుకు అనుగుణంగా తన రూపురేఖల్ని మార్చుకున్నాడని వారు పేర్కొన్నారు. 2022లో భారత్‌కు తిరిగి రావడానికి ముందు జార్జియాలో తన కంటికి ఆపరేషన్ కూడా చేయించుకున్నాడని తెలిపారు. ఇక్కడికి రావడానికి ముందు జార్జియాలోనే రెండేళ్లు ఉన్నాడని వారు తెలిపారు. జాతీయ భద్రతా చట్టం(ఎన్‌ఎస్‌ఎ) కింద అరెస్టయి, ప్రస్తుతం అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో ఉన్న అమృత్‌పాల్ అనుచరుల నుంచి నిఘావర్గాలు ఈ వివరాల్ని రాబట్టాయి. తనను బింద్రన్‌వాలే 2గా భావించి ఖలిస్థాన్ వేర్పాటువాదులంతా తన నాయకత్వం కిందికి రావాలని అమృత్‌పాల్ ఓ ప్రణాళికతోనే కార్యక్రమాలు ప్రారంభించాడని అర్థమవుతోంది. 1980లలో పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్లిన నేతగా బింద్రన్‌వాలేకు పేరుంది. ఓ దశలో ఖలిస్థాన్ ఉగ్రచర్యలకు పంజాబ్‌లోని సామాన్య ప్రజలు వణికిపోయిన పరిస్థితి. దాంతో, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆపరేషన్ బ్లూస్టార్ పేరుతో భారీ సైనిక ఆపరేషన్ చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆశ్రయం పొందిన బింద్రన్‌వాలేసహా అతని అనుచరులు పలువురిని ఆ ఆపరేషన్‌లో సైన్యం హతమార్చింది. 1984, జూన్ 6న బింద్రన్‌వాలే హతమయ్యాడు. ఆ తర్వాత ఖలిస్థాన్ ఉద్యమం క్రమక్రమంగా సద్దుమణిగింది. ఇప్పుడు మరోసారి ఆనాటి పరిస్థితుల్ని పునరావృతం చేయాలన్న ప్రణాళికలతో అమృత్‌పాల్ ఉన్నట్లు నిఘా వర్గాలు రాబట్టిన సమాచారాన్ని బట్టి అర్థమవుతోంది. 2022 సెప్టెంబర్ 29న మోగా జిల్లాలోని రోడే గ్రామంలో(బింద్రన్‌వాలే స్వగ్రామం) జరిగిన ఓ కార్యక్రమంలో అమృత్‌పాల్‌ను వారిస్ పంజాబ్ డ్డె చీఫ్‌గా ఎన్నుకున్నారు. అనంతరం అతడు ఆనందపూర్ సాహిబ్‌లో జరిగిన అమృత్‌సెర్మనీలో బింద్రన్‌వాలేగా దుస్తులు ధరించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు మార్చి 18న పంజాబ్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఆరోజు నుంచి రకరకాల వేషాలు మారుస్తూ, ఓ పట్టణం నుంచి మరో పట్టణానికి మారుతూ పోలీసులు కళ్లుగప్పి తిరుగుతున్నాడు.



## ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా
# రాష్ట్రవ్యాప్త నిరసనలు
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తెలంగాణకు ఏవిధంగా సహకరించని ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటనకు వ్యతిరేకంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించినట్టు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్ష ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని తమ్మినేని మండిపడ్డారు. సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడానికి పూనుకుంటున్నదని విమర్శించారు. తాజాగా సింగరేణిలో మారోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటీని ఒక్కొక్కటిగా ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతున్నారని మండిపడ్డారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ, హార్టీకల్చర్ యూనివర్సిటీ, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసేఎత్తడం లేదన్నారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటీఐఆర్‌ను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కృష్ణా నదీజలాల పంపిణీ పంచాయతీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుచేసి రెండు నదులను తమ పరిధిలోకి లాక్కొందన్నారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిం చిందని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం తెలంగాణలో పర్యటిస్తున్న నేపథ్యంలో మోడీ పర్యటనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేయనున్నట్టు తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని నిరసనలను జయప్రదం చేయాలని తమ్మినేని పిలుపునిచ్చారు.

# విద్యుత్ ఉద్యోగుల సమ్మెను విరమింపచేయండి
### కార్మిక శాఖకు టిఎస్ ట్రాన్స్‌కో సిఎండి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** విద్యుత్ ఉద్యోగుల సమ్మె విషయంలో జోక్యం చేసుకుని ఆ నిర్ణయాన్ని విరమింప చేసేలా చూడాలని కార్మిక శాఖకు తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు లేఖ రాశారు. డిమాండ్ల సాధనకై ఈ నెల 17వ తేదీన నుండి సమ్మె చేయనున్నట్లు కార్మిక సంఘాల జేఏసి ఇచ్చిన నోటీసుపై పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగ సంఘాలతో చర్చలకు సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లినట్లయితే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఈ నేపథ్యంలో సమ్మెలోకి వెళ్లకుండా ఉభయుల మధ్య సమస్యను పరిష్కరింప చేయాలని కోరారు. కాగా వేతన సవరణ, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ సదుపాయం, ఆర్టీజన్ల సమస్య తదితర డిమాండ్ల విషయమై విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీలో ఇప్పటికే ట్రాన్స్‌కో అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపారు. అయినా ప్రధానంగా వేతన సవరణ ఒక కొలిక్కి రాలేదు. ఈ చర్చల్లో 6 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ అమలు చేసేందుకు ట్రాన్స్‌కో అధికారుల అంగీకరించినా అందుకు జేఏసీ నేతలు అంగీకరించ లేదు.

# త్వరలో పచ్చ కారప్పొడి!

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఇప్పటి వరకూ ఎర్ర కారప్పొడి వాడుతుండగా ఇక నుండి ఆకుపచ్చ కారప్పొడి కూడా మార్కెట్‌లో అందుబాటులోకి రానుంది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వెజిటబుల్ రీసెర్చ్ పచ్చిమిర్చి పొడిని తయారు చేసే సాంకేతికను అభివృద్ధి చేసింది. దీంతో త్వరలోనే పచ్చ కారప్పొడి మార్కెట్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ కొత్త ఆకుపచ్చ కారానికి సంబంధించిన సాంకేతికతకు ఐఐవిఆర్ పేటెంట్ హక్కులను కూడా పొందింది. తొలుత పచ్చిమిరప కాయలను ప్రత్యేక పద్దతుల్లో రంగు పోకుండా ఎండబెట్టి కారం పొడి చేస్తారు. ఇది మరింత ఘాటుగా, కారంగా ఉంటుంది. ఇందులో తక్కువ కేలరీలు ఉంటాయి. ఆహారంలో ఈ కారాన్ని ఉపయోగించడం వల్ల దీన్ని తిన్న తర్వాత త్వరితగతిన జీర్ణం అవుతుందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వెజిటబుల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు తెలిపారు. అంతేకాకుండా శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా లభిస్తాయని, ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షించేలా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వెల్లడిస్తున్నారు. కాగా ఎర్ర కారం పొడితే పోలిస్తే ఆకుపచ్చని కారప్పొడిలో 30 శాతానికి మించి విటమిన్ సి, 94 నుండి 95 శాతం వరకూ క్లోరోఫిల్, 65 నుండి 70 శాతం వరకూ క్యాప్సిన్ ఉంటాయని వివరించారు. ఎర్ర కారప్పొడితో పోలిస్తే ఇలాంటి కారప్పొడిలో ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా పచ్చ కారప్పొడిని సాధారణ ఉష్ణోగ్రత వద్ద చాలా నెలల పాటు నిల్వ చేయవచ్చని తెలియచేశారు.

## కేంద్ర ఉద్యోగుల పెన్షన్ విధానంపై కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని సమీక్షించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ నిర్ణయించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని సమీక్షించి, అందులో సమస్యలు, లోపాలు తదితర వాటిని సమీక్షించి అవసరమైతే సవరణలు, సూచనలను ఈ కమిటీ ఇవ్వనుంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి టివి సోమనాధన్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం కార్యదర్శి, పీఎఫ్ఆర్‌డీఏ చైర్మన్, వ్యయ విభాగం ప్రత్యేక కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక మెమొరాండంను జారీ చేసింది.



కార్ల ర్యాలీ అనంతరం బిఆర్ఎస్ కార్యాలయం ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డితో చర్చిస్తున్న ఆరె కుల రాష్ట్ర సంక్షేమ సంఘం నేతలు దిగంబరావ్, మారుజోడు రాంబాబు, మోర్తాల చందర్‌రావు తదితరులు

### చెట్టుపల్లి శివాజీపై దాడికి పాల్పడిన
## బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిని సస్పెండ్ చేయాలి
### తెలంగాణ భవన్‌కు ఆరె కులస్తుల కార్ల ర్యాలీ

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఆరె కుల రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై దాడిచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి కిషన్‌రావును ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కుల సంఘం నాయకులు శుక్రవారం నగరంలో పెద్దఎత్తున కార్ల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణభవన్‌కు ర్యాలీగా వెళ్లి అనంతరం ఆరెకుల రాష్ట్ర సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబరావ్, క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ జడ్పిటిసి మారుజోడు రాంబాబు, రైతు సంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు తదితర నేతలు బిఆర్ఎస్ కార్యాలయం ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గత నెల 28న శివాజీపై లింగంపల్లి కిషన్‌రావు ఆదేశాల మేరకు అతని కుమారుడు ప్రత్యక్షంగా దాడిలో పాల్గొని శివాజీపై హత్యాయత్నం చేశాడని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కిషన్‌రావును పార్టీ నుంచి తొలగించకపోతే ఆరె కులస్తులు బిఆర్ఎస్ పార్టీకి మద్దతుపై పునరాలోచనలో పడతారని శ్రీనివాస్‌రెడ్డికి తెలిపారు. దీనిపై స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జండా రాజేష్, నర్సింగరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో సిఎంఆర్ఎఫ్ నిధుల స్వాహాకు కుట్ర
### ఖమ్మం, మిర్యాలగూడలో రెండు బడా ఆసుపత్రులపై కేసులు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి సిఎంఆర్ఎఫ్ నిధుల స్వాహా కుట్ర వెలుగు చూసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో ఆరోగ్య శ్రీ తో పాటు సిఎంఆర్ఎఫ్ స్కాం వెలుగు చూడడం తెలిసిందే. అప్పట్లో వంద కోట్ల రూపాయలకు పైగా నిధులు స్వాహా అయినట్లు ఆరోపణలు రావడం విదితమే. దీని పై సిఐడి విచారణ ఇంకా కొనసాగుతోంది. అప్పటి స్కాంలో నిందితులకు ఇంకా శిక్షలు పడకుండానే అటువంటిదే మరో గోల్‌మాల్ వ్యవహారం వెలుగుచూసింది. ఖమ్మం, మిర్యాలగూడలోని రెండు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు గోల్‌మాల్ బిల్లులు చూపుతూ సిఎంఆర్ఎఫ్ నిధుల స్వాహాకు యత్నించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం గుర్తించింది. ఇందులో మిర్యాలగూడలోని ఆసుపత్రి నుంచి ముగ్గురికి తలా లక్షా 50 వేల రూపాయల చొప్పున నాలుగున్నర లక్షల రూపాయల బిల్లులు మంజూరు అయ్యాయి. ఇదే సమయంలో ఖమ్మం ఆసుపత్రి మరో మూడు లక్షల రూపాయలకు నకిలీ బిల్లులు ఇచ్చింది. ఈ బిల్లుల ఆధారంగా సంబంధిత వ్యక్తులు సిఎం ఆర్ఎఫ్ నిధుల కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ లు పంపారు. అయితే ఈ లేఖలపై అనుమానం చెందిన సిఎం కార్యాలయ అధికారులు దీనిపై సైఫాబాద్ పోలీసు లకు ఫిర్యాదు చేయగా ఈ కేసును అనంతరం సిసిఎస్‌కు బదిలీ చేశారు. దీనిపై విచారణ చేబట్టిన సిసిఎస్ పోలీసులు ఇందులో మోసం వుందని అనుమానం చెంది లోతుగా విచారించగా ఈ బిల్లులు నకిలీవని తేలింది. దీంతో నకిలీ బిల్లులు ఇచ్చిన రెండు ఆసుపత్రులతో పాటు వాటికి ఆమోదం తెలిపిన వైద్య శాఖ అధికారులపైనా కేసులు నమోదు చేసి విచారణ చేబట్టారు. ఈ కేసులో నకిలీ బిల్లులు ఇచ్చిన ఆసుపత్రుల నిర్వాహకులతో పాటు వాటికి ఆమోదం తెలిపిన వైద్య శాఖ అధికారులను కూడా అరెస్టుచేసే వీలుంది. ఇదే సమయం లో సదరు ఆసుపత్రుల లైసెన్స్‌లను రద్దు చేసే వీలుంది.

# ఎలక్ట్రిక్ ఆర్టీసి బస్సులో మంటలు
### సకాలంలో స్పందించి బస్సును నిలిపివేసిన డ్రైవర్
### తప్పిన ముప్పు.. మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** టిఎస్‌ఆర్టీసి ఎలక్ట్రిక్ బస్సులో దట్టమైన పొగలు వచ్చి మంటలు అంటుకున్న సంఘటన శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం ఎదురుగా చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ వెంకటరెడ్డి అప్రమత్తం కావడంతో పెనుప్రమాదం తప్పినట్లైంది. ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. వెంటనే ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని బస్సుకు అంటుకున్న మంటలను ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకుని ఉంటాయని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. అందిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కంటోన్మెంట్ డిపోకు చెందిన ఆర్టీసి ఎలక్ట్రిక్ బస్సు టిఎస్ 10యూబి6785 శంషాబాద్ టు జేబీఎస్ ప్రయాణించే బస్సు చివరి బస్టాప్ గ్రీన్ ల్యాండ్స్ వద్ద ప్రయాణికులను దించి జేబీఎస్ వెళుతుండగా బేగంపేట విమానాశ్రయం వద్దకు రాగానే బస్సులో పొగలు వచ్చాయి. ఇది గమనించిన ఆర్టీసీ డ్రైవర్ వెంకటరెడ్డి వెంటనే బస్సును పక్కకు నిలిపివేసారు. ఈ సమాచారం అగ్నిమాపక శాఖ అధికారులకు అందించడంతో వెంటనే స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేసారు.



మంటల్లో చిక్కుకున్న ఆర్టీసి ఎలక్ట్రిక్ బస్సు మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అయితే ప్రయాణికులు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమా చారాన్ని డ్రైవర్ డిపోకు తెలియజేయడంతో మరో బస్సు సహాయంతో బస్సును కంటోన్మెంట్ డిపోకు తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే బేగంపేట లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రమాదంలో బస్సు పాక్షికంగా దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు, ప్రజలు డ్రైవర్ వెంకటరెడ్డిని అభినందిస్తున్నారు.

# రాజకీయ అస్థిరతకు బిజెపి కుట్ర
- గనులను వేలం వేయొద్దు.. సింగరేణికే అప్పగించాలి
- తెలంగాణభవన్‌లో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** ప్రధాని నరేంద్రమోడీ పర్యటన వేళ రాష్ట్రంలో సింగరేణి గనులపై రాజకీయ వేడి రగులుకుంది. శనివారం మోడీ రాక సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణ పట్ల కేంద్రం తీరును నిరసిస్తూ ఇప్పటికే బిఆర్ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చింది. అధికార పార్టీ ఆందోళనలపై ఎదురుదాడికి దిగిన కమలదళం... రాష్ట్ర ప్రభుత్వానికి 51శాతం ఉన్న సింగరేణిని కేంద్రం ఎలా ప్రైవేటీకరిస్తుందని ప్రశ్నిస్తోంది. ప్రైవేటుపరం చేసే ఉద్దేశం లేకుంటే సింగరేణికి బొగ్గు గనులు ఎందుకు కేటాయించడం లేదని గులాబీ నేతలు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి బొగ్గు గనులు వేలానికి పెట్టడం దుర్మార్గమని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మోడీ దోస్త్ అదానీకి సింగరేణిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. లాభాల్లో నడుస్తున్న సంస్థను నిర్వీర్యం చేయొద్దని డిమాండ్ చేశారు.
సింగరేణి విషయంలో బండి సంజయ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్ర వారం తెలంగాణ భవన్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే మూడుసార్లు వేలం ప్రకటన ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదన్నారు. మళ్లీ నాలుగోసారి 4 బొగ్గు గనుల వేలానికి ప్రకటన ఇచ్చారని చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరించడం లేదని బిజెపి నేతలు సిగ్గు లేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.
సింగరేణిని ప్రైవేటీకరించవద్దని ప్రధాని మోడీకి సిఎం కెసిఆర్ లేఖ రాశారని గుర్తు చేశారు. బండి సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయమన్న కేంద్రం బొగ్గు గనులను ఎందుకు వేలానికి పెట్టిందని ప్రశ్నించారు. బిజెపి నేతలు చెప్పిన చెప్పినమాట మీద నిలబడటం లేదని విమర్శించారు. లాభాల్లో నడుస్తున్న సంస్థకు గనులు కేటాయించాలన్నారు. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని మోడీని బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు కోరాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిని అదానీకి అప్పజెప్పడానికి కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బిజెపి నేతలను సింగరేణి ప్రాంతాల్లో తిరుగనివ్వరని హెచ్చరించారు. పేపర్ లీకేజీల వ్యవహారం వెనుక కేంద్రం పెద్దల హస్తం ఉందని బాల్క సుమన్ ఆరోపించారు. విద్యార్థుల జీవితాలతో చెలగా టమాడుతున్న ఎవరీ వదలొద్దని ప్రభుత్వాన్ని కోరారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ బండి సంజయ్ అని విమర్శించారు. బిజెపి పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బిజెపి తెలంగాణ వ్యతిరేక పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ విధానాలన్నీ తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పారు.

# కిషన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలోకి పలువురు నేతలు



**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. జుబ్లిహిల్స్‌కు చెందిన మహిళా పారిశ్రామిక వేత్త జూటూర్ కీర్తిరెడ్డి కాషాయ కండువా కప్పుకున్నారు. జుబ్లిహిల్స్ పెద్దమ్మ ఆశీర్వాదం తీసుకుని ర్యాలీగా ఆమె పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కిషన్‌రెడ్డి, పలువురు నేతలు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఆమెతో పాటు మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాషిన్‌రెడ్డి తనయుడు ఇంద్ర సేనారెడ్డిసైతం పార్టీలో చేరారు.
అంతేకాకుండా ఉద్యమకారుడు టిజెఎస్ నేత గంగపురం వెంకటరెడ్డి, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# పూలే దంపతుల పేర్లతో జ్ఞానభవనం నిర్మించాలి
- తెలంగాణలో మహనీయుల పేర్లు ఎక్కడ?
- బిసి సంక్షేమ సంఘం

### జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిభా ఫూలే, సావిత్రిబాయ్‌పూలే దంపతుల పేర్లతో హైదరాబాద్ నగరంలో జ్ఞాన భవనం నిర్మించి, అక్కడ వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాల సాధన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు, అరుణోదయ సాంస్కృతిక సంఘం అధ్యక్షురాలు విమలక్క, సిపిఐ నేత బాల మల్లేష్, సిపిఎం నేత ఎం.వి.రమణ, మహిళా నాయకురాలు ఇందిరాశోభన్ మద్దతు తెలిపారు. ధర్నానుద్దేశించి జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రెండు ఎకరాల స్థలంలో పూలే స్మారక భవనం నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిదేళ్ల పూర్తి అయినా ఏ జిల్లాకు పూలే పేరు పెట్టలేదు సరికదా కనీసం పూలే విగ్రహం కూడా ఎక్కడా ఏర్పాటు చేయలేదని ధ్వజమెత్తారు.
రాష్ట్రంలో ఎన్టీ రామారావు, పీవీ నరసింహారావు, విజయభాస్కర్‌రెడ్డి వంటి అగ్రవర్ణాల నాయకులకు ఉన్న ప్రాధాన్యత తెలంగాణ మహనీయులకు లేదని ఆరోపించారు. మహనీయులను గౌరవించుకునే విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కోసం



దీక్షనుద్దేశించి ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

బీసీ సంక్షేమ సంఘం నాయకులు దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి రావటం ప్రభుత్వానికే సిగ్గుచేటని మండిపడ్డారు. జనాభా కన్నా మించి ఉన్నత వర్గాల వారు అవకా శాలు పొందుతున్నారని, బీసీల అవకాశాలే ఉన్నత వర్గాల వారు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుడు గురువుగా ప్రకటించిన పూలేకు విగ్రహం హైదరాబాద్‌లో లేకపోవటం విచారకరమని అన్నారు. విమలక్క మాట్లాడుతూ అసమానతలతో నిండిఉన్న సమాజంలో సమానత్వం కోసం పోరాడిన పూలే దంపతుల పేరుతో స్మృతివనం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. దీక్షా కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, మాల మహానాడు నాయకుడు చెన్నయ్య, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు విక్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో యువకుడికి గుండెపోటు
### ఫీల్డింగ్ చేస్తూ కుప్పకూలి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

**హుస్నాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి సౌజన్యంతో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న కెఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో శుక్రవారం అపశ్రుతి చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు (37) అనే యువకుడు క్రికెట్ ఆడుతూ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు గుండెపోటుకు గురై అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. గమనించిన తోటి క్రీడాకారులు పిసిఆర్ చేసి హుటాహుటిన హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. ఈ విషయంపై సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డిపై బాధిత కుటుంబసభ్యులు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం.



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ అసిస్టెంట్ల అసోసియేషన్ నేతలు

## ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి
### స్కూల్ అసిస్టెంట్ల అసోసియేషన్ నాయకుల ధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను తక్షణమే చేపట్టాలని స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.నరేంద్రస్వామి, కె.శ్రీనివాసరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్కూల్ అసిస్టెంటన్స అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రమోషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని, పదోన్నతుల సాధనే ఏకైక ఎజెండాగా పని చేస్తామని అన్నారు. పదోన్నతుల సాదన సమితి కన్వీనర్ సుధాకర్‌రావు హాజరై మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయులు నిరాశకు గురవుతున్నారని అన్నారు. పాఠశాలలో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు కూడా అధికంగా ఉండటం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హనుమంతరావు ధర్నాకు సంఘీభావం తెలిపి, రాజకీయాల్లో త్వరగా ప్రమోషన్లు వస్తున్నాయి కానీ, స్కూల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రాకపోవటం విచారకరమని అన్నారు. ఉపాధ్యాయులు చేసే న్యాయపోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని హామీఇచ్చారు. ధర్నాలో అసోసియేషన్ నాయ కులు చంద్ర శేఖర్‌రెడ్డి, ఎం.రాజేంద్రప్రసాద్, ఏ.రాజేంద్ర ప్రసాద్, కె.అశోక్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్‌రావు, నీలం వేణు, వాసుదేవరెడ్డి, బి.రమేష్, సిహెచ్ శ్రీని వాస్, వివిధజిల్లాల నుండి తరలివచ్చిన నేతలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి తెలంగాణ కమిటీలు
### తెలుగు యువత-పొగాకు జైరామ్
### బిసి సెల్-శ్రీపతి సతీష్, ఎస్సీ సెల్- అశోక్
### స్టూడెంట్ ఫెడరేషన్-రవీందర్, టిఎన్‌టియుసి-బోస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీల పునర్ నియామకానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర పార్టీలో కీలకమైన 5 అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడుగా పొగాకు జైరామ్ చందర్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా శ్రీపతి సతీష్,దళిత విభాగం(ఎస్సీ సెల్) రాష్ట్ర అధ్యక్షుడుగా పొలంపల్లి అశోక్, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా పొర్లపల్లి రవీందర్, టిఎన్‌టియుసి(కార్మిక విభాగం) రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంకె బోస్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కాసాని నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ టిడిపి పాత కమిటీలోనూ వీరు పదవులనే చేపట్టారు. అయితే కాసాని జ్ఞానేశ్వర్ తాజాగా చేపట్టిన నూతన కమిటీల నియామకాల్లో నలుగురు నేతలకు మరోసారి సారధ్య బాధ్యతలను అప్పగించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు కృషి చేయాలని కాసాని సూచించారు. పార్టీ అధినాయకత్వం నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ అనుబంధ విభాగాల శ్రేణులను ముందుకు నడిపించి టిడిపిని బలోపేతం చేయాలని ఆదేశించారు. దేవేరకొండ అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్‌గా వసుకుల కృష్ణకు కాసాని నియామక పత్రం అందజేశారు.

## గణిత ఉపాధ్యాయురాలు సబియా ఉద్యోగ తొలగింపు వెనక్కి తీసుకోవాలి
### ప్రభుత్వానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ పరీక్షా కేంద్రంలో హిందీ పరీక్ష ప్రశ్నాపత్రం బయటికి వచ్చిన ఘటనలో గణిత ఉపాధ్యాయురాలు సబియా మదాయత్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కిం తీసుకోవాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పరీక్షా కేంద్రం చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు సదరు వ్యక్తి పరీక్షా కేంద్రంలోని ఎలా ప్రవేశించారని.. అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా అభం శుభం తెలియని ఉపాధ్యాయురాలిని సర్వీస్ నుంచి తొలగించడం సరైంది కాదని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య అన్నారు. ఒక ఉద్యోగి తొలగింపును సమగ్రమైన విచారణ చేసిన తరువాతనే సంబంధిత శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. పూర్వాపరాల పరిశీలించిన తరువాతనే ఉపాధ్యాయురాలుపై చర్యలు తీసుకోవాలని .. అంతవరకు భేషరతుగా సబియాపై ఉన్న ఉద్యోగ తొలగింపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాల్లో స్ట్రిక్ట్‌గా విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను కొందరు అల్లరి మూకలు బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. బెదిరింపులకు పాల్పడటమే కాకుండా వారిపట్ల బయట అసభ్యకరంగా వ్యవహారిస్తున్నారని విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు చెబుతున్నారని చైతన్య తెలిపారు. అటువంటి వారిని కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.



ఘట్‌కేసర్‌లో చోరీ జరిగిన ఇంట్లో వివరాలు తెలుసుకుంటున్న మల్కాజ్‌గిరి ఎసిపి నరేశ్‌రెడ్డి

# ఘట్‌కేసర్‌లో పట్టపగలే ఇంట్లో దొంగతనం

## చర్చికి వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

## రూ.9.50 లక్షలు, 21తులాల బంగారం చోరీ

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** పట్టపగలే ఇంటితాళం విరగ్గొట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్లిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపల్ ద్వారకానగర్‌కు చెందిన డాక్టర్ తాల్క రంజిత్‌కుమార్ శుక్రవారం గుడ్‌ఫ్రైడే కావడంతో కుటుంబసభ్యులతో కలిసి ఉదయం 11:40 గంటలకు ఇంటికి తాళం వేసి అనో ్నజీగూడలోని చర్చికి వెళ్లారు. చర్చీలో ప్రత్యేక ప్రార్థణలు చేసిన అనంతరం మధ్యాహ్నాం 3:20 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ప్రధాన తలుపు తాళం తీసి ఉండటంతో లోపలికి వెళ్లగా బీరువా తెరచి ఉంది. బీరువాలో ఉన్న 21 తులాల బంగారు అభరణాలు, రూ.9.50 లక్షల నగదు చోరీకి గురైన్నట్లు గుర్తించారు. 100 డయల్ ద్వారా బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేసుకొని వివరాలు సేకరించారు. మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డిలు క్లూస్‌టీంతో ఘనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి చోరీ వివరాలను తెలుసుకున్నారు. ఇంట్లో దొంగతనానికి పాల్పడిన దుండగులను విచారణ జరిపి పట్టుకుంటామని ఏసీపీ బాధితులకు హామీ ఇచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్ తదితరులు చేరుకొని బాధితులకు ధైర్యం చెప్పారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

# నిరుద్యోగ యువత కోసం బిజెపి చేసే యుద్ధంలో యువత భాగస్వాములు కావాలి

## ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ ర్యాలీలు : బండి సంజయ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** హైదారాబాద్‌లో ఈనెల 8న జరిగే ప్రధాని మోడీ సభకు బిజెపి శ్రేణులు స్వచ్ఛ ంధంగా తరలివచ్చి జయప్రదం చేయాలని రాష్ట్ర బిజెపి ఛీఫ్ బండి సంజయ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ నుంచి హైదారాబాద్ వెళ్తుండగా పార్టీ శ్రేణులు సిద్దిపేట జిల్లా రంగధాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నా రని తెలిపారు. టిఎస పిఎస్‌సి పేపర్ లీకేజీపై



అమరవీరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్

పోరాటం చేస్తుంటే తనపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపించారని మండి పడ్డారు. సిఎం కెసిఆర్ కుటుంబంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తాగుబోతుల చేతిలో తెలంగాణ బంది అయిందని దానిని రక్షించే బాధ్యత బిజెపి కార్యకర్తలదేనని తెలిపారు. పేపర్ల లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జీతో విచారణ, సిఎం కొడుకు కెటిఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం టిఎస్‌పిఎస్‌సి బాధితులకు లక్ష రూపాయాల పరిహారం అందజేయడమే ధ్యేయంగా బిజెపి పోరాటాలకు సిద్దమవుతుందన్నారు. 21 నోటిఫికేషన్లు విడుదల చేసిన ఒక్క నోటిఫికేషన్ సైతం సరిగా లేని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి, టెన్త్ పేపర్ల లేకేజీ విషయాన్ని ప్రభుత్వం పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. 30 లక్షల నిరుద్యోగుల జీవితాల కోసం పోరాడితే ప్రభుత్వం జైలుకు పంపుతుందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 14 వందల మంది విద్యార్థుల అత ్మబలిదానాలకు మంత్రి హరీష్‌రావేనని ధ్వజమెత్తారు.

# ఒక్క గింజ వదలం.. ఒక్క రూపాయి పోనియ్యం

- సమస్యాత్మక జిల్లాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్
- పెద్దపల్లిలో అక్రమంగా తరలివెళ్తున్న రూ. 24 లక్షల బియ్యాన్ని మేమే సీజ్ చేసాం
- పౌరసరఫరాల శాఖ ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి గంగుల కమలకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ మిల్లర్లకు కేటాయించిన ధాన్యంలో ఒక్క గింజను వదులకోమని, ఒక్క రూపాయిని పోనివ్వమని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం తన నివాసరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమాలు చేస్తున్న, డిఫాల్ట్ మిల్లర్లు అధికంగా సూర్యాపేట, నల్గొండ, వనపర్తి, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్లా, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పటిష్టమైన టాస్క్‌ఫోర్స్‌ను తక్షణమే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగితా అన్ని జిల్లాల్లోనూ రిటైర్డ్ పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులతో కట్టుదిట్టమైన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం అమ్ముకునే మిల్లర్లను, రేషన్ బియ్యం పక్కదారి పట్టడాన్ని గుర్తించి సమాచారం అందించిన పౌరులకు సైతం రివార్డులు అందజేయడంతో పాటు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

తెలంగాణ ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్‌నకృషితో 24లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 141లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సేకరణ పెరిగిందన్నారు. ఆరింతలు పెరిగిన ఈ ధాన్యం సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ కెపాసిటీ పెరగలేదని, కేవలం గతానికి ఇప్పటికే రెండు రెట్లు మాత్రమే మాత్రమే పెరిగిందన్నారు. అందువల్ల మిల్లర్లకు అదనంగా ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందన్నారు. ఇదే అదనుగా కొన్ని చోట్ల మిల్లర్లు అనైతిక చర్యలకు పాల్పడుతూ ప్రభుత్వం ఇచ్చిన ధాన్యిన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. వారిపై క్రిమినల్ కేసులతో పాటు రెవెన్యూ రికవరీన యాక్ట్‌ను ప్రయోగించి 125 శాతం క్యాష్ రికవరీని సైతం వసూలు చేస్తున్నామన్నారు. డిఫాల్డ్ మిల్లర్లు, అక్రమార్కులను ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మిల్లర్ల నుంచి 90శాతం రికవరీ చేసామని, మిగితా పది శాతం శరవేగంగా రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయి పౌరసరఫరాల యంత్రాంగంతో పాటు కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించిన నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రికవరీలో వేగం సాధిస్తున్నారన్నారు.

పెద్దపల్లి జిల్లా సుల్తానబాద్‌లో చేసిన బియ్యం అక్రమాలను సైతం మా విజిలెన్స్ బృందాలే పసిగట్టాయని, ఇందులో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై క్రిమనల్ కేసులు బుక్ చేసామన్నారు.

వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అక్రమాలను అరికట్టడానికి రాష్ట్ర స్థాయి విజిలెన్స్ బృందాలు స్థానిక యంత్రాంగంలో కలిసి చేస్తున్నాయన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా, మిల్లర్లపై ఒత్తిడి కలుగకుండా ఇంటర్మీడిట్ గోదాములను సైతం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వీటితో పాటు మన సరిహద్దు రాష్ట్రాలైన కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలో ఖాళీగా ఉన్న మిల్లింగ్ కెపాసిటీని వాడుకునేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గత డిఫాల్టర్లకు, అక్రమ మిల్లర్లకు ఒక్క గింజను కూడా కేటాయించబోమన్న మంత్రి, సక్రమంగా మిల్లింగ్ చేస్తున్న వాటిని మద్దతిస్తూనే ఇంత వరకు సిఎంఆర్‌లో పాల్గొనని మిల్లర్లను సైతం ప్రోత్సాహించి వారికి ధాన్యం కేటాయింపులు చేసి సకాలంలో మిల్లింగ్ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సకాలంలో సిఎంఆర్ పూర్తి చేయడం, రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్

# సన్‌రైజర్స్‌కు మళ్లీ తప్పని ఓటమి

## ఐదు వికెట్ల తేడాతో గెలిచిన లక్నో సూపర్‌జెయింట్స్

**లక్నో, ఏప్రిల్ 7 :** మొదటి మ్యాచ్‌లో ఘోరంగా ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌రెండో మ్యాచ్‌లో కూడా తన ఓటమిని అంగీకరించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లోకూడా ఆరెంజ్ ఆర్మీ ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. సూపర్‌జెయింట్స్ బౌలింగ్, బ్యాటింగ్‌ల్లో మరింత ప్రకాశించి విజయం కైవసంచేసుకుంది. 122 పరుగుల స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన లక్నో ఐదు వికెట్లు నష్టపోయి 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

మరో నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్‌ను ఛేదించింది. కెఎల్‌రాహుల్ జట్టు 16 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 127 పరుగులుచేసింది. ఐదు వికెట్ల తేడాతో చిత్తుగా ఓడినట్లు ఆరెంజ్ ఆర్మీ అంగీకరించింది. ఈసీజన్‌లో వరుసగా ఇది రెండో ఓటమి, లక్నో బ్యాటర్లలో కెఎల్‌రాహుల్ 31 బంతుల్లో నాలుగు ఫోర్లతో 35 పరుగులుచేస్తే కృనాల్ పాండ్యా 23 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 34 పరుగులుచేసి రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో ఆదిల్‌రషీద్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. భువీ, ఉమ్రాన్, ఫరూఖీ తలా ఒక వికెట్‌తీసారు. 122 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో జట్టుకి ఓపెనర్లు మంచి బోణీ అందించారు. ఇద్దరూ మొదటి వికెట్‌కు 35 పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. గత రరెండుమ్యాచ్‌ల్లో అర్ధశతకాలతో చెలరేగిన కైల్‌మేయర్స్ ఈసారి నిరాశపరిచాడు. 14 బంతుల్లో 13 పరుగులుచేసి ఫజుల్‌హక్ ఫరూఖీ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన దీపక్‌హుడా కూడా తన అట్టర్‌ఫ్లాప్‌షోను ఈ మ్యాచ్‌లో కూడా కంటిన్యూచేసాడు. 8 బంతుల్లో ఏడుపరుగులుచేసి భువనేశ్వర్‌కుమార్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీంతో 45 పరుగులకే లక్నో రెండు వికెట్లు కోల్పోయింది. తర్వాత వచ్చిన కృణాల్ పాండ్యా, కెప్టెన్ కెఎల్‌రాహుల్‌తోకలిసి స్కోరుబోర్డునుముందుకు తీసుకువెళ్లాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరు వేగాన్ని తగ్గకుండా చూసుకున్నారు. దీనితో మూడో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం వచ్చింది.

కెఎల్‌రాహుల్ బాధ్యతగా ఆడితే కృనాల్‌మెరుపులు మెరిపించాడు. అయితే ఈ భాగస్వామ్యాన్ని ఉమ్రాన్ మాలిక్ విడదీశాడు. మాలిక్ బౌలింగ్‌లో 23 బంతుల్లో 34పరుగులుచేసి ఔట్ అయ్యాడు. కృనాల్‌తర్వాత కెఎల్‌రాహుల్‌కూడా కాసేపటికే ఔట్ అయ్యాడు. 31 బంతుల్లో 35పరుగులుచేసిన రాహుల్ రషీద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. అయితే ఆవెంటనే షెపర్డ్‌కూడా రషీద్‌బౌలింగ్‌లో డకౌట్ అయ్యాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది.చివరిలో మిగిలిన లాంఛనాన్ని లక్నో బ్యాటర్లు పూర్తిచేసారు. అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు మరోసారి నిరాశపరిచారు. జిడ్డు బ్యాటింగ్‌తో ఫాన్స్‌కు ఆగ్రహం రప్పించారు. సన్‌రైజర్స్ నిర్ణయానికి తగిన న్యాయం చేయలేకపోయింది. మొదటి బంతినుంచి డిఫెన్సివ్‌గా హైదరాబాద్ బ్యాటర్లు కొనసాగారు. బ్యాటింగ్‌లో ఎంతమాత్రం దూకుడు చూపించలేదు. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆరెంజ్ ఆర్మీ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 121పరుగులు చేసింది. రాహుల్‌త్రిపాఠి 41 బంతుల్లో నాలుగుఫోర్లతో 35 పరుగులుచేస్తే అన్మోల్‌ప్రీత్‌సింగ్ 26 బంతుల్లో మూడు ఫోర్లు, ఒకసిక్స్‌తో 31పరుగులు చేసాడు. వాషింగ్టన్‌సుందర్ 28 బంతుల్లో 16 పరుగులు ఒక మోస్తరుగా ఆడారు. చివరిలో అబ్దుల్‌సమద్ 10 బంతుల్లో 21పరుగులతో మెరుపులు మెరిపించాడు. మయాంక్ అగర్వాల్ ఎనిమిది, హ్యారీబ్రూక్ మూడు పరుగులతోను, మార్క్రమ్ అసలు రుగులే లేకుండా నిరాశపరిచాడు. లక్నో బౌలర్లలో కృనాల్‌పాండ్యా మూడు వికెట్లు తీసాడు. అమిత్‌మిశ్రా రెండు వికెట్లతో సత్తా చాటాడు. రవిబిషోణయ్, యష్‌ఠాకూర్‌కి చెరోవికెట్ దక్కింది.



# ప్రోటోకాల్ పాటించకుండా అవమానించింది పిఎం మోడీనే

## ప్రధాని కార్యక్రమాలకు సిఎం హాజరుకావడం లేదు

## 14 జాతీయ రహదారులను, నవోదయాలపై పెండింగ్ ఎందుకు?

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



మీడియాతో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్రమోడీ శనివారంనాటి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరు కావడం లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీది సంకుచిత మనస్తత్వం అని, ప్రోటోకాల్‌ను పాటించకుండా అవమానించింది ప్రధానేనని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కరోనా వ్యాధి నియంత్రణ వ్యాక్సిన్‌ను కనుగొన్న భారత్ బయోటెక్ సంస్థను సందర్శించేందుకు నవంబర్ 26,2020లో హైదరాబాద్ పర్యటన సందర్భంగా స్వాగతం పలికేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావును రావద్దు అని ప్రధాని కార్యాలయం ఖరాఖండిగా చెప్పిందని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధమైన హోదాలో ఉన్న ముఖ్యమంత్రిని ఆ రోజు ఎందుకు వద్దన్నారో ఇప్పటి వరకు చెప్పలేదన్నారు. ఫోటోలో తాను ఒక్కడే కనిపించాలనేదే ప్రధాని నరేంద్రమోడీ సంకుచిత మనస్తత్వం అని తప్పుపట్టారు. ప్రోటోకాల్ ఉల్లంఘించి దారి చూపింది మోడీనే అని, సిఎం కెసిఆర్ తెలిసినంత వరకు సంస్కారం మరెవ్వరికీ తెలియదని పేర్కొన్నారు. నిమ్స్ కోసం నిర్మించిన భవనాలను ఎయిమ్స్‌కు అప్పగించామని గుర్తు చేశారు. భవనాలు నిర్మాణంలో ఉన్న సముదాయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం ఏమిటీ? వినోద్ ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో గందరగోళం,రాజకీయ అస్థిరత సృష్టించేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసేందుకు మతతత్వ బీజాలు బిజెపి నాయకులు నాటుతున్నారని మండిపడ్డారు. అప్పటి వాజ్‌పేయ్, అద్వానీ బిజెపి కాదు ఇది....ఇప్పుడు కుట్రలు,కుతంత్రాల బిజెపి రాజ్యమేలుతోందని వినోద్‌కుమార్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి,బిజెపి దేశంలో చిచ్చు రేపుతోందని ఆరోపించారు. సూత్రప్రాయంగా అంగీకరించిన 14 జాతీయ రహదారులను మంజూరు చేయకుండా పెండింగ్‌లో ఎందుకు పెట్టారో రాష్ట్ర పర్యటన సందర్భంగా నరేంద్రమోడీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఎందుకు ఇవ్వడం లేదో తెలపాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో కేవలం 9 నవోదయ విద్యాలయాలు మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన 33 జిల్లాలో కొత్త 24 జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు అత్యంత ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాన మంత్రికి,కేంద్ర విద్యా శాఖ మంత్రికి లేఖలు రాశారని, తాను కూడా కరీంనగర్ ఎంపీ హోదాలో పార్లమెంట్‌లో డిమాండ్ చేశానని ఆయన గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం రైల్వే లైన్లు,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల ఎందుకింత వివక్షా? అని ప్రశ్నించారు.

# లీకు వీరులు బయటకు రావాలి

- ప్రశ్నపత్రాల లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరగాలి
- దోషులు ఎవరైనా శిక్ష పడాల్సిందే
- ప్రధాని పర్యటనను నిరసించండి
- సమష్టిగా వామపక్ష కార్యాచరణ
- మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ టెర్రరిస్టు కంటే ప్రమాదమని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడేందుకు ప్రయత్నించిన బండి సంజయ్ క్షమించరాని నేరం చేశాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు అన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీకి సంబంధించి రాజశేఖర్‌రెడ్డి ఎవరు, ఆయనకీ బీజేపీకి ఉన్న లింక్ ఏమిటో కూడా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి సంబంధించి చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాలని సిపిఐ డిమాండ్ చేసిందని మొత్తం లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 30 లక్షల మంది జీవితాలకు సంబంధించిన వ్యవహారంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి దోషులను కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

రాష్ట్రం పట్ల వివక్షత చూపుతూ తెలంగాణ సిరుల తల్లిగా పేరొందిన సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు యత్నిస్తున్న ప్రధాని మోడీ పర్యటనను భారత కమ్యూనిస్టు పార్టీ నిరసిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణ బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తున్న మోడీ బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలలో బొగ్గు నిక్షేపాలను కోలిండియాకు అప్పగించారని సాంబశివరావు ఆరోపించారు. విభజన హామీలను ఏ ఒక్కటి అమలు చేయక పోగా ప్రధాని స్థాయిలో మోడీ అబద్ధాలు చెబుతున్నారని ఆయన తెలిపారు. కోయగూడెం ఓసిని అరవిందో కంపెనీకి అప్పగించారని ఆయన తెలిపారు. గతంలో మోడీ వచ్చినప్పుడు సైతం రాష్ట్ర సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ నిర్వహించామని ఆయిన మోడీ వైఖరి మారకపోవడంతో ఇప్పుడు ప్రధాని పర్యటనను నిరసిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఒక ఐ.ఎం.ఎం. ఐ.ఐ.టి, మోడికల్ కాలేజీ ఇ వ్వని మోడీ ఈ నెల 8న హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు జరిగిన తీరు పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చగా మిగులుతాయని, ఇవి పార్లమెంట్‌కు చీకటి రోజులని సాంబశివరావు తెలిపారు. ఆదాని 13 లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించి ప్రతిపక్షాలు నిలదీయడంతో పాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేస్తుంటే దానికి సమాధానం చెప్పకపోగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ ఆందోళన చేయం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్థిక అరాచక వాదులు బీజేపీలో చేరగానే పునీతులవుతున్నారని, 14 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగవేసిన వారిపై ఇంత వరకు బీజేపీ ఎటువంటి చర్య తీసుకోలేదని సాంబశివరావు తెలిపారు.

బీజేపీలో ఉంటే కేసులుండవని, విపక్షాల్లో ఉంటే ఇడి, సిబిఐ లాంటి సంస్థలకు తప్పులు కనిపిస్తాయని సాంబశివరావు తెలిపారు. దేశ వ్యాప్తంగా 3 వేలకు పైగా కేసులను ఇడి నమోదు చేసిందని, అందులో 800 కేసులకు సంబంధించి చార్జిషీట్స్ వేశారని, 1,2 శాతానికి మించి శిక్షలు వేయించలేకపోయారని ఆయన తెలిపారు. బీజేపీలో ఉంటే అవినీతిపరులు కారా అని, బీజేపీలో ఉన్న అవినీతిపరులపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

### రాష్ట్రంలో పోరాడేది మేమే

రాష్ట్రంలో ప్రజాసమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సాంబశివరావు తెలిపారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు, రైతులు, యువత సమస్య పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ జిఓ నెంబర్ 58 ద్వారా రెగ్యులైజ్ చేసి పట్టాలివ్వాలని, ఇంటికి రూ. 5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలివ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు. వామపక్ష సమిష్టిగా కార్యాచరణ కొనసాగుతుందని ఆయన తెలిపారు.



శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

భవిష్యత్‌లో వామపక్షాల ఐక్యతను మరింత పెంపొందించేందుకు క్షేత్రస్థాయి వరకు సమావేశాలు నిర్వహిస్తామని సంయుక్త సమావేశం ఈ నెల 9న హైదరాబాద్‌లో జరుగుతుందని సాంబశివరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌పై దుండగుల దాడి

## లాకప్ నిందితులను విడిపించుకుపోయిన అల్లరి మూకలు



**బుర్హన్‌పూర్, ఏప్రిల్ 7:** మధ్యప్రదేశ్‌లోని బుర్హన్ పూర్ జిల్లాలో ఒక పోలీస్ స్టేషన్‌పై సుమారు 60 మందివరకూ గుంపు దాడిచేసి లాకప్‌లో ఉన్న కొందరు వ్యక్తులను విడి పించుకునిపోయారు. వీరి లో ఒక దోపిడీ దొంగ కూడా ఉన్నాడు. లాకప్‌లో ఉంచిన అనుమానితులు అందరినీ పోలీస స్టేషన్‌పై మూకుమ్మడిగా దాడిచేసి విడిపించుకునిపోయారు. తెల్లవారు ఝామున మూడు గంటలకు ఈ సం ఘటన జరిగింది. నేపానగర్ పోలీస్‌స్టేషన్ లోనికి ఈ గుంపు మొత్తం ప్రవేశించి డ్యూటీలో ఉన్న పోలీసులపై దాడిచేసి వారిని తీవ్రంగా గాయపరిచి పోలీస్ వాహనాలను సైతంధ్వంసంచేసింది. నలుగురు పోలీసులు ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. వీరికి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స జరిపిస్తున్నట్లు తెలిపారు. దుండగులు విడిపించుకుని పోయినవారిలో దోపిడీ దొంగ హేమా మేఘవాల్ కూడా ఉన్నారు. ఆతని తలపై 32 వేల రూపాయలు నగదు రివార్డు కూడా ఉంది. మరో ఇద్దరు ఈ దొంగ సన్నిహితులను కూడా లాకప లోనే ఉంచారు. మేఘవాల్ కొన్నిరోజులక్రితమే అరెస్టు అయినట్లు బుర్హాన పూర్‌ఎస్‌పి రాహుల్‌కుమార్ లోధా వెల్లడించారు. ఈ సంఘటన సమాచారం అందుకున్నవెంటనే ఎస్‌పితోపాటు సీనియర్ అధికారులు కలెక్టర్ భవ్య మిట్టల్‌కూడా పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పరిస్థితులను ఆరాతీసారు. దాడి సమయంలో కేవలం నలుగురే పోలీసులు ఉన్నారని, దుండగులు 60 మందికిపైగా ఉన్నారన్నారు. సిసిటివి ఫుటేజి సాయంతో దుండగులను గుర్తిం చేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు. మేఘవాల్‌తోపాటు మంగస పటేల్; మరో యువకుడిని లాకప్‌నుంచి విడిపించుకుని వెళ్లిపోయారు.

# పులి రెండడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు...



పాన్ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమా తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈచిత్రం రికార్డుల గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. మైత్రీ మూవీ మేకర్స్ ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈనెల 8న అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా రీసెంట్‌గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హంట్‌ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను యూనిట్ రిలీజ్ చేసింది.. పుష్ప ఏమి చేసి దుడ్డు సంపాదిస్తున్నాడో చెబుతున్నారు కానీ, సంపాదించిన దుడ్డు ఏమి చేస్తున్నాడో చెబుతున్నారా? లాంటి డైలాగులు పుష్పలోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కి వేశాయంటే పులి వచ్చింది అని అర్థం.. అదే పులి రెండు అడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు అని అర్థం.. అనే డైలాగ్‌తో పుష్ప క్యారెక్టర్‌ను అమాంతం ఎలివేట్ చేసి ప్రేక్షకులకు కిక్ ఇచ్చారు మేకర్స్.. హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియో గూస్‌బమ్స్ తెప్పించి,, సినిమాపై అంచనాలను పెంచేసింది..

# గోపీచంద్ 'రామబాణం' ఫస్ట్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్ 'రామబాణం' ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. శ్రీవాస్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా శుక్రవారం రామబాణం ఫస్ట్‌సింగిల్ ఐఫోన్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. అద్భుతమైన ఓకల్స్, సూపర్బ్ డ్యాన్సులు, క్లాసీ విజువల్స్‌తో ఇది మాసన యుఫోరియాను సృష్టిస్తోంది. మాస్ పాటలు రాయటంలో స్పెష లిస్ట్ అయిన కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. తెలంగాణ యాసలో ఈ పాటను రాశారు. రామ్ మిరియాల, మోహన భోగరాజు వోకల్స్‌లో కావాల్సి న ఎనర్జీ ఉంది.. గోపీచంద్, డింపుల్ హయతి గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకున్నారు. ఈ మాస్ డ్యూఎట్‌లో చాలా కూల్‌గా కన్పించింది రాకింగ్ కెమిస్ట్రీని పంచుకున్నారు. గోపీచంద్ స్టైలిష్ అవతార్‌లో కన్పించగా, డింపుల్ హయతి సూపర్ హాట్‌గా కన్పించింది.. ఐఫోన్ మాస్‌ను ఆకట్టుకుంటోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహారిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో గోపీచంద్ పూర్తి భిన్నమైన పాత్రలో కన్పించనున్నారు. జగపతిబాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తున్న ఈచిత్రంలో సచిన్ ఖేడేకర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిశోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న 'రామబాణం' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'ఎపిలో ప్రజలవద్దకు సినిమా సిఎం జగన్ లక్ష్యం'

సినిమా రిలీజైన రోజు ఇంట్లోనే ఫస్ట్‌డే ఫస్ట్‌షో చూసే అవకాశం ఎపి ఫైబర్ నెట్ కల్పింస్తోందని, ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు ప్రజల వద్దకు సినిమా తీసుకొస్తున్నామని ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. మారుమ్మల గ్రామాల్లో ఉన్నవారుకూడ రిలీజ్ రోజే సినిమా చూసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో గౌతమ్‌రెడ్డి మాట్లాడారు.. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నెట్ సేవలను ఎపిలో తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు.. పెద్ద హీరోలకు, నిర్మాతలకు మేం వ్యతిరేకంకాదని, సినిమాను బేస్ చేసుకుని ఫిఫ్టీ-ఫిఫ్టీ రేషియో ఉంటుందన్నారు. ఎపి ఎస్ఎఫ్ఎల్ పల్లెటూర్లలో ఎక్కువ కనెక్ట్ అయిందన్నారు. దీనివల్ల మారుమ్మల గ్రామాల్లో ఉన్నవారు కూడ రిలీజ్ రోజు సినిమా చూసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎఫ్‌డిసి చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, ఏ రోజుసినిమా రిలీజ్ అవుతుందో అదేరోజు పల్లెటూరులో కూడసినిమా చూడవచ్చనే కాన్సెప్ట్ నాకు బాగా నచ్చిందన్నారు. చిరంజీవిలాంటి పెద్ద హీరో సినిమా కూడ ఫైబర్ నెట్‌లో రిలీజ్ అయితే ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ మాట్లాడుతూ, ఒక నిర్మాత కష్టపడి సినిమా తీస్తే అది రిలీజ్ రోజునే పైరసీ అయిపోతుందని, ఇండస్ట్రీలో ఉన్న మనం పైరసీని ఎందుకు అరికట్టలేకపోతున్నామని అన్నారు. పెద్దలందరూ కూడ దీనిపై పోరాడాలని అన్నారు. ఫైబర్‌నెట్‌లో రిలీజ్ రోజున సినిమా చూడటం అనేది చిన్న సినిమాకు ఆక్సిజన్ లాంటిదన్నారు. చిన్న నిర్మాతలు ఫైబర్ నెట్‌లో కచ్చితంగా రిలీజ్ చేస్తారన్నారు. పెద్దనిర్మాతలు కూడ ముందుకు వస్తారని అనుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఎపి ప్రభుత్వం నియమించిన పోసాని, ఆలీ, జోగినాయుడు వల్ల సినిమా ఇండస్ట్రీకి మంచి జరుగుతోందన్నారు. ఫైబర్‌నెట్‌లో సినిమా రిలీజ్ అనేదిచిన్న నిర్మాతలకు సిఎం జగన్ ఇచ్చిన వరం లాంటిదన్నారు. చిన్న నిర్మాతకు అసలు థియేటర్లు ఇవ్వటం లేదన్నారు. ఎపి కల్చరల్ కమిటీ క్రియేటివ్ హెడ్ ప్రముఖ నటుడు జోగినాయుడు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు.





# 'మిల్కీబ్యూటీ' హొయలు

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా.. ఇటీవల సోషల్‌మీడియాలో తన అందచందాలతో రచ్చ చేస్తోంది.. గ్లామర్ షోలో ఏమాత్రం తగ్గటం లేదనే కామెంట్లు విన్పిస్తున్నాయి. ఈ స్టార్ భామ అందాల ఆరబోతతో కుర్రకారు కంటిమీద కునుకు రావటం మానేసింది.. తాజాగా ఈ బ్యూటీ ఫొటో లో సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి.. ప్రముఖ దిగ్గజ సంస్థ కోసం తమన్నా ఫొటోషూట్ చేసింది.. సింగపూర్‌లోని సెంటోసాలో అదిరిపోయే లుక్స్‌తో దర్శనమిచ్చింది. ఈ ఫొటోల్లో ఆమె జలకన్యగా ఫ్యాన్స్‌ను మురిపించింది. మల్టీ కలర్‌న అవుట్‌ఫిట్‌తో రచ్చచేసేసింది మిల్కీబ్యూటీ. కెరీర్ విషయానికొస్తే ఈభామ ప్రస్తుతం మెగా స్టార్ సరసన 'భోళాశంకర్' మూవీలో నటిస్తోంది. హిందీలో వెబ్‌సిరీస్‌లు చేస్తున్నట్టు సమాచారం.

# గ్వాలియర్ షెడ్యూల్ కంప్లీట్



యదార్ధ సంఘటనల స్ఫూర్తితో రూపొందు తున్న యాక్షన్ డ్రామా విటి 13.. అనుభవజ్ఞుడైన యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రాఫర్ , విఎఫ్ఎక్స్ నిపుణుడు శక్తి ప్రతాప్‌సింగ్ హడా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతోంది.. ఈ చిత్రం నుంచి వరుణ్‌తేజ్ పాత్రను భారతీయ వైమానిక దళ పైలట్‌గా పరిచయం చేసిన వీడియో అందరిలో ఆసక్తిని పెంచింది.. ఈ సినిమాలో మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ హీరో యిన్‌గా నటించింది. రాడార్ ఆఫీసర్‌గా ఆమె కన్పించనుంది.. తాజాగా ఈసినిమా గ్వాలియర్ షెడ్యూల్ పూర్తయింది.. ఇదే విషయాన్ని తెలియజేస్తూ వరుణ్‌తేజ్ ట్వీట్ చేశారు. విటి 13 గ్వాలియర్‌షెడ్యూల్‌ను పూర్తిచే శామని, తిరిగి బేస్‌కి వచ్చాను అన్నారు. ఈసందర్భంగా వరుణ్‌తేజ్ ఐఎఎఫ్ ఆఫీసర్‌గా కన్పించే ఫొటో పోస్ట్ చేయగా అది సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. టైటిల్ ఖరారు కాని ఈచిత్రం దేశభక్తితో కూడుకున్న ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎంటర్‌టైనర్.. భారతదేశం ఇప్పటి వరకు చూడని భీకర వైమానిక దాడుల్లో మన వీరుల పోరాటాన్ని వారు ఎదుర్కొనే సవాళ్ల ను చూపుతుంది.. శక్తిప్రతాప్ సింగ్ హడా, అమీర్‌ఖాన్, సిద్ధార్ధ్ రాజ్‌కుమార్ రాసిన ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్‌పై సందీప్ ముద్దా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. నందకుమార్

# ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'

సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జిలేబి'.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే బ్యానర్‌పై ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు.విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శుక్రవారం హీరో విక్టరీ వెంకటేష్ 'జిలేబి' ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడారు. ఇది నిజంగా స్వీట్ అకేషన్ అన్నారు. సినిమా కూడ జిలేబి లా స్వీట్‌గా ఉంటుందని నాకు



నమ్మకం ఉందన్నారు. విజయభాస్కర్‌గారు నాకు ఇష్టమైన డైరెక్టర్ అన్నారు. నా ఫేవరేట్ సినిమాలు నువ్వు నాకు నచ్చావ్, మల్లేశ్వరి చిత్రాలు ఆయన ఎంతో చక్కగా తీశారో మనకి తెలిసిందే అన్నారు. జిలేబి తప్పకుండా ఒక ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. నటుడిగా పరిచయం అవుతున్న కమల్‌కు ఆది దిబెస్ట్ అని అన్నారు. ఇది అందరూ చూసే సినిమా అవుతుందన్నారు. దర్శకుడు కె.విజయభాస్కర్ మాట్లాడుతూ ఇది బ్యూటిఫుల్ జర్నీ అన్నారు. టీం అంతా ఎంతో సపోర్ట్ చేసిందన్నారు. అందుకే ఇంత త్వరగా చేయగలిగామన్నారు. మణిశర్మ గారు మంచిఆల్బమ్ అందించారన్నారు. అంతా ఒక కుటుంబంలా కలిసి ఈసినిమాను తీశామన్నారు. హీరో శ్రీకమల్, శివాని, నిర్మాత రామకృష్ణ, అంజు, తదితరులు ప్రసంగించారు.



# ప్రియమైన వారితో..

వెండితెర బ్యూటీ అదితిరావ్ హైదరీ సోషల్‌మీడియాలో తాజాగా షేర్ చేసిన ఫొటో ఆకట్టు కుంటోంది. తన ప్రియమైన వారితో అంటూ తాను దిగిదన ఫొటోను అమ్మడు షేర్ చేయ టం ద్వారా మరోసారి సిద్ధార్థ్‌తో ప్రేమలో ఉన్నట్టు చెప్పకనే చెబుతోందని అంటున్నారు. హీరో యిన్‌గా ఆదితి రావ్ హైదరి ఈ మధ్య చాలా తక్కువగా సినిమాలు చేస్తోంది. ఇటీవల టాలీవుడ్‌కు చెందిన ఒక స్టార్ పెళ్లివేడుకలో సిద్ధార్థ్, అదితిరావ్ హైదరి చేసిన సందడి తెలిసిందే. ఈ జోడీ అక్కడున్న అందరి దృష్టికి ఆకర్షించింది కూడ.. మహాసముద్రం సినిమాలో వీరిద్దరూ కలిసి నటించిన సంగతి విదితమే..

# బర్త్‌డే స్పెషల్‌గా 'ఏజెంట్' పోస్టర్...



యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డి మోస్ట్ అవైటెడ్ క్రేజీ పాన్‌ఇండియా మూవీ 'ఏజెంట్' ఫస్ట్‌లుక్, టీజర్, పాటల గ్లింప్స్‌తో అంచనాలు భారీగా నెలకొల్పింది.. ఏప్రిల్ 25న సినిమాను విడుదల చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. అఖిల్ పుట్టినరోజు సందర్భంగా అల్ట్రా స్టైలిష్ లుక్ పోస్టర్ ను కూడ విడుదల చేశారు.. రిలీజ్ ప్రమోషన్స్‌ను కిక్‌స్టార్ట్ చేసిన రిలీజ్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.. రాబోయే రోజుల్లో చాలా ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లు రాబోతున్నాయి.. ఏజెంట్‌తో సమ్మర్ రేసులో అఖిల్ వచ్చారు. హాలిడేస్ సినిమాకు చాలా అడ్వాంటేజ్ కానున్నాయి.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భారీ పేలుడు జరుగుతున్న పుడు మెషిన్ గన్ పట్టుకుని ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తూ అఖిల్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో కన్పించారు.. ఏజంట్ స్పై హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. సురేందర్‌రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్ క్యారెక్టర్‌లో అఖిల్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు మమ్ముట్టి కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహారిస్తున్నారు.

# సినీప్రెన్యూర్ గ్రాడ్యుయేట్స్‌కు అభినందనలు: జయేష్ రంజన్


తెలంగాణ ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా తీసుకుని స్టార్టప్ కంపెనీలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన కేంద్రం టీ-హబ్.. శుక్రవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో సినీప్రెన్యూర్ గ్రాడ్యుయేషన్ వేడుకను నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగు సినిమాన చాంబర్ ఆఫ్ కామర్సు అధ్య





క్షుడు బసిరెడ్డి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్, సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్, మీస్కూల్ సినీ ప్రెన్యూర్ ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ పులిజల తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథి జయేష్ రంజన్ మాట్లాడుతూ, మీ స్కూల్ ప్రోగ్రామ్ ద్వారా సినీ ప్రెన్యూర్‌లో మెంటార్‌షిప్ చేసిన వారందరికీ, డైరెక్టర్ ప్రతిభగారికి కృతజ్ఞతలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి క్రియేటివ్‌గా పనిచేసే వారందరికీ మా మద్దతు ఎపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, ప్రతిభ, బసిరెడ్డి, ఆర్పీపట్నాయక్, అనల్ కూర్మాచలం, సీని ప్రెన్యూర్ స్టూడెంట్ ఓ సాధియా నిర్మాత సుభాష్ కట్టా పాల్గొన్నారు.

# ఓటిటిలో 'దాస్ కా ధమ్కీ'



ప్రముఖ తెలుగుఓటిటి 'ఆహా' మరో సూపర్‌హిట్ మూవీ చేసింది.. అదే దాస్ కా ధమ్కీ. ఈచిత్రం ఏప్రిల్ 14 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. మల్టీ టాలెంటెడ్ విశ్వక్‌సేన్ ఈచిత్రంలో హీరోగా నటించారు. వైవిధ్యమైన కథాంశాలతోపాటు తనదైన నటనతో విశ్వక్‌సేన్ యూత్‌లో, ఫ్యామిలీఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగి నటిస్తూనే, ఈసినిమాను ఆయన డైరెక్టు చేశారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్స్ సినిమాస్ బ్యానర్లపై విశ్వక్‌సేన్, కరాటే రాజు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈచిత్రంలో నివేదా పేతురాజ్, హైపరన ఆది, రంగస్థలం మహేష్, రావు రమేష్, రోహిణి తదితరులు నటించారు. డబ్బు కోసం ఎంతటి దారుణానికైనా ఒడిగట్టే వ్యక్తి సంజయ్ రుద్ర. పుట్టిన తర్వాత అనాధగా మారి చాలా కష్టపడి పెరిగి పెద్దైన మరోవ్యక్తి కృష్ణదాస్.. మధ్య జరిగే పోరాటమే దాస్ కా ధమ్కీ.. ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ ఇద్దరూ ఒకేలా ఉండటం... అసలు వీరి మధ్య గొడవేంటి? ధనవంతుడు సంఘంలో పేరున్న సంజయ్ రుద్ర ఉన్నట్టుబడి కృష్ణదాస్ ను ట్రాప్ చేయాలనుకున్న విషయాలు, కథలో ఉండే ట్విస్టులు, టర్న్‌లు ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చొబెడతాయి.. అలాంటి మూమెంట్స్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది 'ఆహా'.. లియోన్ జేమ్స్, రామ్ మిర్యాల సంగీతం అందించారు.

# ఓటిటిలోకి వచ్చేసింది...




క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రంగమార్తాండ'.. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాత్మిక రాజశేఖర్, ఆదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ తదితరలు కీలకపాత్రల్లో నటించారు.. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీ ఇటీవల ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద విజయం సాధించింది.. మరాఠీ మూవీ నటసామ్రాట్ కి అధికారిక రీమేక్‌గా రూపొందిన రంగమార్తాండ చిత్రంలో ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ తమతమ పాత్రల్లో ఒదిగిపోయి కనబరిచిన అద్భుత సహజత్వ నటనకు అందరి ప్రశంసలు దక్కాయి.. శుక్రవారం నుంచి ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం అమెజాన్ ప్రైమ్ ద్వారా బుల్లితెరప్రేక్షకులకు చేరువైంది..

# మానసికంగా ఎదగని పిల్లల కోసం..



**'ఆమె ఒక పనికి రాని వస్తువు లాంటిదే!' అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురిని ఈ మాటంటే తట్టుకోలేకపోయారామె. మళ్లీ ఈ లోకంలోకి తీసుకురావడానికి ప్రయత్నించి కొంత విజయం సాధించారు. ఆ ఆనందాన్ని అనుభవించే లోపు కేన్సర్! అప్పుడూ బిడ్డ బెంగే ఆవిడకు. ఈ సారి తన కూతురే కాదు.. మానసికంగా ఎదగని ఎంతోమంది పిల్లల గురించి ఆలోచించారు. తన సంస్థ ద్వారా వారికో దారి చూపిస్తున్నారు. డాక్టర్ తాడేపల్లి కృష్ణకుమారి.**

పరిస్థితులు ఎదురు తిరగడం అంటారు కదా! నా జీవితంలో ప్రతి దశా అలాంటిదే. మాది విజయవాడ. అల్లారు ముద్దుగా పెరిగా. ఎంబిబిఎస్ చేద్దామంటే కుదర్లేదు. దీంతో ఆయుర్వేద డాక్టర్‌నయ్యా. చదువు మధ్యలోనే పెళ్లైంది. ప్రాక్టీసు మొదలు పెట్టిన కొన్నాళ్లకు మహతి పుట్టింది. నాకు సంగీతంలో ప్రవేశముంది. దీంతో పాపకి ఆరేళ్లకే వీణ వాయించడం నేర్పించా. వేదికపై నాతోపాటు ప్రదర్శనలిస్తోంటే పొంగిపోయేదాన్ని. కాలానికి కన్నుకుట్టిందేమో. పాపకు వైరల్ మెనిన్‌జైటిస్ వచ్చి కోమాలోకి వెళ్లిపోయింది. 40 రోజులగ్గానీ కళ్లు తెరవలేదు. ఆనందించేలోపే ప్రాణముందంతే! జీవితాంతం మాట్లాడలేదు. తన పనులూ చేసుకోలేదన్నారు. బంధువులు, చుట్టుపక్కల వాళ్లు 'తనో పనికిరాని వస్తువు లాంటిదే! వదిలెయ్' అంటోంటే బాధేసేది. అమ్మని కదా! అలా వదిలేయలేకపోయా. ఆయుర్వేద వైద్యం ప్రారంభించా. మూడేళ్లకు చిన్నగా మాటలు, నడక వచ్చాయి. నా ఆనందానికి అవధుల్లేవు.

**నేను లేకపోతే...** పాప పరిస్థితి మెరుగుపడింది. కానీ ఎవరోకరి సాయం తప్పనిసరి. నా తర్వాత తనని చూసుకునేదెవరన్న ప్రశ్న తొలిచేసేది. అందుకే ఇంకో బిడ్డని కనాలనుకున్నా. ఆరు అబార్షన్ల తర్వాత బాబు పుట్టాడు. హమ్మయ్య అనుకునేలోపే.. నాకు కేన్సరని తేలింది. ఆసుపత్రిలో ఉన్నా పాప బెంగే! అత్తింటి వాళ్ల సాయమూ లేదు. ఏదైనా హోమ్‌లో చేర్పిద్దామని వెతికినా ప్రయోజనం లేదు. ఒకవైపు కీమోలు, చికిత్స, మరోవైపు పిల్లలు. వాళ్ల కోసమైనా బతకాలని దృఢంగా నిశ్చయించుకున్నా. అప్పుడే మానసికంగా ఎదగని పిల్లల కోసం ఏదైనా చేయాలనిపించింది. ఓ సంస్థని ప్రారంభిస్తానని మా డాక్టర్‌కి చెబితే 'ముందు నువ్వు బతికితే తర్వాత ఆలోచాద్దాంలే' అన్నారు. మొత్తానికి బతికా. ఇక ఆలోచనను ఆచరణలో పెట్టాలనుకున్నా. పాప భవిష్యత్తు కోసమని బంగారం రూపంలో కొంత కూడబెట్టా. అది అమ్మేసి 2008లో ' చేయూత' ప్రారంభించా.

**నాలుగు పీజీలు !** డాక్టర్ని, చాలా మంది స్నేహితులున్నారు. సంస్థ నడపడం సులువే అనుకున్నా. కానీ ఒక్కరూ ముందుకు రాలేదు. దీనికి తోడు 'ఇవన్నీ అవసరమా వది లేయ'మన్న సలహాలు, ఎదురు దెబ్బలు. మా కృషితో పిల్లల్లో మార్పు వస్తోంటే ఆపేయాలని పించలేదు. మొండిగా కొనసాగించా. వీళ్ల పరిస్థితిపై అవగాహనకు నాలుగు పిజిలు చేశా. వెయ్యి మంది వరకూ మానసిక దివ్యాంగుల్లో మార్పునకు కారణమయ్యా. ప్రస్తుతం ఎనభైమంది ఉన్నారు. ప్రతి ఆరుగురు పిల్లలకు ఒక టీచర్‌ని పెట్టా. వాళ్ల సమస్య బట్టి చికిత్స ప్లాన్ చేస్తాం. వివిధ ప్రాంతాలు, పార్కులకు తీసుకెళ్లి సమాజాన్ని పరిచయం చేస్తాం. దూరవిద్యలో పరీక్షలూ రాయిస్తున్నాం. నయమయ్యాక ఉపాధి అవకాశాలనూ చూపిస్తున్నాం. ఒకప్పుడు సొంత పనులు చేసుకోవడమే తెలియని వారు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడుతోంటే ఆ ఆనందం చెప్పలేదు. కరోనాలో నాకు మూల స్తంభాల్లాంటి మావారు, అమ్మ చనిపోయారు. అయినా సేవలు కొనసాగిస్తున్నా. మానసిక వికలాంగుల చట్టాలు, హక్కుల కోసం పోరాడుతున్నా. డౌన్ సిండ్రోమ్, ఇతర ఎదుగుదల సమస్యలపై అవగాహన కార్యక్రమాలనీ నిర్వహిస్తోన్నా. నాలా ఇంకో తల్లి బాధ పడొద్దన్న ఆశతోనే ఇదంతా!



# వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గొద్దంటే..

**దేశంలో ఇటీవల జరిపిన ఒక సర్వేలో 32 శాతం టినేజీ అమ్మాయిలు తమ శరీరంపై అసంతృప్తితో ఉన్నామని చెప్పారట. పిల్లలు టీనేజీకి వచ్చినా.. మనం చిన్నవాళ్ల కిందే లెక్కేస్తాం. కానీ హార్మోన్లు, శరీరంలో వచ్చే మార్పులు వాళ్లని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. సోషల్ మీడియా ప్రభావం సరేసరి. వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గొద్దంటే.. మాట్లాడండి.**



- మునుపటిలా కాదు.. ఈ తరం నెగెటివిటీని ఎక్కువగా ఎదుర్కొంటు న్నారు. చిన్న పిల్లలూ సోషల్ మీడియా ఉపయోగిస్తున్న రోజులివి. నిజానికి మనమే దగ్గరుండి పరిచయం చేస్తున్నాం కూడా. అనుసరించేవారు పెరుగుతుంటే ఆనందమే! కానీ అన్ని రోజులూ అలా ఉండవు కదా! నెగెటివ్ మెసేజ్, బాడీ షేమింగ్.. వంటివన్నీ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఇంకొన్ని సార్లు కోరుకున్న పాపులారిటీ దక్కకపోతే తమలో ఏదో లోపం ఉందని ఊహించుకుంటారు. అందుకే సోషల్ మీడియా పరిచయం చేయడంలో తప్పు లేదు. కానీ అది వాళ్లని ఏ కోణంలోకి తీసుకెళుతోందో కూడా గమనించుకోవాలి.
- మరీ పుల్లలా తయారవుతున్నావ్. ఇన్ని కేజీలు తగ్గు.. లాంటి మాటలు సాధారణంగానే తోస్తాయి. కానీ వాళ్లని ఆత్మన్యూనతలోకి నెట్టేస్తాయి. ఎదుటివారి గురించీ ఇలాంటివి మాట్లాడొద్దు. లేదంటే రూపం ఆధారంగా కామెంట్ చేయడం తప్పు కాదన్న ధోరణిలోకి వెళ్లపోతారు. రెండూ మంచిది కాదు. ముందు ఇలాంటి మాటలు మీ నోటి నుంచి రాకుండా చూసుకోండి. తర్వాత ఇవి ఎదుటివారి మీద ఎలా ప్రభావం చూపుతాయో చెప్పి, వాళ్లూ అలాంటివి వాడకుండా. పట్టించుకోకుండా చూడండి.
- బరువు విషయంలో బాధ పడుతున్నారను కోండి. పెరిగేలా లేదా తగ్గేలా చూద్దామని ప్రోత్సహించొద్దు. ఈ నెలలో ఎన్నిసార్లు జబ్బు పడ్డావ్ అని అడిగేయండి. వాళ్ల సమాధానం బట్టి, లావు, సన్నం కాదు.. ఆరోగ్యం ప్రధానమున్న స్పృహ వాళ్లకి కలిగించాలి. ఇది ఎంత త్వరగా పిల్లల్లో కలిగించగలిగితే అంత ఆత్మవిశ్వాసం పెంచిన వాళ్లమవుతాం.
- పళ్లు ఎత్తు, చప్పిడి ముక్కు, పెదాలు లావు.. శరీరంలో ఉన్న లోపాలేంటో చెప్పేవాళ్లు చాలామందే అలాంటప్పుడే కుంగుబాటు మొదలవుతుంది. ఇతరులతో కలవకపోవడం, తక్కువన్న భావన పెరగడం మొదలవుతుంది. పైపై మెరుగులు కాదు. అంతఃసౌందర్యం ప్రాముఖ్యాన్ని తెలియజేయండి. ఏదైనా నెగెటివ్‌గా చెప్పినప్పుడు తనలోని సానుకూ లాంశాలపైనే దృష్టి పెట్టడం నేర్పించండి. ముఖ్యంగా స్వీయ ప్రేమ నేర్పించండి. అప్పుడే ఆత్మన్యూనతపై గెలవగలరు. ❑

# చిట్టి చిట్టి చీరల్లో చిన్నారులు









పండగలకు, వేడుకల్లో పిల్లలకు లంగా జాకెట్ వేసేస్తాం! ఎప్పుడూ ఒకటే తరహా అంటే వాళ్లకీ బోర్ కొట్టదూ? అందుకోసమే సిద్ధమయ్యాయీ క్రేప్ స్టిచ్‌డ్ చీరలు, ఓణీలు, ధోతీ చీరలు. చిట్టి చిట్టి చీరల్లో అమ్మాయిలు చక్కగా లేరూ! మీరు మీ చిన్నారికి ప్రయత్నించేయండి. వాళ్ల క్కూడా పండగ కళ కొత్తగా తెచ్చేయండి.









**చెలి చిట్కా**

అమ్మెట్ పొంగినట్లు రావాలంటే చిటికెడు పంచదార లేదా మొక్కజొన్న పిండి కలపండి. ❑

**ఆరోగ్య భాగ్యం**

# ల్యూకేమియా



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల్లో **25-30%** కేన్సర్‌లు వస్తుంటాయి. అందులో సాధారణంగా కన్పించే కేన్సర్ ల్యూకేమియా. దీన్నే బ్లడ్‌కేన్సర్, తెల్లరక్త కణాల కేన్సర్ అని అంటారు. యు.ఎస్.లో ప్రతి సంవత్సరం 3,000 మంది పిల్లలు ల్యూకేమియాతో బాధ పడుతున్నారు. ఇది 2-6 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా మగపిల్లల్లో ఎక్కువనే చెప్పాలి. ఎముకలోపలి గుజ్జులో రక్తం తయారవుతుంది. కొన్నిసార్లు రక్తంలోని తెల్లరక్త కణాలు అసహజంగా, పూర్తిగా డెవలప్ కాకుండా పెరిగిపోతూ, ఇన్ఫెక్షన్స్, వ్యాధులు రాకుండా ఎదుర్కొనే తెల్ల, ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి.

**రకాలు :** వ్యాధి తీవ్రతను బట్టి ల్యూకేమియా 2 రకాలు.

**1. అక్యూట్ ల్యూకేమియా** -హఠాత్తుగా కన్పించి రోజులు, వారాల్లో త్వరగా పెరిగిపోతుంది. ఇది మళ్ళీ 3 రకాలుగా ఉంటుంది.

ఎ. అక్యూట్ లింఫోసైటిక్/లింఫాయిడ్ (ఆల్) ల్యూకేమియా ఇది 75-80% మందిలో అంటే ప్రతి నల్గురిలో ముగ్గురికి కన్పిస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది తెల్ల జాతి పిల్లల్లో, 2-8 సంవత్సరాల మధ్య పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. నూటికి 30-40 కేసులు ఇవే

బి. అక్యూట్ మయోలోసైటిక్/మయలాయిడ్ (ఎఎంఎల్) ల్యూకేమియా: ఇది 20% మందిలో కన్పిస్తుంది. నూటికి 8 కేసులు ఇవే. ఇది రక్తంలోని బ్లాస్ట్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది 2 సంవత్సరాలు, యుక్తవయస్సు పిల్లల్లో ఎక్కువ.

సి. అక్యూట్ లింఫోమయోలో బ్లాస్టిక్ (ఎఎల్ఎల్+ఎఎంఎల్) ల్యూకేమియా : ఇది మిక్స్‌డ్ టైప్ ఇది అరుదుగా కొంత మంది పిల్లల్లో కన్పిస్తుంది.

**2.. క్రానిక్ ల్యూకేమియా :** మెల్లమెల్లగా వ్యాధి నెలలు, కొన్ని సంవత్సరాల్లో ముదిరిపోయి, మొదట్లో ఏ లక్షణాలు కన్పించనట్లే వున్నా, చివరికి ఎక్యూట్ ట్యూకేమియాగా మారి కొన్ని నెలల్లోనే మరణించడం జరుగుతుంది. ఇది మళ్ళీ 3 రకాలుగా ఉంటుంది.

ఎ. క్రానిక్‌మయలోజెనస్ (సిఎంఎల్) ల్యూకేమియా : ఇది 2% మందిలో, యుక్త వయస్సు పిల్లల్లో కన్పిస్తుంది. వీరిలో పూర్తిగా డెవలప్‌కాని తెల్ల రక్త కణాలుంటాయి.

బి. క్రానిక్ లింఫోసైటిక్ (సిఎల్ఎల్) ల్యూకేమియా- ఇది టీనేజర్స్‌లో కన్పిస్తుంది.

సి. జువైనల్ మయలో మోనోసైటిక్ (జెఎంఎంఎల్) **ట్యూసేమియా :** ఇది 1% చంటి పిల్లలు, 4 సంవత్సరాలలోపు పిల్లల్లో, పెద్దవారిలో కన్పిస్తుంది.

**కారణాలు :** సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెక్షన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయంనాలు (డ్రగ్స్), క్లైయిన్ ఫెల్టర్ సిండ్రోమ్, న్యూరో ఫైబ్రోమాటోసిస్, బ్లూమ్ సిండ్రోమ్ డౌన్స్, సిండ్రోమ్ వంటి జన్యుపరమైన వ్యాధు లున్న పిల్లలు, వారసత్వం, మంగో జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు. ❑



# స్వామివారి మేల్కొలుపు

**ప్రేమ ఇది రకరకాలుగా** ఉంటుంది. ఒక తల్లిబిడ్డను నుదుటిపై దుంభించినప్రేమ ఒకటి. భర్తపై భార్య చూపే ప్రేమ, లేకపోతే భార్యపై భర్త చూపే ప్రేమ ఇక ప్రేయసి ప్రియుల ప్రేమ సరే సరి. కాని భగవంతునికి భక్తునిపై అవాజ్యమైన ప్రేమ ఉంటుంది. నువ్వు చేసే దానాలు, చేసే పూజాలు కాదు నిచ్చలమైన భక్తి, ఆడంబరాలు లేని పూజ,మంచి మనసు. మంచి బుద్ధి నీవు చూపే లక్షణాలు భగవతుని కట్టి పడేస్తుంది. భక్తులకే భగవంతునిపై కాస్త కోపం ఉంటుందేమో కాని, భగవంతునికి ఏ కోశానా ఉండదు. కోరిన కోరికలు తీరితే నీ చెంతకు వస్తామనే మాట ఎప్పుడూ భగవంతుని దగ్గర కొరకూడదు. నీ చెంతకు నీవే రప్పించుకో అని మనసులో పలికినప్పుడు ఆయనే నిన్ను తన దర్శనానికి ఎప్పుడు రప్పించుకోగలడో ఆ విషయం భగవంతునికి తెలుసు. భక్తులపై భగవంతునికి ఎనలేని ప్రేమ ఉంటుంది. నువ్వు చేసే ప్రతి క్రియ ఆయనకు తెలుసు. ఎప్పుడు ఏ సహాయం చెయ్యాలో కూడా ఆయనకు తెలుసు. నీ మొక్కుబడులు నువ్వు మరచిన నీపై ఆగ్రహం చూపడు. అవి నీకు తెలియకుండానే ఆయనే తీర్చుకుంటాడు. అదే ఆయన ప్రేమ. ఆ ప్రేమకే మనం దాసోహం అవుతాం. మనం పది మంది బీద, సాదలకు అన్నదానం చేస్తే, భగవంతుడు మనపై ఎంతో ప్రేమ చూపిస్తాడు. నేడు ఎంతో మంది వివిధ దేవాలయాలలో అన్నదానానికి విరివిగా విరాళాలు ఇస్తున్నారు. అన్న దానం చేసే చోట సాక్షాత్తు ఆ భగవంతుడు కొలువై ఉంటాడు. అదే ఆయన తన భక్తునికి చూపే నిజమైన ప్రేమ. భగవంతుని ప్రేమ ఎప్పుడూ భక్తునిపై ప్రసరిస్తూనే ఉంటుంది.

- **కనుమ ఎల్లారెడ్డి**

**ఆధ్యాత్మికం**

# మసాలా ఫ్రెంచ్ టోస్ట్



**కావాల్సినవి :** బ్రౌన్ బ్రెడ్ స్లైసులు-మూడు, గుడ్లు - నాలుగు, బటర్- వేయించడానికి సరిపడా, పాలు-రెండు టేబుల్ స్పూన్లు , బరకగా దంచిన ఎండు మిర్చి పొడి-టేబుల్ స్పూను, ఉప్పు రుఇకిసరిపడా , కొత్తమీర తరుగు- మూడు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి-పావు టేబుల్ స్పూను, బరకగా దంచిన ఎండు మిర్చి పొడి- టేబుల్ స్పూను, ఉప్పు- రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-మూడు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి- పావు టేబుల్ స్పూను, ఉల్లిపాయ - ఒకటి (సన్నగా తరగాలి) పచ్చిమిర్చి -మూడు (సన్నగా తరగాలి)

**తయారీ ....** గుడ్ల సొనను గిన్నెలో వేసి చక్కగా బీట్ చేసుకోవాలి., దీనిలోనే పాలు, బరక మిరప పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి మరొసారి బీట్ చేసి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద పాన్ పెట్టి బటర్‌వేయాలి.బటర్ వేడెక్కిన తరువాత బ్రెడ్ స్లైస్‌ను గుడ్ల సొనలో ముంచి పాన్‌పై పెట్టాలి. బ్రెడ్ స్లైస్ ఒకవైపు కాలుతుండగానే. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగును పైన వేయాలి. ఈ ముక్కలపైనే కొత్తగా గుడ్లసొన మిశ్రమం వేయాలి. బ్రెడ్ స్లైస్‌ను రెండు వైపులా లైట్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు కాల్చి సర్వ్ చేసుకోవాలి. ❑

# సైకిల్ తొక్కితే బరువు తగ్గొచ్చు..

ఈ రోజుల్లో అందరికీ ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగినా.. వ్యాయామం చేయడంలో మహిళలు ఇప్పటికీ వెనకబడే ఉన్నారు. సమయాభావం, జిమ్‌కి వెళ్లలేకపోవడం వంటివెన్నో ఇందుకు కారణాలు.. ఇలాంటప్పుడు సైక్లింగ్‌ని ఎంచుకుంటే మీరు కోరుకున్న ఫలితాలు వస్తాయంటారు వ్యాయామ నిపుణులు. మరి దాని ప్రయాజనాలు చూద్దామా...

- వారంలో మూడుసార్లైనా సైకిల్ తొక్కి చూడండి. కొలెస్ట్రాల్, రక్తపోటు అదుపులో ఉంటాయి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి కూడా అదుపులో ఉంటుంది. ఓ గంట సైకిలు తొక్కితే కనీసం 300 కెలోరీలు ఖర్చవుతాయి.
- సైకిలు తొక్కినప్పుడు మెదడు నుంచి న్యూరోట్రాన్స్‌మీటర్లు విడుదలవుతాయి. ఇవి జీవక్రియల పనితీరును మెరుగుపరుస్తాయి. ఏకాగ్రతా, చురుకుదనం కూడా పెరుగుతాయి.
- నడిచినప్పుడూ, పరుగు పెట్టినప్పుడూ మోకాళ్లూ, వెన్నుపై కొంత ఒత్తిడి పడే ఆస్కారం ఉంటుంది. కానీ సైకిలు తొక్కడం వల్ల కీళ్లపై పడే ఒత్తిడి తక్కువ. ప్రయోజనాలు ఎక్కువ. తొడలూ, పిరుదుల వద్ద పేరుకున్న కొవ్వు కరుగుతుంది.
- వారంలో మూడురోజులు కొంత సమయం సైకిల్ తొక్కడం వల్ల శరీరం యవ్వనంగా మారడమే కాకుండా.. నెలసరి సమయంలో వచ్చే నొప్పులూ తగ్గుతాయి. సిజేరియన్ల కారణంగా వచ్చిన వెన్నునొప్పి అదుపులోకి వస్తుంది. ❑






## జెండా ఊపి ప్రారంభం, రైల్వేలు, రోడ్లు మరియు ఆరోగ్య రంగాలలో శంకుస్థాపనలు మరియు ప్రాజెక్టులను జాతికి అంకితం

### జెండా ఊపి ప్రారంభం

## సికింద్రాబాదు-తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్

- తిరుపతిలో వేంకటేశ్వర స్వామి వారి మందిర దర్శనానికి సౌకర్యవంతమైనది.
- సికింద్రాబాద్ నుండి తిరుపతిల మధ్య ప్రస్తుత సుమారు 12 గంటల ప్రయాణాన్ని 8 గంటల 30 నిమిషాలకు తగ్గింపు
- నల్గొండ, గుంటూరు, ఒంగోలు మరియు నెల్లూరులలో హాల్టులు
- వారానికి ఆరు రోజులు
- గంటకి 160 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకోగల సామర్థ్యం
- కవచ్ పరికరంతో కూడినది (ట్రైన్ కొల్యూషన్ అవాయిడెన్స్ సిస్టమ్)
- మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టు.

&

## హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాల ప్రాంతంలోని సబర్బన్ విభాగంలో 13 కొత్త MMTS సర్వీసులు

- సికింద్రాబాద్-మేడ్చల్ మరియు ఫలక్‌నుమా-ఉందానగర్ సబ్-అర్బన్ విభాగాల్లో తొలిసారిగా MMTS కార్యకలాపాలు ప్రారంభం
- ప్రస్తుతమున్న 48 కిమీల నుండి 90 కిమీలకు MMTS సేవల నెట్‌వర్క్ పొడిగింపు
- సబ్ అర్బన్ రవాణా యందు అత్యంత చవకైన మాధ్యమం
- మహిళల బోగీలలో ఆన్‌బోర్డ్ CCTV ఏర్పాటుతో సురక్షితమైన ప్రయాణం
- గరిష్ట సామర్థ్యం గల బోగీలు, విద్యార్థులకు, రోజువారీ ప్రయాణీకులకు మరియు మహిళలకు సౌకర్యవంతం.

### శంకుస్థాపనలు

**సికింద్రాబాదు రైల్వే స్టేషను యొక్క పునరాభివృద్ధి**

- మల్టీ మోడల్ ఇంటిగ్రేషన్, రూఫ్ ప్లాజా, దివ్యాంగ జనులహితం, హరిత భవనం.

**NH-150C విభాగపు అక్కల్‌కోట్-కర్నూలు సెక్షన్ మధ్య 6-లేన్ల నియంత్రిత రాకపోకల జాతీయ రహదారి**

- సూరత్ మరియు చెన్నై మధ్య దూరం 280 కి.మీ. మరియు ప్రయాణ కాలం 06 గంటలు తగ్గింపు.

**NH-167N మహబూబ్‌నగర్ -చించోలి విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్ / 4 లేన్లుగా వెడల్పీకరణ**

- ఈ ప్రాంతంలో మెరుగైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి, పర్యాటకానికి ప్రోత్సాహం

**NH-167 K కల్వకుర్తి-కొల్లాపూర్ విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్లుగా వెడెల్పీకరణ.**

- హైదరాబాద్ నుండి తిరుపతి, నంద్యాల నుండి చెన్నైల మధ్య 80 కిమీల దూరం తగ్గింపు మరియు ప్రయాణ సమయం తగ్గింపు.

**తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో (NH-365 BG) విభాగపు ఖమ్మం-దేవరపల్లి) సరికొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే విభాగంలో 4 లేన్ల రాకపోకల నియంత్రిత రహదారి నిర్మాణం.**

- తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం
- హైదరాబాద్ నుండి విశాఖపట్నంల మధ్య మెరుగైన అనుసంధానం
- రాజమండ్రి నుండి హైదరాబాద్‌ల మధ్య 56 కిమీ.ల దూరం తగ్గింపు.

**NH-161 B యొక్క నిజాంపేట-నారాయణపేట-బీదర్ విభాగంలో బాహువులతో సహా 2 లేన్లకు వెడెల్పీకరణ.**

- ప్రయాణీకుల రాకపోకల్లో అడ్డంకులు లేని మరియు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఉత్పాదక సరుకుల రవాణాలో వేగవంతమైన,సౌకర్యవంతమైన రవాణా

**అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, బీబీనగర్**

- మెడికల్ కేర్, అకడమిక్స్ & రీసెర్చ్‌ల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఎక్సలెన్స్
- తెలంగాణ ప్రజలకు సమగ్రమైన, నాణ్యత గల & సంపూర్ణమైన ఆరోగ్యసేవల అందజేత

### జాతికి అంకితం

**సికింద్రాబాద్-మహబూబ్‌నగర్‌ల మధ్య విద్యుద్దీకరించబడిన డబ్లింగ్ రైల్వే లైను (85 కిమీ.లు)**

- సికింద్రాబాద్ నుండి చెన్నై మరియు సికింద్రాబాద్ నుండి బెంగుళూరుల మధ్య విద్యుత్ ఇంజను ద్వారా సగటు వేగంలో పెంపుదల

## నరేంద్రమోడీ

ప్రధానమంత్రి

ద్వారా

8వ ఏప్రిల్ 2023 | పరేడ్‌గ్రౌండ్, సికింద్రాబాద్ | ఉ॥ 11.15 గం॥లు.

### హాజరగు వారు

| తమిళిసై సౌందరరాజన్ | కె.చంద్రశేఖర రావు | అశ్వినీ వైష్ణవ్ | జి.కిషన్ రెడ్డి |
| --- | --- | --- | --- |
| గవర్నరు<br>తెలంగాణ | ముఖ్యమంత్రి<br>తెలంగాణ | కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్‌లు మరియు శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖా మంత్రి | కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి శాఖా మంత్రి |

DD NEWS కార్యక్రమాన్ని డిడి న్యూస్‌పై ప్రత్యక్షంగా వీక్షించండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.